ఈనాడు
పశ్చిమగోదావరి
మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

కొత్తగా 10,278 తెల్లరేషన్ కార్డులు

‘జన్మభూమి- మా ఊరు’ సభల్లో పంపిణీ



ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు చేకూర్చడం కోసం ఐదో విడత ‘జన్మభూమి- మా ఊరు’ కార్యక్రమాన్ని ఈనెల 2 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. గ్రామసభల పర్యవేక్షణకు కలెక్టర్ భాస్కర్ ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నియోజకవర్గాల వారీగా ఐఏఎస్ అధికారులను నియమించింది. జన్మ భూమి గ్రామసభల ద్వారా జిల్లాకు కొత్తగా మంజూరైన 10,278 తెల్లరేషన్ (మిగతా 2లో)

సేకరణలో వేగం.. పనుల్లో మందగమనం



తల్లాడ-దేవరపల్లి రహదారి దుస్థితి

జిల్లాలో ప్రధాన రహదారులు ఇరుకుగా మారాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వీటిని విస్తరించాలని నిర్ణయించింది. ఇందుకు సర్వే పూర్తిచేసి భూసేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. ఇప్పటికే ఈ రోడ్లకు సంబంధించి భూసేకరణ తంతు పూర్తికాగా పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఫలితంగా ఈ రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ రద్దీలు పెరిగిపోతున్నాయి.

- **గుండుగొలను-కొవ్వూరు రోడ్డులో 574 ఎకరాల సేకరణ పూర్తి**
- **కొలిక్కిరాని 165 రహదారి విస్తరణ**
- **తీరప్రాంత జాతీయరహదారి పనుల్లోనూ అలసత్వం**
- **ప్రకటనతో సరిపెట్టుకున్న తల్లాడ-దేవరపల్లి రోడ్డు**

ఈనాడు, ఏలూరు

జిల్లాలో అత్యంత కీలకమైన గుండుగొలను-కొవ్వూరు రోడ్డును అభివృద్ధి చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం దీనిని ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి బదలాయించి జాతీయ రహదారుల సంస్థకు అప్పగించింది. అనంతరం ఇక్కడ నాలుగు వరుసల రహదారిని అభివృద్ధి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు సదరు సంస్థ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టింది. గుండుగొలను నుంచి రావులపాలెం మీదుగా రాజమహేంద్రవరం, విశాఖకు వెళ్లేవారికి సుమారు 40 కిలోమీటర్ల ప్రయాణం కలిసిరావడంతో ఈ పనుల ప్రతిపాదనకు అందరూ సమ్మతించారు. విస్తరణ పనులకు రోడ్డు మ్యాపింగ్ ఇవ్వడం, దీనికి ఎంత భూసేకరణ చేయాల్సిఉందో తెలియజెప్పడం పూర్తయ్యాయి. దీంతో రెవెన్యూ అధికారులు (మిగతా 2లో)

అడుగడుగునా గోతులు



ఎవరినీ వదలరు..!

- రాయితీ రుణాల్లోనూ కమీషన్లు
- జన్మభూమి కమిటీల చేతివాటం



నిరుద్యోగ యువత ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీపై రుణాలు మంజూరు చేస్తోంది. ఈ లబ్ధిదారుల ఎంపిక మండలాల్లో జన్మభూమి కమిటీలకు అప్పగించారు. ఈ కమిటీల్లో సభ్యులుగా వివిధ ప్రజాప్రతినిధులు ఉంటున్నారు. అయితే నిజమైన అర్హులను పక్కనబెట్టి తమ అనుయాయులు, బంధువులకు రుణాలిప్పిస్తున్నారు. పనిలోపనిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. వచ్చే రాయితీలో 10శాతం చొప్పున ఇస్తేనే రుణ మంజూరుకు అవకాశం కల్పిస్తామని లేదంటే జాబితాలో పేరు లేకుండా పోతుందని హెచ్చరిస్తున్నారు. కొన్నిచోట్ల లబ్ధిదారుల నుంచి ముందే వసూలు చేసేస్తున్నారు. ప్రతి మండలంలోనూ ఇలా డబ్బులు వసూలు చేసేందుకు ఒక్కోవ్యక్తి ఉంటున్నారు. కొన్ని చోట్ల మండల స్థాయి ప్రజాప్రతినిధులే కీలకపాత్ర వహించడం విస్తుగొలుపుతున్న విషయం.

ఈనాడు డిజిటల్, భీమవరం

బీసీ, ఎస్సీ కార్పొరేషన్లకు తోడు గతేడాది నుంచి కాపు కార్పొరేషను రుణాలు మంజూరు చేస్తున్నారు. బీసీ, ఎస్సీ కార్పొరేషను రుణాలు తక్కువ మొత్తంలో ఉండేవి. మిగిలినవన్నీ ఎన్ని ఉంటున్నాయో కాపు కార్పొరేషనువే అన్ని ఉంటున్నాయి. రూ. కోట్లలో రుణాలు మంజూరు చేస్తున్నారు. రాయితీ కూడా భారీ మొత్తంలో వస్తోంది. కనీసం రూ. లక్ష ఉంటోంది. అందులో నుంచి 10 శాతం అంటే రూ.10వేల వరకు వసూలు చేస్తున్నారు. 2016-17 ఆర్థికసంవత్సరంలో కాపు కార్పొరేషను ద్వారా 7630 మందికి రూ. 131.71 కోట్లు, బీసీ కార్పొరేషన ద్వారా 10,394 మందికి రూ. 106.84 కోట్ల రుణాలు మంజూరు చేశారు. 70 శాతం వరకు రాయితీ మంజూరైంది. ఇంకా 30 శాతం మందికి రావాల్సి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9,851 మందికి రూ. 287 కోట్లు, బీసీ కార్పొరేషను ద్వారా 7వేలమందికి రూ. 207 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఇంకా రుణాలు మంజూరు కావాల్సి ఉంది.

జన్మభూమి కమిటీలే కీలకం

కార్పొరేషను ద్వారా రుణాలు పొందేందుకు లబ్ధిదారుల ఎంపికలో కీలక పాత్ర జన్మభూమి కమిటీలే వహిస్తున్నాయి. ఈ కమిటీ సిఫారసు చేసిన తరువాత దరఖాస్తులు మండలస్థాయి కమిటీకి వెళ్తున్నాయి. గ్రామ స్థాయిలోనే తమకు అనుకూలమైన వారి జాబితానే ఎంపిక చేస్తున్నారు. ఈ రుణాల (మిగతా 2లో)

✦ భీమవరం పురపాలక సంఘ కార్యాలయానికి కూతవేటు దూరంలో బహుళ అంతస్తు భవనం నిర్మాణంలో ఉంది. జీ ప్లస్ 4కు అనుమతి పొందారు. ప్రస్తుతం అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇదొక వార్డు కౌన్సిలర్‌కు చెందిన భవనం. నిబంధనల ఉల్లంఘనపై పట్టణ ప్రణాళికా విభాగ పర్యవేక్షకుడు కొండలరావును ‘న్యూస్‌టుడే’ ప్రశ్నించగా తాఖీదులు ఇచ్చామని చెప్పారు. అయినా పనులు నిలుపుదల చేయకపోవడం గమనార్హం.

✦ ఏలూరు కార్పొరేషన్‌లో ఇద్దరు ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా బహళ అంతస్తు భవనం నిర్మించారు. దీనిపై నగర పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఇంతలో రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేయడంతో చేసేదేమీ లేక అధికారులు ఊరుకున్నారు.

మనోడిదే.. అటు వెళ్లకు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

- నిబంధనలు తుంగలో తొక్కి భవనాలు
- రాజకీయ నాయకుల అండతో వేగం
- చర్యలకు ఉపక్రమిస్తే అధికారులపై రుసరుసలు



జిల్లాలోని ఏ పట్టణంలో చూసినా ఆకాశాన్ని తాకే ఎత్తులో భవనాలు నిర్మిస్తున్నారు. వాటిలో నిబంధనలు పాటించని భవనాల వెనుక ఉండేది కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులే. ఇటీవల కాలంలో అనుమతులు లేని భవనాల జాబితాలో అత్యధికం రాజకీయ నాయకులు, అధికారులు, వారి బంధువులకు చెందినవే ఉన్నాయి. వాటి వైపు కన్నెత్తి చూసేలోగా చరవాణి మోగడంతో చేసేదేమీ లేక ఆయా ప్రాంతాల్లో విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వెనుతిరుగుతున్నారు. ఈ సంస్కృతి అన్ని పట్టణాల్లో విస్తరించడంతో నిబంధనలు కేవలం చిన్న భవన నిర్మాణదారులకే వర్తిస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల కౌన్సిల్ సమావేశాల్లో (మిగతా 2లో)

గత నాలుగేళ్లలో జిల్లాలో అనుమతులు లేని భవనాలు పరిశీలిస్తే..		
2013	-	169
2014	-	139
2015	-	210
2016	-	325

✦ జిల్లాలో గత నాలుగేళ్లలో ఇచ్చిన నోటీసులు: 520

✦ అగ్నిమాపక అనుమతులు లేకపోవడంతో గతేడాదిలో జారీ చేసిన నోటీసులు: 320

✦ పట్టణాల్లో 1,69,839 గృహాల నుంచి రూ. 74.34 కోట్ల ఇంటి పన్ను వస్తుంది.

ఎవరినీ వదలరు..!

(మొదటిపేజీ తరువాయి) కోసం భారీ మొత్తంలో ఆసక్తి చూపిస్తున్నారు. దీన్ని అవకాశంగా చేసుకుని ప్రజాప్రతినిధులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా వెలుగులోకి రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ విషయాలను వెల్లడి చేస్తే తమకు వచ్చే రుణం కానీ, రాయితీ సొమ్ము కానీ ఎక్కడ ఆగిపోతోందో అని ఎవరూ ముందుకు రావడం లేదు. ఇలా వసూలు చేసే సొమ్ములో మండల పరిషత్ అధికారులకు వాటాలు ఇవ్వాలని వారు కొన్ని చోట్ల చెబుతుండటం గమనార్హం. ప్రజాప్రతినిధులు బహిరంగంగా వసూలు చేస్తుంటే తామెందుకు తీసుకోకూడదనుకున్నారేమో కొంతమంది బ్యాంకు ప్రతినిధులూ ఈ వసూళ్లకు పాల్పడుతున్నారు.

ఇవీ నిదర్శనాలు

✷ అత్తిలి మండలంలో లక్ష్మీనారాయణపురంలో నవంబరులో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఓ మండలస్థాయి ప్రజాప్రతినిధిని కొందరు యువకులు నిలదీశారు. తమవద్ద ముందుగా డబ్బులు వసూలు చేసేశారని, ఇప్పటివరకు తమకు రుణం మంజూరు కాలేదంటూ ప్రశ్నించారు. ఇది పెద్ద రభస అయిపోతుందని గమనించి యువకులకు ఇతర ప్రజాప్రతినిధులు నచ్చజెప్పారు. దాంతో ఆ విషయం వెలుగులోకి రాలేదు. తరవాత రుణాలు మంజూరవ్వడంతో లబ్ధిదారులు సైతం ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదు. ఈ మండలంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం జరిగినప్పుడు లబ్ధిదారులకు రుణాల ద్వారా ఆటోలు మంజూరు చేశారు. ఈ రుణ మంజూరుకు అదనంగా ఎంత ఖర్చు అవుతుందని ఓ లబ్ధిదారుడిని అడిగినప్పుడు అలాంటి ఖర్చులు లేకుండా రాయితీ రుణాలు మంజూరు చేయరు కదా? అని చెప్పారు. ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన సొమ్ములు ముందే తీసేసుకున్నారని ఆయన వివరించారు. ✷ జంగారెడ్డిగూడెం మండలంలో ఓ ప్రజాప్రతినిధి భర్తే ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. రుణ గ్రహీతల నుంచి రూ. 10వేల చొప్పున వసూలు చేశారని తెలుస్తోంది. ✷ ఆచంట మండలంలో పెదమల్లం, పెనుమంచిలి తదితర గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు ఈ వసూళ్లకు పాల్పడుతున్నారనే విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. ✷ నిడదవోలులో ప్రజాప్రతినిధులతోపాటు బ్యాంకర్లు కూడా వసూళ్లకు పాల్పడుతున్నారని లబ్ధిదారుల ద్వారా తెలిసింది.

అనధికారికంగా జరిగిపోతోంది

ఈ అక్రమ వసూళ్ల కార్యక్రమం అనధికారికంగా జరిగిపోతోంది. లబ్ధిదారుల ఎంపిక అంతా రాజకీయ నాయకుల సిఫారసు ద్వారా జరుగుతోందని బ్యాంకు ప్రతినిధులు మా దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎవరైనా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటారు.

- సూర్యారావు, లీడ్‌బ్యాంకు మేనేజరు

సేకరణలో వేగం... పనుల్లో మందగమనం

(మొదటిపేజీ తరువాయి) దృష్టి పెట్టి భూసేకరణ తంతు ప్రారంభించారు. భీమడోలు, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు, చాగల్లు మండలాల్లోని సుమారు 574 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు. దీనిలో 469 ఎకరాలు కొవ్వూరు ఆర్డీవో పరిధిలోనూ, మిగిలింది ఏలూరు ఆర్డీవో పరిధిలోనూ సేకరించారు. దీనిలో ప్రైవేటు భూమి 421.08 ఎకరాలు కాగా మిగిలిన 48.90 ఎకరాలు ప్రభుత్వభూమిగా గుర్తించి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయ అధికారులు ఆయా మండల అధికారుల సహకారంతో సేకరించారు. కొవ్వూరు పరిధిలో రూ. 144 కోట్లు, ఏలూరు పరిధిలో రూ. 30 కోట్లు మొత్తంగా రూ. 174 ఖర్చు పెట్టారు. మొత్తం భూమికి పరిహారం కూడా అందించి సేకరణ దస్త్రాన్ని జాతీయ రహదారులు సంస్థ అధికారులకు అప్పగించాల్సి ఉంది. అయితే జాతీయ రహదారులు సంస్థ నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఇప్పటివరకూ భూసేకరణ పూర్తయినా అప్పగింత పూర్తికాలేదు. దీంతో ఇక్కడ ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి.



విస్తరణకు నోచుకోని గుండుగొలను-కొవ్వూరు రహదారి(దాచిన చిత్రం)

పామర్రు-దిగమర్రు రోడ్డు పరిస్థితి ఇదేతీరు...

జిల్లాలో డెల్టాలో అత్యంత కీలకమైన దిగమర్రు నుంచి కృష్ణా జిల్లా పామర్రు వరకూ ఉన్న 165 నెంబరు జాతీయరహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. సుమారు 100 కిలోమీటర్లు మేర ఈ రోడ్డు జిల్లాలో ఉండి, భీమవరం, వీరవాసరం, శృంగవృక్షం, పాలకోడేరు, పాలకొల్లు, దిగమర్రు మీదగా వెళుతుంది. మార్గమధ్యలో వివిధ ప్రాంతాల్లో బైపాస్‌లు నిర్మించాల్సి ఉండగా సుమారు 400 ఎకరాలు భూసేకరణ కూడా చేపట్టాల్సిఉంది. ఇప్పటికే ఎక్కడెక్కడ భూములు సేకరించాలనేది గుర్తించిన అధికారులు దీనిలో సుమారు 200 ఎకరాలకు పైగా సేకరణ కూడా పూర్తిచేశారు. మిగిలిన దాని విషయంలో సాంకేతికంగా కొన్ని ఇబ్బందులు ఉండటంతో భీమవరం వంటి ప్రాంతాల్లో ఏ మార్గం మీదగా రహదారి విషయంలో స్పష్టత లేదు. దీంతో సేకరణ పూర్తికాలేదు. భూసేకరణకు, రోడ్డు విస్తరణకు నిధులు దండిగా ఉన్నా పనులు మాత్రం చేయడం లేదు.

నత్తనడకన 216 జాతీయ రహదారి పనులు... ఒంగోలు నుంచి కత్తిపూడి వరకూ జాతీయ రహదారిని విస్తరించాలని నిర్ణయించారు. జిల్లా పరిధిలో లోసరిగూట్లపూడి నుంచి దిగమర్రు వరకూ విస్తరించనున్నారు. భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేశారు. సుమారు జిల్లా పరిధిలో 45 కిలోమీటర్లు మేర ఈ రహదారి ఉండగా భూసేకరణ పూర్తి అయ్యింది. దీనిలో ప్రస్తుతం చించినాడ నుంచి దిగమర్రు బైపాస్ వరకూ పనులు పూర్తిచేశారు. అక్కడి నుంచి 165కు అనుసంధానం కావడంతో ఆ పనులు వేరేగా ఉన్నాయి. చిట్టవరం, నరసాపురం పట్టణం, రుస్తుంబాద, సీతారామపురం, మొగల్తూరు, ముత్యాలపల్లి మీదగా లోసరి గూట్లపాడు వరకూ వెళ్లి రోడ్డు కృష్ణాజిల్లాలో కలవనుంది. ఈ పనుల్లో అగ్రభాగం ఇంకా ప్రారంభం కాకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీరప్రాంతం ఘననీయంగా అభివృద్ధి సాధించే ఈ మార్గం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

తల్లాడ-దేవరపల్లి రోడ్డు జాతీయ రహదారికి అనుసంధానం...

ఎన్నోఏళ్లుగా ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్న తల్లాడ-దేవరపల్లి రోడ్డు రెండు భాగాలుగా చేసి జాతీయరహదారిగా విస్తరించాలని నిర్ణయించారు. ఈమేరకు నోటిఫికేషన్ కూడా వెలువరించి పనులు చేయాలని నిర్ణయించారు. దీంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని అంతా భావించారు. అటు విశాఖ నుంచి ఇటు తెలంగాణ రాష్ట్రం లోపలకి వెళ్లడానికి ఇదే ఏకైక మార్గంకాగా ఈ మార్గంలో గంటకు 15 వేల వాహనాలు దీనిమీదగా వెళుతుండగా దీనిలో అత్యంత బరువైన వాహనాలు కూడా ఉన్నాయి. ఈ పనులు ఇంకా సర్వే దశను దాటక పోవడంతో ఈ రోడ్డు పనులు ఎప్పటికి ప్రారంభమవుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వీటన్నింటినీ వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చేలా చూడాల్సి ఉంది.

కొత్తగా 10,278 తెల్లరేషన్ కార్డులు

(మొదటిపేజీ తరువాయి) కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. మండలస్థాయిలో ఏర్పడిన బృందాలు ఆయా గ్రామ పంచాయతీలు / వార్డుల వారీగా పర్యటించి కుటుంబ వికాసం, సమాజ వికాసం లక్ష్యాలను, హామీలను గ్రామసభల ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. గ్రామసభల్లో చర్చించిన అంశాలపై గ్రామపంచాయతీ స్థాయిలో సమీక్షిస్తారు. గ్రామసభల నిర్వహణకు వీఈవో, వీఆర్వో, వ్యవసాయాధికారి, పశుసంవర్ధక శాఖాధికారి విధిగా హాజరవుతారు. వీరితో పాటు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఏడబ్ల్యుడబ్ల్యులు, సాధికారమిత్రలు, ఎన్ఆర్‌టీలు, సర్పంచులు పాల్గొంటారు.

✷ జన్మభూమి- మాఊరు కార్యక్రమ నిర్వహణ కోసం మండల స్థాయిలో కమిటీలను నియమించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆమోదంతో పల్లెల వారీగా గ్రామసభల నిర్వహణకు షెడ్యూలును రూపొందించారు. దీని ప్రకారం గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారు. గ్రామసభల నిర్వహణ, ఇతర కార్యకలాపాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజు అమరావతి నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా సందేశం ఇస్తుంటారు.

సాంస్కృతిక కార్యక్రమాలు.. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు సమాచార శాఖ సహాయ సంచాలకుడు వి.భాస్కరనరసింహం తెలిపారు. జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 బృందాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శలు ఉంటాయన్నారు.

ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేసుకోవాలి.. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే గ్రామసభల ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు అనువైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఎల్ఈడీ తెరలు, టెలివిజన్, అంతర్జాల సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని ఆదేశించారు.

పర్యవేక్షణకు ఉన్నతాధికారులు..

జిల్లాలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల పర్యవేక్షణకు నియోజకవర్గాల వారీగా ఉన్నతస్థాయి అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని కలెక్టర్ భాస్కర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.

నియోజకవర్గం	అధికారి, హోదా
కొవ్వూరు	జి.రేఖారాణి, ఆర్అండ్ఆర్ ప్రత్యేక కమిషనర్
నిడదవోలు	సీహెచ్ అరుణ్‌కుమార్, మహిళ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్
ఆచంట	డాక్టర్ బి.గంగయ్య, ప్లానింగ్ బోర్డు సభ్య కార్యదర్శి
పాలకొల్లు	కమల్‌కిషోర్, యువజన సేవల ప్రత్యేక కమిషనర్
నరసాపురం	కె.కన్నబాబు, పురపాలక శాఖ సంచాలకుడు
భీమవరం	బి.శ్రీధర్, గనుల శాఖ కార్యదర్శి
ఉండి	శ్రీనివాసులు, ఎస్ఎస్ఏ ఎస్పీడీ
తణుకు	కల్లోల్ బిస్వాస్, ఐఎఫ్ఎస్
తాడేపల్లిగూడెం	చిరంజీవి చౌదరి, ఉద్యానశాఖ ఈవో కార్యదర్శి
ఉంగుటూరు	డి.వరప్రసాద్, కార్మిక శాఖ సంచాలకుడు
దెందులూరు	డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి
గోపాలపురం	వైఎస్ సుధాకర్, కృష్ణాడెల్టా సీఈ
పోలవరం	డాక్టర్ పి.సుబ్బారాఘవయ్య, సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్
చింతలపూడి	జేఎస్ఎన్ మూర్తి, అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్
ఏలూరు	బి.ఉదయలక్ష్మి, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి

మనోడిదే.. అటు వెళ్లకు

(మొదటిపేజీ తరువాయి) కొందరు ప్రజాప్రతినిధులు అధికారులను విమర్శలను గుప్పిస్తారు... మరో సమావేశంలో వారంతటి వారు ఉండరని పొగడ్తలతో ముంచేస్తున్నారు. దీని వెనుక అక్రమ భవన నిర్మాణాలే కారణం. అక్రమ కట్టడాలు చూడని వారికి పొగడ్తలు.. కాస్త చర్యలకు ఉపక్రమిస్తే తిట్లపురాణం.

✷ భీమవరం 7వ వార్డులో ఒక కౌన్సిలర్ నిబంధనలు పాటించకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మించారు. అది గుర్తించి టీపీబీవో అధికారిణి హేమలత నోటీసులు జారీ చేశారు. అయినా భవన నిర్మాణం పూర్తి చేశారు. ఎలాంటి చర్యలు లేవు.

✷ భీమవరం పట్టణంలోని నర్సయ్యఅగ్రహారం పరిధిలో 3 సెంట్ల విస్తీర్ణంలో ఎటువంటి అనుమతులు లేకుండా అధునాతన భవనాన్ని నిర్మించారు. ఇంతకీ ఈ ప్రాంతం ఆసుపత్రి జోన్‌లో ఉండగా నివాస భవన నిర్మాణానికి పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుని ప్రోత్సాహం ఉందనే ఆరోపణలు ఉన్నాయి.

లోపాలే వారికి ఆయుధం

1996లో భవన క్రమబద్ధీకరణ పథకాన్ని (బీపీఎస్) ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభానికి ముందు అక్రమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు ఆదేశించారు. అలా మొదలైన బీపీఎస్ 2007 వరకూ పొడిగించుకుంటూ వచ్చారు. ఎట్టకేలకు 2010 నవంబరు నాటికి పథకాన్ని పూర్తి చేశారు. మళ్లీ జులై 2015 నుంచి పథకాన్ని వినియోగించుకునేందుకు మరో అవకాశం ఇచ్చారు. ఇందుకు గడువును గతేడాది అక్టోబరు, ఆపై మరో నెల, ఇదే ఆఖరి అవకాశమంటూ పొడిగిస్తున్నారు. చట్టంలోని ఇటువంటి లోపాలను అడ్డుపెట్టుకుని నిబంధనలు పాటించకుండా ఇష్టమొచ్చిన రీతిలో భవంతులు నిర్మిస్తున్నారు. బీపీఎస్ పథకం ప్రారంభ సమయంలో పట్టణాలన్నింటిలో అక్రమ నిర్మిత భవనాలు 100 కూడా లేకపోగా ఈ 21 ఏళ్లలో వేల సంఖ్యను దాటాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

నిబంధన ఇదీ..

బీపీఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో యూజర్ ఐడీ తయారు చేసుకుని సంబంధిత ఇంటి నిర్మాణ వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని ఇటీవల ప్రభుత్వం కల్పించింది. సెట్‌బ్యాక్, డీవియేషన్ తదితర వివరాలు ఇందులో పొందుపరచాల్సి ఉంటుంది. దాంతో పాటు రూ.10వేలు రుసుం, క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా ఆయా పురపాలక సంఘాలకు జమ చేయాలి.

పురపాలక ఆదాయానికి గండి

ఏదైనా భవనానికి ఇంటి పన్ను వేసే సమయంలో ప్లింత్ ఏరియా, నిర్మాణ స్వభావం, ఉపయోగ విధానం, ఏ జోన్‌కు చెందిందో తదితర వివరాలను పరిశీలించి పన్నులు విధిస్తున్నారు. అంటే 25 చదరపు మీటర్ల స్థలంలో సాధారణ ఆర్‌సీసీ భవనం నిర్మిస్తే ఆరు నెలలకు రూ.275, ఇంటి నిర్మాణ ప్రణాళిక లేకపోతే అదనంగా రూ.275 చెల్లించాల్సి ఉంటుంది. కొందరు వాణిజ్య ప్రాంతాల్లో భవనాలు నిర్మించి కేవలం నివాసిత ప్రాంతంగానే పన్ను చెల్లిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇలా పన్ను చెల్లించకుండా తప్పించుకుంటున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. గత అయిదేళ్ల కాలంలో బహుళ అంతస్తుల భవనాలు వందల సంఖ్యను దాటాయి. అటువంటప్పుడు పన్ను రూపంలో వచ్చే ఆదాయం పెరగాల్సి ఉండగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటుంది.

ఎక్కడా తీసిపోలేదు

✷ గతంలో తాడేపల్లిగూడెంలో 15 మంది నిబంధనలు పాటించకుండా భవనాలను నిర్మించడంతో గుర్తించిన అధికారులు నోటీసులు ఇచ్చారు. వాటికి సమాధానం ఇవ్వకుండా రాజకీయ పైరవీలు చేస్తున్నారు. అయినా కొందరు చట్టం నుంచి తప్పించుకోలేకపోయారు. కొందరికి 6 నెలల వరకు జైలు శిక్ష పడగా మరికొందరు రూ.లక్షల్లో అపరాధ రుసుం చెల్లించక తప్పలేదు. వీరిలో కొందరు రాజకీయ నాయకులు కూడా ఉన్నారు.

✷ తణుకులో పాలకులు కొందరు నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించారు. గతంలో కొందరికి పట్టణ ప్రణాళిక అధికారులు నోటీసులు ఇవ్వడంతో కొందరు రూ.95 వేలు నుంచి రూ.3 లక్షల వరకు జరిమానా చెల్లించారు.

✷ పాలకొల్లు, నరసాపురంలో నాయకుల పేరు చెబుతూ కొందరు పైరవీలతో అడ్డుపడుతుండగా, మరికొందరు నచ్చిన రీతిలో నిర్మించేస్తున్నారు. నోటీసులు అందుకున్నా సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు.

ప్రస్తుతం జిల్లాలోని పట్టణాల వారీగా వస్తున్న ఆదాయం. అక్రమ కట్టడాలు పరిగణలోనికి తీసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది.

పట్టణం	ఇంటి పన్ను రూ.కోట్లు
ఏలూరు	26.65
భీమవరం	13.46
తాడేపల్లిగూడెం	11.35
తణుకు	7.73
పాలకొల్లు	4.07
నరసాపురం	3.22
నిడదవోలు	3.00
కొవ్వూరు	1.46

అగ్నిమాపక అనుమతులు ఉండవు

సాధారణంగా ఆరు మీటర్ల ఎత్తు దాటిన భవనాలకు అగ్నిమాపక అనుమతులు తప్పనిసరి. ఏదైనా ప్రమాదం జరిగినా వెంటనే అగ్నిమాపక వాహనం భవనం చుట్టూ తిరిగేలా ఖాళీ స్థలం, బహుళ అంతస్తులు అయితే మెట్లు వెడల్పుగా ఉండాలి. అగ్నిమాపక జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు నిర్మాణ సమయంలోనే అగ్నిమాపక అనుమతి తీసుకోవాల్సి ఉండగా కొందరు అటువంటి నిబంధనలు పాటించరు. ఒక్క భీమవరం పట్టణంలోనే పరిశీలిస్తే అగ్నిమాపక అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు 250కి పైగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

గుర్తింపునకు ప్రత్యేక దళం ఏర్పాటు

పట్టణాల్లో ఎక్కడైనా అనుమతులు తీసుకోకుండా, నిబంధనలు పాటించకుండా నిర్మిత భవనాలుంటే గుర్తించేందుకు ప్రత్యేక దళాన్ని నియమించాం. ఒకవేళ ఎక్కడైనా భవనాలు ఉంటే తొలుత నోటీసు జారీ చేస్తాం. అప్పటికీ సమాధానం లేకపోతే పురపాలక సంఘం ద్వారా నీరు, విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ఉన్నతాధికారులకు తెలిపి అక్రమం ఎక్కడి వరకూ ఉంటే అక్కడి వరకు తొలగింపజేస్తాం. ఇందులో ఎవరిని వదిలేది ఉండదు.

- పి.సాయిబాబు, పట్టణ ప్రణాళిక ఆర్డీ

చెరకుకు మళ్లీ మంచిరోజులు

రాయితీలు ప్రకటిస్తున్న యాజమాన్యాలు



చివటంవద్ద చెరకు సాగు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకుపాతూరు, న్యూస్‌టుడే

జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, ఉండ్రాజవరం, భీమడోలు, ద్వారకాతిరుమల, పెదపాడు, పెదవేగి, చింతలపూడి, కామవరపుకోట, టి,నర్సాపురం, జీలుగుమిల్లి, పోలవరం, జంగారెడ్డిగూడెం, నిడదవోలు, నల్లజర్ల, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి, చాగల్లు, తాళ్లపూడి, కొవ్వూరు తదితర మండలాల్లో సాగు జరుగుతోంది. భీమడోలు, తాడువాయి కర్మాగారాల్లో ప్రస్తుతం గానుగ జరుగుతోంది. ప్రస్తుత సీజను (2017-18)లో తాడువాయిలో 1,36,500 టన్నులు గానుగాడి 1,29,400 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి చేశారు. ఈ కర్మాగారంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 9.8 శాతం రికవరీ (పంచదార నాణ్యత) నమోదు అవుతోంది. సీజను ముగిసేసరికి మరింత పెరగనుంది. భీమడోలులో 1,09,000 టన్నుల గానుగ జరిగి 95వేల క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి అయ్యింది. రెండు కర్మాగారాల్లో కలిపి ఇప్పటివరకు 2.45 లక్షల టన్నులు గానుగ జరిగింది. మరో 2.50 లక్షల టన్నుల క్రషింగు జరిగే అవకాశం ఉంది. గతేడాది ఈ రెండు కర్మాగారాల్లో కలిపి 4.10 లక్షల టన్నులు మాత్రమే గానుగ జరిగింది. ఈ సీజనులో కాస్త పెరిగే అవకాశం ఉంది. వచ్చే సీజను (2018-19)కు మరో 15 నుంచి 20 టన్నులు పెరిగే అవకాశం ఉంది.



చెరకు కోతకు యంత్రాల వినియోగం

చాగల్లు పరిధిని మిగిలిన కర్మాగారాలకు

జిల్లాలో చాగల్లు చక్కెర కర్మాగారంలో రెండు సంవత్సరాల నుంచి గానుగ జరగని సంగతి తెలిసిందే. ఈ కర్మాగారం పరిధిలో ఆరు మండలాల్లో చెరకు సాగు జరుగుతోంది. ఈ రైతులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో చక్కెర శాఖ కమిషనరు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం గానుగ జరుపుతున్న కర్మాగారాలకు తాత్కాలికంగా ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరిధిలోని రైతులతో కర్మాగార యాజమాన్యాలు ఒప్పందం (అగ్రిమెంటు) కుదుర్చుకోనున్నారు. చాగల్లు మూత పడిన తరవాత ఈ రైతులను ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కొంత సాగు తగ్గింది. కర్మాగారాలు ఒప్పందం కుదుర్చుకుంటే సాగు పెరిగే అవకాశం ఉంది.

భారీగా రాయితీలు

రైతులను చెరకు సాగువైపు మళ్లించేందుకు ఆంధ్రాసుగర్స్ యాజమాన్యం భారీ రాయితీలు ప్రకటించింది. ప్రస్తుతం క్రషింగు నిర్వహిస్తున్న కర్మాగారాలు రెండూ ఆంధ్ర సుగర్సువే. రాష్ట్రంలో ఏ కర్మాగారం ఇవ్వని స్థాయిలో చెరకుకు మద్దతు ధర ఈ యాజమాన్యం ప్రకటించింది. ప్రస్తుతం సీజనుకు టన్నుకు రూ.3260లు ప్రకటించింది. ఈ ధర ప్రకటించే సమయంలో క్వింటా పంచదార ధర రూ.3800లు పలికేది. ప్రస్తుతం ఆ ధర రూ. 3300కు పడిపోయింది. అయినా కూడా కర్మాగారాలు బతికించేందుకునేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. దానికితోడు రైతులకు రవాణా ప్రోత్సాహకాలు ప్రకటించారు. 41నుంచి 60 కిలోమీటరు దూరం నుంచి చెరకు తెచ్చే రైతులకు టన్నుకు రూ.35 ఇవ్వనున్నారు. 61 నుంచి 80 కిలోమీటర్లుకు రూ. 60, 81నుంచి ఆపైనవచ్చే రూ.80లు ఇవ్వనున్నారు. వచ్చే సీజనుకు సాగు చేసే రైతులకు అనేక పథకాలు ఈ యాజమాన్యం ప్రకటించింది. మొక్కతోట సాగు చేసే రైతులకు విత్తనానికి నగదు రూపేణా రూ. 16వేలు రుణం ఇవ్వనున్నారు. రసాయనిక ఎరువులు, కలుపునాశినిలు అందజేయనున్నారు. దీనికి రూ.4470 అవుతోంది. ఈ మొత్తం సొమ్ము రూ. 20,470 అవుతోంది. కార్శితోటలకు రూ. 8,790 ఇవ్వనున్నారు. దీన్ని చెరకు సరఫరా చేసినపుడు వడ్డీ లేకుండా వసూలు చేయనున్నారు. విత్తన క్షేత్రం నిర్వహించే రైతులకు ఎకరానికి రూ.10 వేలు ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు. కూలీలను సంస్థ ద్వారా ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాదికి రవాణాఛార్జీలు పెంచనున్నారు.

చెరకుసాగుకు మళ్లీ మంచిరోజులు రానున్నాయా? అంటే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు ఆ శాఖాధికారులు. గిట్టుబాటు ధర లేక, కూలీల సమస్య పెరిగిపోయి, ప్రత్యామ్నాయ పంటలసాగులో కాస్త లాభాల ప్రభావం చెరకు సాగుపై తీవ్రప్రభావం చూపింది. జిల్లాలో పదేళ్ల కిందట 36వేల హెక్టార్లులో జరిగే సాగు ప్రస్తుతం 8వేలహెక్టార్లుకు పడిపోయింది. వచ్చే ఏడాది కాస్తపెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

యంత్రాల వినియోగం

చెరకు కోతలో యంత్రాలు వినియోగిస్తే కూలీల సమస్య కొంత వరకు తగ్గనుంది. అయితే ఈ యంత్రం ఖరీదు కూడా పెద్ద మొత్తంలో ఉంది. ఒక యంత్రం కొనుగోలు చేయాలంటే రూ.1.25కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయినా కూడా ఈ ఏడాది కొంతవరకు యంత్రాలు వినియోగిస్తున్నారు. 10వేల టన్నుల కోత యంత్రాల ద్వారానే నిర్వహించారు. భారీ మొత్తంలో కమతాలు ఉంటే యంత్రాల ద్వారా కోత నిర్వహించడానికి వీలు ఉంటుంది. ఈ జిల్లాలో కౌలు రైతులు ఎక్కువగా ఉండడం వల్ల కూడా యంత్రాలు వినియోగం తెచ్చుకోలేని పరిస్థితి. ప్రస్తుతం కర్మాగారమే యంత్రాలను నిర్వహిస్తోంది. వచ్చే ఏడాది వీటి వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ పరిణామాలతో వచ్చే సీజనుకు 15 నుంచి 20 శాతం వరకు సాగు పెరిగే అవకాశం ఉందని చెరకు శాఖాధికారులు చెబుతున్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు, వివిధ సంఘాల ప్రతినిధులు

8 నుంచి యువజనోత్సవాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 15 వరకు యువజనోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. ఏలూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. సంక్రాంతి పండుగ రోజుల్లో యువత జూదక్రీడలవైపు మళ్లకుండా చేయడం కోసం యువజనోత్సవాల్లో భాగంగా క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈనెల 8 నుంచి 13 వరకు ఏలూరు సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 12న జిల్లా స్థాయి చదరంగం పోటీలను ఏలూరు కాశీ విశ్వేశ్వర కల్యాణ మండపంలో నిర్వహిస్తామన్నారు. ఈనెల 13, 14, 15 తేదీల్లో యువతీ యువకులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం యువజనోత్సవాలపై రూపొందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఎమ్మెల్సీ సూర్యారావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ, డీవైఎఫ్ఐ నాయకులు సీహెచ్ భరత్, జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం దొరమామిడి డ్యామ్ కాలనీ వద్ద అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు బుట్టాయగూడెం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కట్టం నాగేశ్వరరావు (35) ఇంటిలో చనిపోయి ఉండటాన్ని సోమవారం స్థానికులు గుర్తించారు. అతని కుడి వైపు చెవి భాగంలో తీవ్ర గాయమై రక్తం కారుతుంది. భుజం, చెయ్యి కొంత భాగం కాలి ఉంది. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా హత్య చేశారా, లేక ఇంటిలో నిద్రిస్తుండగా సెల్ ఫోన్ పేలి ప్రమాదం జరిగి చనిపోయి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా తుపాకీతో కాల్చి చంపి ఉంటారా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందినిని కలెక్టర్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిర్దేశిత సమయాల్లో పాఠశాలలకు వెళ్లి వేలిముద్రల హాజరు వేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు నీతి, ఆరోగ్య, వృత్తి విద్య తరగతులను నిర్వహించాలని సూచించారు. ఎస్ఎస్ఏ పీవో వి.బ్రహ్మానందరెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వెంకటేశ్వరరావు, కేవీవీ సుబ్బారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ దైనందినిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భాస్కర్

నిబద్ధతతో పనిచేయాలి: జడ్పీ ఛైర్మన్

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని జడ్పీ ఛైర్మన్ ఎం.బాపిరాజు చెప్పారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందినిని ఆయన ఏలూరులో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకులు కావాలన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు నెరుసు రాంబాబు, టీటీఎఫ్ రూజ్‌వెల్ట్ తదితరులు పాల్గొన్నారు.



టీఎన్‌యూఎస్ దైనందినిని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాపిరాజు

✺ ఏపీటీఎఫ్-1938 ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక కాలమానిని, దైనందినిని జడ్పీ ఛైర్మన్ బాపిరాజు ఏలూరులో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వీవీఎం శ్రీనివాస్, జి.కృష్ణ, నాయకులు ఆర్.లింగమూర్తి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

✺ ఆర్‌యూపీపీ దైనందినిని జడ్పీ ఛైర్మన్ బాపిరాజు విడుదలచేశారు. సంఘ నాయకుడు గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

✺ ఏపీటీఎఫ్ వార్షిక కాలమానిని, దైనందినిలను డీఈవో సీవీ రేణుక ఏలూరులో సోమవారం విడుదల చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి సాల్మన్‌రాజు, టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

✺ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) వార్షిక కాలమానిని, దైనందినిలను డీఈవో సీవీ రేణుక ఏలూరులో సోమవారం విడుదల చేశారు. సంఘం నాయకులు రాజకుమార్, జి.గణపతి తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు

ఆశయాలు, లక్ష్యాలు తరచూ మార్చుకునేవారు చివరికి ఏమీ సాధించలేరు.

రాట్నాలమ్మ ఆలయానికి రూ10,116 విరాళం

పెదవేగి,న్యూస్‌టుడే: రాట్నాలమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఏలూరు నరసింహారావుపేటకు చెందిన ఎల్.శ్రీనివాసనాయుడు ఆయన కుటుంబ సభ్యులు రూ10,116 విరాళం సమర్పించారు. ఆలయ ఛైర్మన్ రాయల భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్ చేతుల మీదుగా ఈ విరాళాన్ని అమ్మవారి సన్నిధిలో అందచేశారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906





గాయత్రి రాణి, దెందులూరు



లీలా రమాదేవి, వట్లూరు

జూదం జోరు... కుటుంబాల బేజారు



ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

దెందులూరు, ఏలూరు నియోజకవర్గ పరిసరాల్లో జూదం జోరుగా సాగుతోంది. విచ్చలవిడిగా సాగుతున్న ఆటల్లో నిత్యం లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. జూదంలో సొమ్ములు పోగొట్టుకున్న వారు అప్పులు పాలవటంతో వారిపై ఆధారపడిన కుటుంబాలు బేజారవుతున్నాయి. పచ్చని సంసారాల్లో చిచ్చులు రేపుతున్నాయి. భార్యాభర్తల మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల ఏలూరు మండలం మహేశ్వరపురంలో ఏలూరు గ్రామీణ పోలీసులు పేకాటస్థావరాలపై దాడులు చేసి పేకాట ఆడుతున్న 6 గురిని అరెస్టుచేశారు. ఏలూరు నగరంలోని సుబ్బమ్మదేవి ఉన్నత పాఠశాల సమీపంలో టూటౌన్ పోలీసులు పేకాట స్థావరాలపై దాడిచేసి 6 గురు వ్యక్తులను పట్టుకున్నారు. పేకాటరాయుళ్ల నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి ముసుగులో జూదాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాత్రి, పగలు తేడాలేకుండా విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు.తోటలు, చేపల చెరువుల గట్లు, వ్యవసాయక్షేత్రాలను అడ్డాగా చేసుకుని పేకాట కొనసాగిస్తున్నారు. ఇందులో రాజకీయ నాయకులతో పాటు ఇతరులు ఆటలో మునిగితేలుతున్నట్లు తెలుస్తోంది.

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని పెదవేగి, దెందులూరు, పెదపాడు, ఏలూరు గ్రామీణ మండలాల్లోని పలు ప్రాంతాల్లో భారగీ పేకాటలు, కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పెదవేగి మండలంలోని కొప్పాకలో ఏడాది పొడవునా జూదం జోరుగా సాగుతుంటుంది. నిత్యం లక్షలాది రూపాయలు చేతులు మారుతుంటాయని బహిరంగంగానే తెలుస్తోంది. దెందులూరు మండలం కొవ్వలి, ఏలూరు మండలంలోని చాటపర్రు, మాదేపల్లి, జాలిపూడి, కోటేశ్వరదుర్గాపురం, శ్రీపర్రు, మల్కాపురం, పెదపాడు మండలంలోని పెదపాడు, అప్పనవీడు, ఏపూరు పరిసర ప్రాంతాల్లో పేకాట విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు సమాచారం. వీటికి తోడు క్రికెట్‌బెట్టింగ్, కోడిపందేలు నిర్వహిస్తున్నారు. జాలిపూడిలోని కొండేపుంత రోడ్డులోని కొల్లేరు సమీపంలో చెరువుగట్ల మీద కోడిపందేలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ఎక్కువగా యువకులే జూదం ఆడుతున్నట్లు తెలుస్తోంది. జూదాలకు, చెడువ్యసనాలకు గురై ఆర్థికంగా నష్టపోయి ఇల్లు గుల్ల చేసుకుని స్థిరాస్తి అమ్ముకుంటామంటూ తల్లిదండ్రులతో గొడవలు పడుతున్నారు. మరికొందరు అప్పులో మునిగి ఐపీ పెట్టి గ్రామాలు వదిలి దూరప్రాంతాలకు పారిపోతున్నారు. అప్పులు ఇచ్చిన వారు ఇళ్లమీదకు వచ్చి నానా ఆగడాలు చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లో, చెరువు గట్లమీద చిన్నపాటి నివాసాలను జూదరులు కేంద్రాలుగా ఏర్పరుచుకుని ఆటలు కొనసాగిస్తున్నారు. కొందరిని కాపలా పెట్టుకుని బిర్యానీ, మద్యం ఎరవేస్తూ జూదరులను రప్పించుకుంటున్నారు. జూదంబారిన పడి ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలకు చెందిన మహిళలు పలువురు తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. జూదాలపై నిఘా ఉంచి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నిఘా ఉంచుతున్నాం

ఏలూరు మండలం పరిధిలో పేకాట స్థావరాలపై నిఘా ఉంచి పేకాటరాయుళ్ల ఆటకట్టిస్తాం. పలుప్రాంతాల్లో పేకాట స్థావరాలపై దాడులు చేసి పేకాటరాయుళ్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా పేకాట, కోడిపందేలు నిర్వహించనట్లు సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకొస్తే జూదాన్ని నివారించేందుకు చర్యలు చేపడతాం. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రజలు ముందుకురావాలి.

- నాగేంద్రప్రసాద్, ఎస్సై, ఏలూరు గ్రామీణ

రాజకీయ నాయకుల అండదండలు

పేకాట, జూదాలు, కోడిపందేలు నిర్వహించే వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉంటున్నాయి. దీంతో ఆ స్థావరాలపై పోలీసులు కన్నెత్తి చూడని దాఖలాలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలు లేని చిన్న చిన్న జూదరులపై పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేసినట్లు చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్ద మొత్తాల్లో కొనసాగే స్థావరాలపై పోలీసులు దాడులు చేయకపోవటం పట్ల ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరిపై పోలీసులు దాడులు నిర్వహిస్తే వారికి నియోజకవర్గం పరిధిలో ఉద్యోగం చేసే అవకాశం ఉండదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గ్రామదర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

నందికేశ్వరపురం, రాజుపేట: శ్మశాన వాటికకు వెళ్లే రహదారి ముళ్లకంపలు పెరిగి అధ్వానంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. శ్మశానవాటికను అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచి కడియాల విజయభాస్కర్ తెలిపారు.

వీరభద్రపురం: గ్రామంలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. మంచినీటిని సక్రమంగా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యకు స్పందించిన సర్పంచి అనగాని ఉమాదేవి మాట్లాడుతూ సక్రమంగా అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే:

✷ కాట్లంపూడిలోని మంచినీటి చెరువు నీటిని ఫిల్టర్ చేయకుండా నేరుగా ఓవర్‌హెడ్‌ట్యాంకులోకి ఎక్కించి పైపులైను ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారని, శుద్ధి చేయని నీటి వల్ల ప్రజారోగ్యానికి హానికలిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా సమస్య నెలకొని ఉందని, సమస్య పరిష్కారానికి యంత్రాంగం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

✷ శ్రీపర్రు శివారు మహేశ్వరపురం, మానూరులో దోమల బెడద అధికంగా ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

✷ ఏలూరు మండలంలోని లంక గ్రామాల ప్రజలు పలువురు ఎంపీపీ మోరు హైమావతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్యవైశ్యమహిళా మండలి అధ్యక్షురాలిగా సునీత

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ఆర్యవైశ్యమహిళా మండలి మండల అధ్యక్షురాలిగా చింతా సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ సంఘం మండలశాఖ అధ్యక్షుడు పైడి సుధాకర్ తెలిపారు. ఏపూరులోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణమండపంలో జిల్లా అధ్యక్షుడు కొత్తగూడు శ్రీకాంత్ అధ్యక్షతన సోమవారం ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా చలువాది రాజ్యలక్ష్మి, కోశాధికారిగా మిట్టపల్లి లలిత ఎన్నికయ్యారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కంభంపాటి శ్రీనివాసరావు, తన్నా కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళా మండలి మండల కార్యవర్గం →



సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: ఆర్డీవో

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరు డివిజన్‌లో ఈనెల 2 నుంచి 11 వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆర్డీవో జి.చక్రధరరావు తెలిపారు. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి 'మీకోసం' కార్యక్రమాన్ని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గ్రామాల వారీగా జన్మభూమి గ్రామసభలు నిర్వహించేందుకు షెడ్యూలు రూపొందించినట్లు చెప్పారు. సభల నిర్వహణ కోసం ప్రత్యేధికారులను నియమించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాలిన గాయాలతో వివాహిత మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ వివాహిత కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం చిరివాడకు చెందిన వరలక్ష్మి(25), ఏలూరు ఆర్‌ఆర్‌పేటకు చెందిన మేడిపల్లి జాన్ తంబి దంపతులు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. పండగ సందర్భంగా వరలక్ష్మి ఇటీవల తన పుట్టింటికి వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున ఇంటి ముందు చలిమంట కాగుతుండగా వరలక్ష్మి ధరించిన నైటీకి మంటలంటుకున్నారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆమెను కుటుంబీకులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సమయంలో ఆమె మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

జన్మభూమికి అందరూ సిద్ధంగా ఉండాలి

పెదపాడు, న్యూస్‌టుడే: ఈ నెల 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమికి పంచాయతీ కార్యదర్శులు అందరూ సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభలపై తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. జన్మభూమి విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఈవోపీఆర్‌డి ఆర్.ముత్తయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్‌సెల్ ఛైర్మన్ పుండరీకాక్షుడు, డీసీసీ కార్యదర్శి దండుబోయిన చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ నాయకత్వాన్ని బలపరిచి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అంతా సమష్టిగా పనిచేయాలన్నారు.



ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**హలో**
విజయలక్ష్మివిమ్యాక్స్2	**మళ్లీ రావ..**
అంబిక లిటిల్	**టైగర్**
అంబిక డీలక్స్	**రాజా ది గ్రేట్**
అంబికామినీ	**జుమాంజీ**
సత్యనారాయణ మినీ	**ఒక్క క్షణం**
సత్యనారాయణ	**ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)**
సాయిబాలాజీ	**2 కంట్రీస్**
బాలాజీ	**ఖాకి**
క్రాంతి	**ఒక్క క్షణం**

దెందులూరు

ఐదుగురి అరెస్టు

కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం కొవ్వలిలో కుంటల చెరువు గట్టుపై కోడి పందేలు ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు దెందులూరు పోలీసులు సోమవారం తెలిపారు. వారి నుంచి రూ.800 నగదు, ఒక కోడి, కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



ఘనంగా నూతన వత్సర వేడుకలు

దెందులూరు, పోతునూరు, సోమవరప్పాడు, వీరభద్రపురం(దెందులూరు)న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలు, దేవాలయాలు, మశీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిల్లో నూతన వత్సర వేడుకలతో పాటు ఏసుక్రీస్తు నామకరణం, మరియతల్లి మాతృ దినోత్సవ పూజలు నిర్వహించారు. మహిళలు, యువకులు కొవ్వొత్తులతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఉదయం పోతునూరులోని పొలాల్లో నాట్లు వేయడానికి వెళ్లిన కూలీలు పొలంలో కేక్ కోసి నూతన వత్సర వేడుకలు జరుపుకొన్నారు. సోమవరప్పాడులో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాగంటి సురేంద్రనాథ్ చౌదరి కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. దెందులూరులో ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సత్యనారాయణ కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పలుచోట్ల యువకులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

పెదవేగి,న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. గడిచిపోయిన కాలంలోని మధుర స్మృతులను నెమరువేసుకుంటూ రానున్న కొత్త ఏడాది తమ కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. మండలంలోని పలు చర్చిలను రంగురంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై కాంతిప్రియ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

దుగ్గిరాలలో చింతమనేని ప్రభాకర్ నివాసంలో నూతనసంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు, అనధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ తమ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. మెట్టప్రాంతంలోని పంటలకు పట్టిసీమ ద్వారా నీళ్లు అందించడం వల్ల కోట్లాది రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈసందర్భంగా కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

✧ వైకాపా సమన్వయకర్త కొఠారు రామచంద్రరావు నివాసానికి వివిధ మండలాల నుంచి భారీసంఖ్యలో వైకాపా కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం శుభవేళ అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం వైకాపా క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

✧ జగన్నాథపురంలోని బెయేర్షెబా మందిరంలో ప్రత్యేక నూతనసంవత్సర ఆరాధనను నిర్వహించారు. బ్రదర్ సాల్మన్‌రాజు వాక్యోపదేశం చేశారు. వివిధప్రాంతాల నుంచి వేలాది విశ్వాసులు పాల్గొన్నారు.

పెదపాడు, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో సోమవారం జరుపుకొన్నారు. అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుతీరారు. స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వట్లూరు, వసంతవాడ, పెదపాడు, పాతముప్పర్రు తదితర గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఉద్యోగుల సందడితో నిండిపోయాయి.


అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

జాలిపూడి (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. చర్చిలు, దేవాలయాలను సందర్శించి నూతన సంవత్సరంలో సకల శుభాలతో విలసిల్లాలని దేవుళ్లను వేడుకున్నారు. క్రైస్తవులు తెల్లవారుజాము నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కిందిస్థాయి సిబ్బంది ఉన్నత స్థాయి అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి పుష్ప గుచ్ఛాలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కేక్‌ను కోసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జాలిపూడిలోని పరిశుద్ధ దేవాలయంలో ఫాదర్ బాబుజార్జ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చర్చిలలో ప్రేమవిందు నిర్వహించారు.


డీఎస్పీ ఈశ్వరరావుకు కేక్‌తినిపిస్తున్న చింతమనేని


కేకు కోసి పంచుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేంద్రనాథ్ చౌదరి


జాలిపూడి పరిశుద్ధ దేవాలయంలో ప్రార్థనలు చేస్తున్న బాబుజార్జ్

విభాజకాన్ని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరు గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటపాడు మండలం రాయచర్లకు చెందిన గాడి సాయికృష్ణ (23) తాపీ పనులు చేస్తుంటారు. ఆయన గతనెల 31న ఏలూరు బావిశెట్టివారిపేటలో బంధువుల ఇంట్లో దిన కార్యానికి హాజరయ్యారు. ఆ రోజు రాత్రి అక్కడి యువకులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున తన బంధువైన బావిశెట్టివారిపేటకు చెందిన చామంటి నాగేంద్రకుమార్‌తో కలిసి రాయచర్ల వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పైకి వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు నాగేంద్రకుమార్‌కు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతున్నారు. ఏలూరు గ్రామీణ ఎస్సై నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసున్న గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వన్‌టౌన్‌లోని బావిశెట్టివారిపేట కోడేలు వంతెన వద్ద మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నాగేంద్రప్రసాద్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియకపోడంతో మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: గత నెలాఖరులో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో స్థానిక సీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారని కళాశాల ప్రధానాచార్యుడు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను సీఆర్‌ఆర్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, దుర్గారావు తదితరులు సోమవారం అభినందించారు.

కోడి పందేలపై దాడి

కంసాలిగుంట (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కంసాలిగుంట గ్రామంలో సోమవారం తెల్లవారుజామున కోడి పందేలపై దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చేబ్రోలు ఎస్సై తాడి నాగ వెంకట రాజు తెలిపారు. వీరి నుంచి రూ.5,690 నగదు, 2 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. మండలంలో పేకాట, కోడి పందేలు, గుండాట తదితర జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కురెళ్లగూడెం (భీమడోలు), న్యూస్‌టుడే: కురెళ్లగూడెంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై భీమడోలు పోలీసులు సోమవారం దాడి చేశారు. ఎనిమిది మంది జూదరులు అదుపులోకి తీసుకోగా వారి నుంచి ఎనిమిది కోళ్లను, రూ. 2,350 నగదును స్వాదీనపరచుకున్నట్లు ఎస్‌ఐ శ్రీరామగంగాధర్ తెలిపారు.

గ్రామసభల్లో పారదర్శకంగా పనిచేయాలి

పెదపాడు, న్యూస్‌టుడే: జనవరి 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి గ్రామసభల్లో వీఆర్వోలు పనిచేయాలని తహశీల్దార్ జి.జె.ఎస్.కుమార్ పేర్కొన్నారు. పెదపాడు తహశీల్దార్ కార్యాలయంలో జన్మభూమి గ్రామసభలపై వీఆర్వోలతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అర్జీలను స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు దుస్తుల పంపిణీ

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం పోతునూరులో వృద్ధులు, వికలాంగులకు సీఎస్ఐ పాస్టరు నవీన్‌కుమార్ సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వారి ఇళ్లకు వెళ్లి వీటిని అందించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వీటిని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న ఫాస్టరు నవీన్‌కుమార్

విద్యార్థులకు ఆర్థిక చేయూత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు గ్రామానికి చెందిన గుత్తా కాంతామణి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు గుత్తా గాంధీ, వీర వెంకట నాగ ధనలక్ష్మి దంపతులు ప్రతిభావంతులైన ఆరుగురు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నారాయణపురంలోని వివేకానంద జడ్పీ ఉన్నత పాఠశాలలోని కోనేటి సునీత, కోట నవ్య సౌజన్య, నెక్కల కీర్తి నాగ దుర్గ, కోట గాయిత్రి సాయి, జొన్నాడ ఆశిష్, సిరిబత్తుల షణ్ముక రావులకు ఒక్కొక్కరికి రూ. 2100 చొప్పున దాత, ఆలయ కమిటీ ఛైర్మన్ గుత్తా వీర వెంకట నాగ ధనలక్ష్మిలకు అందించారు. వడ్లపూడి నాగ భూషణం, పొన్నం లక్ష్మీ నారాయణ, కొండ్రెడ్డి వెంకటరావు, కలిగెట్ల శ్రీరామ కృష్ణ, ఐనాల శ్రీనివాసరావు, ఆలయ అర్చకుడు పెద్దింటి సూర్య నారాయణ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామస్వామి పల్లకీ ఉత్సవం

గుండుగొలను (భీమడోలు), న్యూస్‌టుడే: గుండుగొలను గ్రామంలోని శ్రీసీతారామస్వామివారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి మూలమూర్తులకు తులసీదళార్చనలు సోమవారం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి గ్రామోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్‌ట్రస్టీ కొండ గంగరాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్రంగి సంఘం వార్షికోత్సవం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని వడ్రంగి పని చేసే వారందరినీ సభ్యులుగా చేర్పించి, వారికి సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూసేందుకు ప్రయత్నిస్తానని ఉంగుటూరు మండల సంఘం కార్యదర్శి అనుపోజు బ్రహ్మం అన్నారు. ఉంగుటూరులోని సామాజిక భవనంలో సోమవారం శ్రీరామ వీరబ్రహ్మేంద్ర స్వామి వడ్రంగి పనివారుల సంఘం 8వ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మండల అధ్యక్షుడు రౌతు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ వెంకట కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘ అభివృద్ధికి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సంఘంలోని 60 సంవత్సరాలు నిండిన 12 మంది సభ్యులను ఘనంగా సత్కరించారు.

4 నుంచి వంతుల వారీగా సాగునీరు విడుదల

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: దాళ్వా సాగుకు సంబంధించి కాలువలకు ఈనెల 4 నుంచి మార్చి నెలాఖరు వరకు వంతుల వారీగా సాగునీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు తెలిపారు. జిల్లాలో 4.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని బ్యాంకు కెనాల్, నరసాపురం, జి అండ్ వి, జీడబ్ల్యు, అత్తిలి, ఏలూరు ప్రధాన పంట కాలువల ద్వారా వంతుల వారీగా నీటిని సరఫరా చేయాలని కలెక్టరు నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు. మొదటి విడతలో శివారు కాలువలకు, చివరి విడతలో ఎగువనున్న కాలువలకు నీటిని సరఫరా చేస్తామని వివరించారు.

నవ వసంతంలో అందరికీ శుభాలు: మంత్రి కె.ఎస్.జవహర్

బస్టాండు కూడలి (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : నవ వసంతం అందరికీ శుభాలు కలుగజేయాలని.. జన హృదయనేత ముఖ్యమంత్రి ప్రగతికర ప్రణాళికలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని స్వాగితిస్తూ కొవ్వూరులోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, అభిమానులు, పార్టీశ్రేణుల సమక్షంలో 2018 ప్రత్యేక కేక్‌ను కత్తిరించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రభుత్వం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరి చేరుస్తామన్నారు. ప్రగతికర ప్రణాళిక సాకారంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మున్సిపల్ ఛైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి, ఏఎంసీ ఛైర్మన్ వేగిచిన్నా, నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి జవహర్‌ను అభినందిస్తున్న పోలీసు అధికారులు

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెll 20 వేలు ఆll, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సై్క ఇంజినీరింగ్, విజయవాడ - 88972 67259.

★ **రూ.75,000/-లకే పేపర్** ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్రll 91548 29851.

EDUCATION


శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రll 79953 92747, 96030 55647.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776



PEOPLE CARE

OLD AGE HOME

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంll సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

PLOT FOR SALE

తాడేపల్లిగూడెం-బాదంపూడి సుందరమ్మ పౌల్ట్రీఫారమ్ వద్ద 25 సెంట్లు ఇండస్ట్రియల్ ఉపయోగపడు స్థలము అమ్మకం. సంప్రll 89786 49924, 98498 43077.

రాజమహేంద్రవరంలో అల్లూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

ఏలూరు-పవర్‌పేట బడేటి వారి వీధిలో 80 గజాల తూర్పుముఖం గల కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 96663 81959

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

SECONDS SALE

సిమెంట్ స్థంభాలు, బెంగ్రస్‌లు, నాపరాయి 5 వేల అడుగులు, ఐరన్ పైపులు అమ్మబడును. ✆ 98493 33017, 93984 97002.

JOBS

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 70322 56333, 76808 01780.

2 వీలర్స్ ఫైనాన్స్ కంపెనీ కొరకు హనుమాన్ జంక్షన్ ఏలూరు, ఆకివీడులలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 88866 35777.

చింటూస్, ఏలూరు, R.R. పేటలో ఫ్యాన్సీ & గిఫ్ట్ షాపులో పనిచేయుటకు సేల్స్ గరల్స్, బాయిస్ (అనుభవమున్న/ లేకపోయిన) కావలెను. Cont: 98666 79256.

ఏలూరు చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల నర్సులు కావలెను. అర్హత: A.N.M., GNM, B.Sc నర్సింగ్ R.R.పేట, ఏలూరు. 82974 75599, 244599.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

నిడదవోలులో మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు), టీచర్స్, ఆయాలు, అడ్మినిస్టేటర్ కావలెను. 94933 08199, 62817 04979.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

7th to డిగ్రీ P/F అయి ఖాళీగా ఉన్న 39 మంది స్త్రీ/పు వెంటనే కావలెను. జీ: 10,000 + DA 4200+ రూం ఫ్రీ. 29 సంllలోపు వారు సంప్రll సింధూ ప్రమోషన్స్, బుద్ధా పార్కు దగ్గర, ఏలూరు. 97001 86006.

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌చార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, .Send Your Resume Mail Id: hrgroups997@gmail.com. ✆ 94415 46479.

MARKETING/SALES

భీమవరం కొరకు ఆక్వాసేల్స్‌లో 3-5సంllల అనుభవంగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 90009 81196.

FACULTY/TEACHERS

Wanted Telugu Pandit to Teach Telugu VI-X And Primary Teachers to Teach telugu, English, Maths. Salary Negotiable. Vijaya E.M. School, Penumantra. 98853 47949. E-mail: vijayaskool2004@gmail.com

PART TIME

ఇంటి నుండే పని చేయండి. డాటా ఎంట్రీ పని. సంప్రదించండి: 9206437556

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షేll ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.72 పైll
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.72 పైll





దాతకి నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఈఓ వేంద్ర త్రినాథరావు

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఏలూరుకు చెందిన విఠాల సూర్యచంద్రరావు, మహాలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. విరాళం సొమ్మును ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావుకు సోమవారం అందజేశారు. ఈఓ దాతను అభినందించి ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేశారు. విరాళాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేసి వచ్చిన వడ్డీతో దాతలు కోరిన రోజు వారి పేరు మీద అన్నదానం ఏర్పాటు చేస్తామని ఈఓ తెలిపారు.




కాలమానిని ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ జేడీ గౌసియాబేగం

కౌలురైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వ్యవసాయశాఖ జేడీ గౌసియాబేగం చెప్పారు. దీని కోసం ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను తన కార్యాలయంలో సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పంటల వివరాలతో క్యాలెండర్‌ను చక్కగా తీర్చిదిద్దారన్నారు. కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కౌలురైతులందరికీ రుణ అర్హత కార్డులు జారీ చేయడంతో పాటు వడ్డీలేని పంట రుణాలు ఇవ్వాలన్నారు. రుణాలతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, ఇతర రాయితీలు అందించేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డీడీ ఏలు వరలక్ష్మి, సుధారాణి, పులువురు ఏవోలు, కౌలురైతుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ.	1400
మోడల్ (సగటు)	రూ.	1000
కనిష్ఠం	రూ.	900

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,500
పాత కాయ చిన్నసైజు	7 వేలు
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,000
కొత్త కాయ పెద్దసైజు	7,600
కొత్త కాయ చిన్నసైజు	6,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	7,000
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

పనితీరు మెరుగుపడాలి: కలెక్టర్


ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. మహిళ, శిశు సంక్షేమ శాఖాధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు మందకొడిగా సాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఎక్కడైనా భవన నిర్మాణాలు పూర్తయితే ఈనెల 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో వాటిని ప్రారంభింపజేయాలని చెప్పారు. ఐసీడీఎస్ పీడీ విద్యావతి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర -106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	1-1-18	30-12-17
22 క్యారెట్ల	రూ.28,145	రూ.28,245
24 క్యారెట్ల	రూ.30,100	రూ.30,200
వెండి కిలో	రూ.39,160	రూ.39,320



వసతి.. రూ.500: ఫిబ్రవరి 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.

రూ.100: ఫిబ్రవరి 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.

శ్రీనివాసం(రూ.200): ఫిబ్రవరి 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.

దర్శనం.. రూ.300 (శీఘ్రదర్శనం): జనవరి 10 నుంచి 12 వరకు, 19 నుంచి 22 వరకు, 28 నుంచి 30 వరకు, ఫిబ్రవరి 2 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు
ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు
వెబ్‌సైట్: www.ttdsevaonline.com

ఇది పిప్పర సమీపంలో నీరందక ఎండిపోతున్న దమ్ము చేసిన చేను. ఇటువంటి చిత్రాలు డెల్టాలో మెరక, కాలువ శివారు



పిప్పర సమీపంలో నీరందక ఎండిపోతున్న దమ్ము చేసిన చేను

ప్రాంతాల్లో వివిధచోట్ల కనబడుతున్నాయి. చేల దమ్ములకు అవసరమైన సాగు నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో రైతులు వరి నాట్లు.. వేయాలా..? వద్దా..? అనే మీమాంసతో నలుగుతున్నారు.

మహదేవపట్నం సత్రానికి సమీపంలోని మెరక భూములకు నీరందకపోవడంతో ఇలా దర్శనమిస్తున్నాయి. డెల్టాలో ఇంకా దమ్ము చేయని విస్తీర్ణమే



మహదేవపట్నం సత్రానికి సమీపంలో నీరందని దమ్ము భూములు

సుమారు లక్ష ఎకరాల వరకూ ఉండొచ్చని అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరో పది రోజులు గడిస్తే తప్ప అన్ని చోట్లా దమ్ములు పూర్తయ్యే అవకాశాలు కనబడటంలేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. డెల్టాలో రబీ సాగు ఏ దశలో ఉందనేందుకు ఈచిత్రాలు నిదర్శనాలు.

☛ 30 శాతం విస్తీర్ణంలో పూర్తి కాని దమ్ములు

☛ నీరందక ఎండిపోతున్న చేల దమ్ములు

☛ నారు ఎదగక కష్టాలు పడుతున్న రైతులు

నీరందకుండా రబీ సాగేదెలా..?

ఉండి, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే :

గోదావరిలో నీటి లభ్యత తగ్గిపోతున్న నేపథ్యంలో ఖరీఫ్ పంట చేతికొస్తున్న దశలోనే ముందస్తు రబీకి సన్నద్ధమవ్వాలంటూ అధికారులు చేసిన ప్రచారం గాలిలో కలిసిపోయింది. చి'వరికి' పూర్తి స్థాయిలో నీరందుతాయా..? లేదా..? అనే అనుమానాలు వెంటాడే పరిస్థితి నెలకొంది. రెండు వాయుగుండాలు జిల్లాకు తప్పినా ముందస్తు సాగుకు వెళ్లలేకపోవడానికి రైతులు చెప్పే ప్రధాన కారణాన్ని పరిశీలిస్తే.. సకాలంలో ఖరీఫ్ పంట అమ్ముకోలేక పోవడం ఒకటైతే.. నారు ఎదుగుతున్న దశలో అవసరమైన నీరందటం లేదనేది మరో అంశంగా కనబడుతోంది. ఉండి సబ్‌డివిజన్ పరిధిలోని వెంకయ్య వయ్యేరు, ఉండి ప్రధాన పంట కాలువలకు అనధికార వంతుల్లో నీరిస్తున్నారు. మూడు రోజులకు ఒక్కొక్క వంతు చొప్పున నీరిస్తుండటంతో కాలువ శివారు, మెరక భూముల రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. జనవరి నాలుగో తేదీ నుంచి వంతుల వారీ విధానంలో సాగు నీటి సరఫరాకు సిద్ధం కావాలనే ఉన్నతాధికారుల ఆదేశాలతో రైతులు కలవరపడుతున్నారు. ఇప్పటికే సీలేరు నుంచి గోదావరిలోకి 2 వేల క్యూసెక్కులకు మించిన నీటిని సుమారు 20 రోజుల నుంచి వినియోగించుకుంటున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఏరకమైన పరిస్థితి ఎదురవుతుందనే ఆందోళన యంత్రాంగాన్ని కూడా వేధిస్తోంది. ఇటీవల జిల్లా కలెక్టర్ భాస్కర్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిసెంబరు నెలాఖరులోపు వరి నాట్లు పూర్తి చేయాలనే ఆదేశించినా క్షేత్ర స్థాయిలో అంతంతమాత్రమే అమలైంది. 70 శాతం చేలకు దమ్ములు పూర్తయ్యాయని జలవనరుల శాఖ అధికారులు చెబుతుంటే.. 2.42 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడినట్లు వ్యవసాయ శాఖ వివరిస్తోంది. జిల్లాలో 4.04 లక్షల ఎకరాల్లో రబీలో సాగు చేస్తారని ముందే అంచనా వేశారు. ఇందులో మెట్ట విస్తీర్ణం 42 వేల ఎకరాలు, డెల్టాలో 3,62,500 ఎకరాల విస్తీర్ణం ఉంది. డెల్టాలో నాట్లు పడాల్సిన విస్తీర్ణం ఎక్కడ చూసినా కనబడుతోంది.

కారాలు, ఇంజిన్లతో నీటి తోడకం

చేలు దమ్ము చేసుకునేందుకు పాలకొల్లు, గణపవరం, భీమవరం, నరసాపురం, పెనుమంట్ర, పెనుగొండ, పాలకోడేరు, అత్తిలి, వీరవాసరం, ఆకివీడు, కాళ్ల, ఉండి తదితర మండలాల్లోని కాలువ శివారు, మెరక భూముల రైతులు కారాలు, ఇంజిన్లు వినియోగించుకుంటున్నారు. ఉపకాలువల వెంబడి ఈదృశ్యాలు వివిధచోట్ల కనబడుతున్నాయి. ఇంజిన్లకు ఆయిల్ ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కారెంతో నీరు తోడుతున్నా..

గుర్రాల కాలువకు ఆనుకొని 1.25 ఎకరాల వరి భూమి ఉంది. నారు ఎదిగినా దమ్ము చేసేందుకు నీరందకపోవడంతో కారెం కొని మూడు రోజుల నుంచి నీరు తోడుతున్నా. ఇప్పుడే ఇలా ఉంటే ముున్ముందు సాగు పరిస్థితి ఎలా ఉంటుందో.. అర్థం కావడంలేదు. అధికారులు తక్షణం స్పందించి నీరందించాలి.

- జి.నరసింహమూర్తి, చిన్న రైతు, ఉప్పరగూడెం.

దమ్ములు పూర్తిచేసేందుకు చర్యలు



గోదావరిలో నీటిలభ్యత తగ్గుతోంది. నీటి పొదుపుతో సాగు చేయాలని సూచిస్తున్నాం. 110 డ్యూటీ చొప్పున కాలువలకు నీరిస్తున్నాం. అన్నిచోట్లా దమ్ములు పూర్తి చేసుకోవడానికి నీరందిస్తున్నాం. కొన్నిచోట్ల నారుమడులు ఆలస్యమవ్వడంతో ఆప్రభావం కనబడుతోంది. వంతుల వారీ విధానంపై తుది నిర్ణయం తీసుకోలేదు. నాట్లు పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

- శ్రీనివాస్, ఈఈ, జలవనరుల శాఖ, శెట్టిపేట.

అయిదు సబ్ డివిజన్లల్లో రబీ సాగు ఇలా...

జిల్లాలో వ్యవసాయ శాఖను 12 సబ్ డివిజన్లుగా విభజించారు. ఇందులో నరసాపురం, పాలకొల్లు, భీమవరం, మార్టేరు, కొవ్వూరు సబ్‌డివిజన్లల్లో రబీ సాగు బాగా వెనుకబడి ఉందనేది అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. నరసాపురంలో 30 శాతం, భీమవరంలో 40 శాతం, మార్టేరులో 43 శాతం, కొవ్వూరు, పాలకొల్లులో 50 శాతం విస్తీర్ణంలో నాట్లు పూర్తయ్యాయి. ఆకివీడు, కొవ్వూరు సబ్‌డివిజన్ల పరిధిలో 70 శాతం వరకూ నాట్లు పడినట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి. మెట్ట ప్రాంతంలో కేఆర్‌పురం, చింతలపూడి సబ్‌డివిజన్లలో అంచనా ప్రకారం నేటికీ నాట్లు పడకపోవడం గమనార్హం.

కళకళలాడిన మావుళ్లమ్మ ఆలయం

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయం నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం భక్తులతో కళకళలాడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు క్యూలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఉప ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ మావుళ్లమ్మకు సహస్ర కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తి, ఇన్‌ఛార్జి ఈవో ఎన్ఎస్.చక్రధరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

✺ నూతన సంవత్సరం పురస్కరించుకుని నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, మావుళ్లమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కళావేదిక ఎదుట వివిధరంగులతో అమ్మవారి భారీ చిత్రాన్ని వేశారు. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన చిత్రం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



ప్రత్యేక అలంకరణలో మావుళ్లమ్మ



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న మావుళ్లమ్మ భారీ చిత్రం

శ్రామిక సంబరం.. తాకెనంట అంబరం



స్వేదం చిందించి జీవితాన్ని మలచుకునే కూలీలు.. పంట పొలాన్నే సంబరానికి వేదికగా చేసుకున్నారు. దెందులూరు మండలం పోతునూరు పొలాల్లో కూలీలు ఇలా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, దెందులూరు

ప్రమాదభరితం.. ఈ జీవన 'చక్రం'..!



నిడమర్రు మండలంలో రబీ నాట్లు వేయటానికి కూలీలు ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్నారు. ట్రాక్టర్లు, వ్యాన్లపై ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. పెదనిండ్రకొలనులో ఈ విధంగా ప్రయాణిస్తున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. – న్యూస్‌టుడే, నిడమర్రు

బాల మేధావులు..

భవిత పునాదులు

న్యూస్‌టుడే పాలకొల్లు పట్టణం, గ్రామీణ

- సమాజ హితానికి ప్రయోగాలు
- రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా

పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో జరిగిన జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో వ్యక్తిగత, బృంద విభాగాల్లో మొత్తం 12 మంది విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. జనవరి 3, 4, 5 తేదీల్లో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనలో తమ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి పొందిన విద్యార్థుల ఆలోచనలు, వారి ప్రదర్శనలపై 'న్యూస్‌టుడే' కథనం.



అందరు విద్యార్థుల్లా వారు పాఠశాలకు వెళ్లడమేకాదు తమ ఆలోచనకు పదును పెట్టారు.. నైపుణ్యానికి సానపట్టారు.. సామాజిక బాధ్యతను గుర్తెరిగి.. పరిశీలించిన సమస్యలు పరిష్కారించేందుకు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలతో ప్రాజెక్టులు రూపొందించారు. దీనికి సాంకేతిక పరిజ్ఞానం జోడించి రూపొందించిన నమూనాలతో అబ్బురపరిచారు. చిట్టిబుర్రలో వచ్చిన కొత్త ఆలోచనలతో జిల్లావైజ్ఞానిక ప్రదర్శనలో బహుమతులు అందుకున్నారు.



డీవైఈవో సూర్యనారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న జాగృతిపూజ

★ **ప్రాజెక్టు:** బహుళ ప్రయోజనకర గ్యాస్ స్టౌ
★ **విద్యార్థి:** కె. జాగృతిపూజ
★ **పాఠశాల:** జడ్పీ ఉన్నత పాఠశాల, చెరుకుమిల్లి
★ **సహకారం:** ముత్యాల వెంకటస్వామి, సైన్స్ ఉపాధ్యాయుడు
★ **రూపకల్పన:** ఈ పరికరంతో ఏకకాలంలో మూడు ప్రయోజనాలు పొందవచ్చు. గ్యాస్ స్టౌ బర్నర్‌కు కొద్దిదూరంలో చుట్టూ కాపర్ పైపు వెళ్లేలా చేసి నీటిని పంపించడం ద్వారా వేడినీరు, ఆవిరి విడుదలవుతుంది. వేడినీరు స్నానాలకు, ఆవిరి ద్వారా వంట చేసుకోవచ్చు. గ్యాస్ స్టౌపై కూడా వంట కొనసాగించొచ్చు.



ఎమ్మెల్సీ రామమోహన్ చేతుల మీదుగా బహుమతి తీసుకొంటున్న సాల్మన్‌రాజు

★ **ప్రాజెక్టు: సమస్యలు పరిష్కరించడమెలా?**
★ **విద్యార్థి: సాల్మన్‌రాజు**
★ **పాఠశాల: చినరంగనిపాలెం**
★ **రూపకల్పన:** నిత్యజీవితంలో సమస్యలు పరిష్కరించడమెలా? సహజ సంఖ్యల మొత్తాన్ని ప్రాజెక్టు పద్ధతిలో వివరించడంతో గణిత విభాగంలో ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది.

కాంతి.. ధర్మాలు

విద్యార్థి: కె.ఎ.ఎస్. భాష్యం **పాఠశాల:** తణుకు జడ్పీ పాఠశాల, తణుకు
సహకారం: జె. పరమేశ్వరరావు

పదోతరగతి విద్యార్థులకు సులభంగా కాంతికి సంబంధించిన భావనలు, ధర్మాలు అర్థమయ్యేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది. ఎక్స్‌రే షీట్లు, దర్పణాలు, బల్బు, చెక్క పెట్టె, అయస్కాంతం, నలుపురంగు చార్టు ఉపయోగించి లేజర్‌ద్వారా గీసిన కిరణ చిత్రాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసుకోవాలి. చెక్క పెట్టెలో కాంతిపుంజాన్ని ప్రసరింపచేయడం ద్వారా కాంతి ధర్మాలు, సూత్రాలు విద్యార్థులకు తేలికగా అర్థమవుతాయి.



హైడ్రాలిక్ వంతెన

ప్రాజెక్టు: హైడ్రాలిక్ బ్రిడ్జి
విద్యార్థి: కె. యశస్విని
పాఠశాల: ఉల్లంపర్రు మాంటిస్సోరీస్
సహకారం: ఎం. పురుషోత్తం
రూపకల్పన: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాల కోసం వాహనాల సంఖ్య, రవాణా అవసరాలు నిత్యం పెరగడం మినహా తగ్గే అవకాశం లేదు. భవిష్యత్తులో వాహనాల సంఖ్య పెరిగి ట్రాఫిక్ అధికమవుతుంది. దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్య, సమయం వృథా, అదనంగా పెట్రోలు వాడకం, కాలుష్యం పెరుగుతోంది. హైడ్రాలిక్ పద్ధతిలో వంతెనలు నిర్మిస్తే పెట్రోలు వాడకం తగ్గడమే కాకుండా కాలుష్యం నుంచి తప్పించుకోవచ్చు.



హైడ్రాలిక్ వంతెన పనితీరును వివరిస్తున్న విద్యార్థిని యశస్విని

దోమలపై దండయాత్ర

విద్యార్థి: సి హెచ్. వెంకటలావణ్య, తొమ్మిదో తరగతి
పాఠశాల: మద్దూరు
సహకారం: కేఎస్ఆర్ ఆంజనేయులు
రూపకల్పన: రోజురోజుకీ దోమల ఉద్ధృతి పెరగడంతో ప్రజలు రోగాలబారిన పడుతోంది. క్రిమిసంహారక మందులు వాడితే మరింతగా అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. నల్లబెల్లం, కూరగాయలు, పండ్లతొక్కలు, నీటిని 1:3:10 నిష్పత్తిలో తీసుకొని మూడునెలలు కిణ్వ ప్రక్రియ ద్వారా సంజీవిని ఎంజైమ్ తయారవుతుంది. ఇది పర్యావరణానికేకాక ఆరోగ్యానికి కూడా మంచిది. ఈ ఎంజైమ్ దోమల భరతం పడుతుంది. దీన్ని ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు.



దోమల నిర్మూలన నమూనాను ప్రదర్శిస్తున్న వెంకట లావణ్య బృందం



అలసిన కళ్లు.. నిరీక్షణతో కన్నీళ్లు

ఏ ఆధారం లేని మలి వయసులో ప్రభుత్వ పింఛనే దిక్కు. అలాంటి అలసిన కళ్లు నిరీక్షణతో అలమటిస్తున్నాయి. ఆకవీడు మండలంలో పంచాయతీ కార్యాలయాల్లో సిబ్బంది పట్టించుకోకపోవడంతో వృద్ధులు నిస్సహాయులుగా ఎదురుచూశారు. ఉదయాన్నే కార్యలయాలకు చేరుకున్న లబ్ధిదారులు గంటల తరబడి నిరీక్షించి నిరసించి తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. సిబ్బంది హడావుడిగా ఉంటే ఏ రోజు ఏ సమయంలో పంపిణీ చేస్తారో తెలియజేస్తే ఆ సమయానికే వస్తామని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని ఎంపీడీవో శ్రీనాథ్‌నాయిని దృష్టికి తీసుకెళ్లగా కొన్ని గ్రామాల్లో ఆలస్యంగా పంపిణీ ప్రారంభించినట్లు తెలిసిందన్నారు. సాంకేతిక సమస్యలూ ఉత్పన్నమయ్యాయని, సమస్య పరిష్కరించి పింఛన్ల పంపిణీని వేగవంతం చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆకివీడు గ్రామీణ



పంచ్ కొడితే.. పతకమే..!

కరాటేలో రాణిస్తున్న చాందిని

అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ

ఆడుకునే వయస్సులోనే కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది అనుమోలు చిచ్చరపిడుగు చాందిని. చింతలపూడి సిటీ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న చాందిని అయిదేళ్ల ప్రాయం నుంచే కరాటేపై ఆసక్తితో నిత్యం సాధన చేస్తోంది. చాందినికి ఉన్న ఆసక్తిని గమనించిన టి.నరసాపురం మండలానికి చెందిన కరాటే శిక్షకుడు కోటి లింగాచారి సత్తుపల్లిలోని శిక్షణా కేంద్రంలో తర్ఫీదు అందచేశారు. అతి తక్కువ కాలంలోనే చాందిని కరాటేలో ఉన్న అన్ని రకాల విద్యలను నేర్చుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. కొద్ది రోజుల కిందట హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ బుడోఖయ్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సత్తాచాటి రజత పతకం సాధించింది. ఈ పోటీలకు భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, నేపాల్, భూటాన్ దేశాల నుంచి 15మంది విద్యార్థినులు పోటీపడ్డారు. బంధువులు ఆడపిల్లలకు ఇలాంటి విద్యలు ఎందుకని వారించినా చాందినికి ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. దీంతో నిరంతరం శ్రమిస్తూ ఇప్పటికే పదుల సంఖ్యలో పతకాలు గెలుపొందింది.

పతకాల పంట...

★2014లో విజయవాడలో జరిగిన ఇంటర్ స్కూల్ కరాటే చాంఫియన్‌షిప్‌లో చాందిని బంగారు పతకం సాధించి అందరినీ అబ్బురపరిచింది. తరువాత జరిగిన ప్రతి పోటీలో ఆమె విజయ కేతనం ఎగరవేసింది.

★ 2015లో ఏలూరులో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నాలుగు రాష్ట్రాల క్రీడాకారులతో పోటీపడి బంగారు పతకం సాధించింది.


★ 2015లో తాడేపల్లిగూడెం, నిడదవోలులో జరిగిన జపాన్ షోటోఖాన్ కరాటే - డూ కాన్నీజూకు సంస్థ నిర్వహించిన ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించింది.

★ 2016-17లో కర్ణాటకలో బుడోఖయ్ మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన పోటీలలో జాతీయస్థాయిలో తరపడి రజత పతకం సాధించింది.

★ 2017లో ఆంధ్రా తెలంగాణా ఇన్విటేషన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో రెండో స్థానం సాధించింది.

కఠిన వ్యాయామం, ఆహారపు అలవాట్లు...

మధ్యతరగతి కుటుంబానికి చెందిన చాందిని నిత్యం కఠోర సాధన చేస్తోంది. నిత్యం గంట సమయం వ్యాయామాలు చేస్తూ కండపుష్టిని పెంపొందించుకుంటోంది. వ్యాయామం తరువాత ఎండు ఖర్జూరం, బాదం, పిస్తా, గుడ్లు, మాంసాహారం వంటి తక్షణ శక్తినిచ్చే పదార్థాలు తీసుకుంటోంది.



కరాటే ప్రదర్శిస్తున్న అనుమోలు చాందిని

అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో గెలుపే లక్ష్యం

2018లో జరిగే ప్రపంచ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించాలనేది నా తల్లిదండ్రులతోపాటు నా కల కూడా. ఇప్పటివరకూ ఎన్నో పతకాలు సాధించినా అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గొప్ప విషయం.
- అనుమోలు చాందిని, కరాటే క్రీడాకారిణి



అంతర్జాతీయ స్థాయిలో రజత పతకం అందుకున్న చాందిని

న్యూస్‌టుడే చింతలపూడి గ్రామీణ, టి.నరసాపురం

రంగులు.. పట్టణాలకు హంగులు



పాలకొల్లు, న్యూస్‌టుడే: స్వచ్ఛత దిశగా అడుగులేసేందుకు ప్రతీ పట్టణం ఇక సొబగులు దిద్దుకోవాల్సిందే. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో మెరుగైన ఫలితం సాధించేందుకు పురపాలికలు పరుగులు పెడుతున్నాయి. ఇందులో భాగంగా పాలకొల్లు పట్టణంలో గోడలు కళాత్మక చిత్రాలు, సుందర దృశ్యాలతో కళకళలాడుతున్నాయి. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంతంలో పురపాలక సంఘం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల గోడలు, ముఖ్య ప్రదేశాల్లో చిత్రాలను గీయించారు. ఆ ప్రాంతంలో రంగుల దృశ్యాలను 'న్యూస్‌టుడే' తన కెమెరాలో బంధించింది.

కళాత్మక చిత్రాలు







నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించాలన్నా.. పాఠ్యాంశాలపై పట్టు రావాలన్నా ఆంగ్ల భాషలో ప్రావీణ్యం అత్యవసరం.. అమ్మభాషలో రాణించడంతో పాటు ఆంగ్లంపైనా పట్టు సాధించేందుకు చిన్నారులు, యువత, పెద్దలు, మహిళలు.. ఇలా అందరూ అవిరళ కృషి చేస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ నిఘంటువులను అధ్యయనం చేస్తూ ఆంగ్లంపై పట్టు పెంచుకుంటున్నారు. దశాబ్ద కాలం క్రితం అందరూ పుస్తక రూపంలో నిఘంటువులను కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం అంతర్జాలంలో అనేక యాప్‌లు (అప్లికేషన్లు) వచ్చేశాయి. వాటిని తమ కంప్యూటర్లు, ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్లలో నిక్షిప్తం చేసుకుని భాషకు మెరుగులు దిద్దుకుంటున్నారు. ఆధునిక ప్రపంచంలో నిఘంటువు కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రస్తుత విద్యార్థి లోకం తమ ఆండ్రాయిడ్ చరవాణుల్లో అందుబాటులో ఉన్న యాప్‌ల సాయంతో ఆంగ్లంలో క్లిష్టమైన పదాలకు అర్థాలు వెతుకుతున్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగించుకునేందుకు కొందరు నిఘంటవులపై ఆధారపడుతుంటే మరికొందరు చేతిలో ఉన్న చరవాణిపై ఆధార పడుతున్నారు.

మన బంధువు.. నిఘంటువు

పెరుగుతున్న వినియోగం.. అరచేతిలోనూ లభ్యం



నిఘంటువులు

న్యూస్‌టుడే - కొవ్వూరుపట్టణం

పట్టణీకరణ పరుగులు తీస్తున్న నేటి తరుణంలో ప్రతిభా నైపుణ్యాలను పెంచుకోకపోతే రాణించడం ఆషామాషీ కాదు. చదువు, వృత్తిపరమైన నైపుణ్యాల లేమితో చిన్నపాటి ఉద్యోగాలతోనే కొందరు జీవనం కొనసాగిస్తున్నారు. యంత్ర విద్యలో ఐఐటీ, బిట్స్ వంటి విద్యాలయాల్లో అసాధారణ ప్రతిభ చూపిన వారు, ఏ డిగ్రీ, పీజీ చేసినా ఆ పాఠ్యాంశాలతో పాటు ఆంగ్లం, సాంకేతిక పరిజ్ఞానం, వాక్చాతుర్యం మెరుగ్గా ఉండే వారు మాత్రమే ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో రాణిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 40 లక్షల మంది ఉన్నారు. అందులో యువత సుమారు 12.77 లక్షల మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. డిగ్రీ, పీజీ, బీఇడీ తదితర విద్యావంతులు సుమారు 22 వేల మందికి పైగా ఉన్నారని అంచనా.

మన ప్రతిభకు గీటురాయి..



తెలుగు మాధ్యమ విద్యార్థులకు నిఘంటువు ఎంతో తోడ్పడుతోంది. ఆంగ్ల పాఠ్యాంశాలు చదువుతున్న సమయాల్లో పక్కనే నిఘంటువును ఉంచుకోవాలి. ఇందులో పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలు ఉచ్చారణ కూడా ఉంటుంది. ప్రపంచంలో అత్యున్నతమైన ఆక్స్‌ఫర్డ్ అడ్వాన్స్‌డ్ లెర్నర్స్ నిఘంటువు. దీనిలో అర్థాలు, ఉపయోగించే విధానం ఉచ్చారణ పొందుపర్చారు. ప్రతి విద్యార్థి వాడాల్సిన అతి ముఖ్యమైన పుస్తకం ఈ నిఘంటువు. **- తటవర్తి శ్రీవెంకటేశ్వరరావు, విశ్రాంత బ్యాంకు అధికారి, కొవ్వూరు**

సులభంగా సంగ్రహణ..



నిఘంటువు మనకు గురువుగా మార్గదర్శకం చేస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వులు, పోటీ పరీక్షల సమయంలో విడుదలయ్యే మార్గదర్శకాలను ఎవరి అవసరం లేకుండా వాటి అర్థాలను సులభంగా తెలుసుకోవచ్చు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ఆంగ్లంపై పట్టు అవసరం. చిన్నతనం నుంచి బీటెక్ వరకు ఇంజినీరింగ్ వరకు నిఘంటువును వాడటం ఎంతో తోడ్పడింది. కాలక్రమంగా ప్రత్యేక యాప్‌ల ద్వారా నిఘంటువు అరచేతిలోకి వచ్చింది. **- కోయ వెంకట, కొవ్వూరు**

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో 'న్యూస్‌టుడే' 100 మందితో చేపట్టిన సర్వేలో నిఘంటువుపై దృష్టి పెడుతున్న వారి వివరాలిలా ఉన్నాయి.

నిఘంటువు అంటే తెలుసా..

58	20	22
తెలుసు	అవసరం లేదు	అవసరమైతే వాడతాం


నిఘంటువును వినియోగిస్తున్నారా..

37	40	23
వినియోగిస్తున్నాం	అప్పుడప్పుడు	ఎప్పుడూ వాడం (తెలియదు)

ఏ సమయంలో వాడుతుంటారు

66	18	16
పాఠ్యాంశాలు	తెలియని పదాలు	అవసరం రాలేదు

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలివానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్


సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

యువ జోరు.. పరుగుల హోరు

ఉత్కంఠంగా సాగుతున్న ఈసీసీ క్రికెట్ పోటీలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ప్రాయోజిత ఈసీసీ-17 క్రికెట్ పోటీలు భీమవరంలో ఉత్కంఠను కలిగించేలా సాగుతున్నాయి. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం మూడు మ్యాచ్‌లు జరిగాయి. ఈ మూడు మ్యాచ్‌లు ఎంతో ఆశక్తికరంగా సాగాయి.


భీమవరంలో ఉత్సాహంగా సాగుతున్న ఈసీసీ-17 క్రికెట్ పోటీలు

35 పరుగుల తేడాతో విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు విజయం


గెలుపొందిన విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (భీమవరం) జట్టు

తొలి మ్యాచ్‌లో విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (భీమవరం) జట్టు, స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీతారామపురం) జట్ల మధ్య పోటీజరిగింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విష్ణు కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. 88 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 10 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 52 పరుగుల మాత్రమే చేసి ఓటమి పాలైంది. 35 పరుగుల తేడాతో విష్ణు కళాశాల జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో కేవీవీ సతీష్‌కుమార్ 22 బంతుల్లో మూడు ఫోర్లతో 30 పరుగులు చేశాడు.

మ్యాచ్‌ల వివరాలు

2-1-2018 (మంగళవారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరం X భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పెన్నాడ
ఉదయం 11.00 గం॥లకు: డీఎన్నార్ డిగ్రీ కాలేజ్, భీమవరం X వీఎస్‌కే డిగ్రీ కాలేజ్, భీమవరం
మధ్యాహ్నం 2 గం॥లకు: కేజీఆర్ఎల్ డిగ్రీ కాలేజ్, భీమవరం X శ్రీ వైఎన్ డిగ్రీ కాలేజ్, నరసాపురం

3-1-2018 (బుధవారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: 2వ తేదీ ఉదయం 11గంటలకు గెలిచిన జట్టు X 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గెలిచిన జట్టుతో
మధ్యాహ్నం 2 గం॥లకు: 2వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు X 3వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టుతో

7 వికెట్ల తేడాతో శ్రీ వైఎన్ డిగ్రీ కళాశాల జట్టు విజయం

మూడో మ్యాచ్‌లో కేజీఆర్ఎల్ పీజీ కళాశాల (భీమవరం) జట్టుపై శ్రీ వైఎన్ డిగ్రీ కళాశాల (నరసాపురం) జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌ను ఎంచుకున్న కేజీఆర్ఎల్ పీజీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 57 పరుగులు మాత్రమే చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీవైఎన్ కళాశాల జట్టు 7.4ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. శ్రీ వైఎన్‌జట్టుకు చెందిన పీఎల్ఎన్ స్వామి రెండు ఓవర్లు బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీసుకున్నాడు. ఒక ఓవర్‌లో 4 పరుగులు ఇచ్చి ఒక వికెట్ రెండో ఓవర్‌ను మేడిన్ చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు.


విజయం సాధించిన శ్రీ వైఎన్ డిగ్రీ కళాశాల (నరసాపురం) జట్టు

6 వికెట్ల తేడాతో బైట్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్‌లో ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (తణుకు) జట్టుపై భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (బైట్) (పెన్నాడ) జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 90 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 9.5 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బైట్ కళాశాల జట్టు మొదటి 5 ఓవర్లలో కేవలం 31 పరుగులు చేయగా చివరి 4.5ఓవర్లలో 60 పరుగులు చేసి అనూహ్యరీతిలో విజయం దిశగా దూసుకుపోయింది. ఈ జట్టులో కె.ప్రశాంత్ 21 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 29 పరుగులు, ఎం.అరవింద్ 21 బంతులలో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 27 పరుగులు చేశారు.


విజయం సాధించిన భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పెన్నాడ) జట్టు


సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఫైనల్‌కు చేరిన సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఆశ్రంలో ముగిసిన పోటీలు

దెందులూరు, న్యూస్‌టుడే: నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ 'ఈసీసీ కప్ 2017 క్రికెట్ పోటీల్లో ఆశ్రం వైద్య విద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సోమవారం రెండు జట్లపై వరుస విజయాలు సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఉదయం ఆశ్రం వైద్య విద్య కళాశాల జట్టుపై, మధ్యాహ్నం ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలుపొందింది. పది రోజులుగా జరుగుతున్న పోటీలు సోమవారంతో ముగిశాయి. జూనియర్స్ విభాగంలో సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల జట్టు ఫైనల్‌కు చేరుకుంది.

41 పరుగులు తేడాతో విజయం: ఉదయం ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు, ఆశ్రం వైద్య విద్య కళాశాల జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన సీఆర్ రెడ్డి జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 99 పరుగులు చేశారు. వివిఆర్ ప్రశాంత్ రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో 45 పరుగులు చేశాడు. ఎన్ రవికిరణ్ రెండు ఫోర్లుతో 19 పరుగులు చేశాడు. కె.నీరజ్ సందీప్ 12 పరుగులు చేశారు. ఎండీ హాపీజ్ 3 వికెట్లు తీశాడు. 100 పరుగులు లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఆశ్రం జట్టు పది ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 58 పరుగులు చేశారు. సాయివంశీ 20 పరుగులు చేశాడు. సుబ్రహ్మణ్యం 2 వికెట్లు తీశాడు. దీనితో 41 పరుగులు తేడాతో విజయం సాధించింది.

రెండో మ్యాచ్‌లో 13 పరుగులతో..: మధ్యాహ్నం జరిగిన పోటీలో ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు, సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన సీఆర్ రెడ్డి జట్టు పది ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 76 పరుగులు చేశారు. ప్రశాంత్ మూడు ఫోర్లుతో 29 పరుగులు, నీరజ్ సందీప్ 17 పరుగులు చేశారు. 77 పరుగులు లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు పది ఓవర్లలో మూడు వికెట్లు నష్టానికి 63 పరుగులు చేశారు. జెపీ నారాయణ నాలుగు ఫోర్లు, ఒక సిక్స్‌తో 35 పరుగులు, బి.మనోజ్ 16 పరుగులు చేశారు. ఎ సాయితేజ 3 వికెట్లు, బి.మనోజ్ 2 వికెట్లు తీశారు.

క్షీరారామంలో విశేష పూజలు

పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు చేశారు. తెల్లవారుజామున స్వామి వారికి విశేష అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారికి పంచహారతుల సేవ, ధూపసేవ నిర్వహించారు. కళారాధన, నివేదనలో భాగంగా అమలాపురం ఎం.శివాజి బృందంచే ఉత్తరాభిమన్యు బుర్రకథ చెప్పారు. భక్తుల ఆర్థిక సహకారంతో అన్నసమారాధన చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజి, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.


అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామివారు

సోమేశ్వరుని సన్నిధి కిటకిట

నిత్యాన్నదానం ప్రారంభం

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రమైన సోమేశ్వర జనార్దన స్వామి ఆలయం నూతన సంవత్సరం, సోమవారం కలిసి రావడంతో భక్తులతో కిటకిటలాడింది. ప్రధానార్చకులు సోంబాబు, రామకృష్ణ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 10 వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక దర్శనం, లడ్డూ ప్రసాదం విక్రయాల ద్వారా రూ.22 వేలు ఆదాయం వచ్చినట్లు ఈవో కె.కేశవకుమార్ తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆలయంలో నిత్యాన్నదాన పథకం భక్తుల సహకారంతో ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న రంగరాజు ప్రారంభించారు. కారుమూరి పెరుమాళ్లగుప్త సహకారంతో తొలి రోజు అన్నదానం చేశారు.


పుష్పాలంకరణలో సోమేశ్వరస్వామి


విశేష అలంకరణలో పార్వతీ అమ్మవారు

ఫిబ్రవరి 10న క్షీరపురి అంతర్జాతీయ లఘుచిత్ర వేడుక

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులో తలపెట్టిన క్షీరపురి అంతర్జాతీయ లఘుచలన చిత్రోత్సవాలను ఫిబ్రవరి 10న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక మావుళ్లమ్మపేటలోని సంస్థ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంపీ చేగొండి వెంకట హరరామ జోగయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. రామానాయుడు మాట్లాడుతూ ఈ వేడుకల రోజున ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా లఘు చిత్రాలను ప్రదర్శిస్తామని, అనంతరం ముగింపు సభలో కేంద్ర, రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సినీ రంగ ప్రముఖులు పాల్గొంటారన్నారు. న్యాయ నిర్ణేతలుగా సినీ పరిశ్రమకు చెందిన జనార్దన మహర్షి, రఘు, ఎల్బీ శ్రీరామ్, తణికెళ్ల భరణి, కృష్ణుడు, స్వప్న సుందరి, ఉమామహేశ్వరరావు వ్యవహరిస్తారన్నారు. సంస్థ సమన్వయకర్త డాక్టర్ కె.ఎస్.పి.ఎన్.వర్మ మాట్లాడుతూ పోటీలో పాల్గొనే లఘుచిత్రాల ప్రదర్శన 15 నిమిషాల నిడివి మించరాదని, ఎంట్రీలను ఈనెల 25లోగా స్థానిక సంస్థ కార్యాలయం, దీప్తి పాఠశాలలకు చేరాలన్నారు. పరిశీలన తర్వాత ఫిబ్రవరి 2న పోటీకి ఎంపికైన ప్రదర్శనల జాబితాను వెల్లడిస్తామన్నారు. సంస్థ ఛైర్మన్ ముత్యాల శ్రీనివాస్ ఉత్సవాల ఉద్దేశాన్ని వివరించారు. సమావేశంలో గొర్ల శ్రీనివాస్, తమ్మినీడి మురళీ, బొక్కా రమాకాంత్, చినిమిల్లి గణపతి, సోమంచి శ్రీనివాస శాస్త్రి, యాతం రమేష్, ముత్యాల శ్రీవాత్సవ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం: ఎంపీ మాగంటి బాబు


కేకు కోస్తున్న ఎంపీ మాగంటి బాబు

ఏలూరు అగ్నిమాపక కేంద్ర ప్రాంతం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఏలూరు ఎంపీ మాగంటి బాబు చెప్పారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎలాంటి లోటులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా 2019 నాటికి గ్రావిటీ ద్వారా సాగునీటిని అందించాలనే తలంపుతో ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రామ్‌జీ, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు గుత్తా చంద్రశేఖర్, పలువురు ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీలు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటీ్న: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ చాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎగ్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్మీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & గ్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్థేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO: **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు


కొమ్ముపురుగు


పురుగు కత్తిరించిన ఆకులు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేపగింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

ఎంతెంత దూరం..!

నిడదవోలు, న్యూస్‌టుడే

నిడదవోలు పట్టణం అభివృద్ధిలో బాగా వెనుక బడి ఉంది. ఈ ఎన్నికల్లో తెదేపా గెలిచి అధికారం లోకి రాబోతున్నాం. రానున్న రోజుల్లో పట్టణం లోని అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. ప్రధానంగా రైల్వేగేటు కారణంగా ప్రయాణికులు ఎన్నో ఇబ్బం దులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్వోబీ నిర్మాణంపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరించి నిర్మాణ బాధ్యతను తీసుకుంటా... 2014లో జరిగిన ఎన్ని కల ప్రచార సభలో గణేష్‌చౌక్ కూడలిలో...

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

★ ఆర్వోబీ నిర్మాణంపై అనుమతులకు కీలక సమావేశాలు
★ సన్నద్ధం అవుతున్న నాయకులు

ప్రస్తుతం నిడదవోలులో ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి ఒక అడుగు పడింది. స్టేజ్‌వన్ కింద నేల స్వభావ పరీక్షలు, డిజైన్ రూపకల్పన, ప్రతిపా దనలు సిద్ధం చేసి స్థలం అప్పగించే దిశగా పనులు చేపట్టేందుకు రూ.24 లక్షలు మంజూరయ్యాయి. దీనిలో భాగంగా ప్రస్తుతం నిడదవోలు ఆర్వోబీ నిర్మాణ ప్రతిపాదిత స్థలంలో నేల స్వభావ(మట్టి నమూనా)పరీక్షలు నిర్వహించారు. అనంతరం గత నెల 11న ఆర్వోబీ నిర్మాణానికి రూ.201 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైల్వేశాఖ నుంచి సాంకేతిక, ఆర్థిక అను మతులు రావలసిన ఉంది. ఈ కలలు సాకారం కానున్న వేళ ఆర్వోబీ వ్యయం గతం కన్నా ఐదారు రెట్లు పెరగడంతో ఉన్నతాధికారుల వద్దకు ఈ దస్త్రం చేరింది. దీనిపై అనుమతులు వెంటనే ఇవ్వా లని కోరుతూ గతనెల 28న దిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి పీయూష్‌గోయ ల్‌ను రాజమహేంద్ర వరం ఎంపీ మాగంటి మురళీమోహన్, నిడద వోలు ఎమ్మెల్యే బూరు గుపల్లి శేషారావులు కలిసి కోరారు. సాంకేతిక, ఆర్థిక అనుమతులు మంజూ రుపై అంచనా వ్యయం బాగా పెరగడంతో రైల్వేశాఖ మీనమే షాలు లెక్కిస్తుంది.

కీలక సమావేశాలు..

ఈ నెల 2, 3, 4 తేదీల్లో దిల్లీలో రైల్వేబోర్డు కీలక సమావేశాలను దిల్లీలో నిర్వహించనుంది. దీనిలో భాగంగా ఈనెల 2న ముందుగా రైల్వే అధి కారులతో... 3, 4తేదీల్లో ఎంపీ, ఎమ్మెల్యేలతో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. నిత్యం ప్రయా ణికులు పడుతున్న ఇబ్బందులను వీరిద్దరు రైల్వే బోర్డు దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నంలో ఉన్నారు.

నిడదవోలు రైల్వేగేటు మీదుగా నిత్యం సుమారు 150 రైళ్లు నడుస్తు న్నాయి. ఈ పరిస్థితుల్లో అంచనా వ్యయం పెరిగినా ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకుని రైల్వేశాఖ అనుమతులు ఇవ్వవల సిందే.



ఇటీవల కేంద్ర రైల్వేమంత్రిని కలిసిన ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే శేషారావులు



నిడదవోలు వద్ద రైల్వేగేటు ఒక పక్క రైలు... మరో వైపు నిలిచిన ట్రాఫిక్...



నిడదవోలు రైల్వేగేటు వద్ద నిలిచిన ట్రాఫిక్... ఇక్కడ నిత్యం ఇదే పరిస్థితి

వీటికి తోడు ప్రస్తుతం బ్రాంచిలై న్‌ను డబుల్‌లైన్‌గా విస్తరిస్తు న్నారు. ఈ పనులు చురుకుగా సాగు తున్నాయి. భవిష్యత్తులో విజయవాడ-విశాఖపట్టణంల మధ్య మరో లైను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది. దీంతో మరిన్ని రైళ్లు పెరిగే అవ కాశం ఉంది. అన్నిసార్లు రైల్వే గేటు వేయక తప్పని పరిస్థితి. అంటే ఇక గేటు ఎత్తే పరిస్థితి ఉండదు. ఏలూరు. తాడేపల్లిగూడెం మీదుగా వచ్చేవారంతా రాజమహేంద్రవరం, విశాఖ పట్టణం వెళ్లేందుకు ఇదే దగ్గరి దారి కావడంతో ఈ మార్గాన్నే ఎంచుకుంటారు. రోజుకు 24 గంటల్లో 8 నుంచి 9 గంటల పాటు గేటు వేసే ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్వోబీ నిర్మాణానికి అనేక సార్లు ప్రతిపాదనలు పంపించారు. ప్రతిపాదనల అంచనాలు కూడా క్రమంగా పెరిగి పోతున్నాయి. గతంలో రూ.134 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. స్టేజ్‌వన్ కింద రూ.24 లక్షలు విడుదల చేశారు. ఆ నిధులతో శాయిల్ శాంపిల్స్. డిజైన్, ప్రతిపాదనలు తయారు చేయడం వంటి పనులు పూర్తి చేశారు. ఆర్వోబీ నిర్మాణానికి రూ.201 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సాధన సమితి ఏర్పాటు చేసే ప్రతిపాదన

ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి చివరి దశకు చేరుకున్నాయి. అటువంటి పరిస్థితుల్లో సాంకేతిక, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాల్సి ఉంది. ఆర్వోబీ సాధన సమితిని ఏర్పాటు చేసే ప్రతిపా దన దిశగా పలువురు ముందుకు వస్తున్నారు.

నిత్యం ఇబ్బందులే...



నిడదవోలు రైల్వేగేటు వద్ద ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్వోబీ నిర్మాణం చేపట్టాలనేది ఈ రెండు జిల్లాల ప్రజల చిరకాల వాంఛ. చివరకు ఇటీవల మంజూరు చేశారు. దీనికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక అనుమతులు రైల్వేశాఖ తక్షణమే మంజూరు చేయాలి. **-జీవీఎన్ కృష్ణారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు**

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

పులిరాముడుగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం పులిరాముడుగూడెం శివారు ద్విచక్ర వాహనం ఢీకొని అదే గ్రామానికి చెందిన కుంజం బుచ్చిరాజు (45) సోమవారం మృతి చెందారు. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. బుచ్చిరాజు ద్విచక్ర వాహనంపై కన్నాపురం వైపు నుంచి స్వగ్రామానికి వస్తున్నాడు. గ్రామం శివారు వద్ద ఆగి చరవాణి మాట్లాడుతుం డగా అతని ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తలకు బల మైన గాయమైంది. క్షతగాత్రుడికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించి ఉన్నత వైద్యానికి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య సుబ్బలక్ష్మి ఉన్నారు. ఇద్దరు పిల్లలు కొంతకాలం క్రితం అనారోగ్యంతో చనిపోయారని తెలి పారు. ఆసుపత్రి, స్థానికుల నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో గడపాలి

మంత్రి పితాని సత్యనారాయణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి పితాని

కొమ్ముచిక్కాల(పోడూరు), ఆచంట, న్యూస్‌టుడే: ప్రజలంతా ఐక్యమత్యంతో సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఉపాధి, కార్మిక కల్పన శాఖమంత్రి పితాని సత్యనారాయణ ఆకాంక్షించారు. పోడూరు మండలంలోని కొమ్ముచిక్కా లలో మంత్రి పితాని స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, నాయ కులు, ప్రజలు ఆయనను కలిసి పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పితాని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్ని వర్గాలు, వృత్తులవారు, వ్యాపారులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గడిచిన కాలంలో ప్రజాసమస్యలు పరిష్కరించామని, మిగిలిన హామీలను నెర వేరుస్తామని చెప్పారు. జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి-మా ఊరు కార్య క్రమం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. ఆచంట మండల తెదేపా అధ్యక్షుడు కేతా మీరయ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండరును పితాని సత్యనారాయ ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు, ఎంపీడీవో ఎం.కె.ప్రసన్న, తహశీల్దార్ కె.శ్రీరమణి, మండల వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాల్లో అపశ్రుతి

★ మోటారుసైకిల్‌పై నలుగురు యువకుల ప్రయాణం
★ అతి వేగంతో అదుపు తప్పి కింద పడిన వాహనం
★ ఒక యువకుడి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



ఉన్నమట్ల పవన్‌కుమార్ మృతదేహం

పోతవరం, సుభద్రపాలెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సంబరాల్లో అపశ్రుతి చోటుచేసు కుంది. అతివేగం.. నిబంధనల అతిక్రమణ.. వెరసి ఒక యువకుడు మృత్యువాత పడగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల ఆనందంలో నలుగురు యువకులు బైక్‌పై అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి ప్రమాదానికి గురైన ఘటన నల్లజర్ల మండలం పోత వరం శివారు చక్కెర కర్మాగారం సమీపంలో చోటు చేసుకుంది. సుభద్రపాలేనికి చెందిన ఉన్నమట్ల పవన్ కుమార్ (18) అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతిచెందగా మరో ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. నూతన సంవత్సర వేళ ఆ కుటుంబంలో అంతులేని విషాదం నిండింది. నల్లజర్ల మండలం సుభద్రపాలేనికి చెందిన ఉన్నమట్ల వెంకట నాగేశ్వరరావు, నరసమ్మ దంపతులకు ఉన్నమట్ల పవన్ కుమార్ అనే కుమారుడు, సౌజన్య, దుర్గ అనే కుమార్తెలు ఉన్నారు. చిన్నవాడైన పవన్‌కుమార్ కొయ్యలగూడెంలో ఒక ప్లైవుడ్ దుకాణంలో గుమ స్తాగా పనిచేస్తున్నాడు. సుభద్రపాలేనికి చెందిన స్నేహితులు సునీల్, సుబ్రహ్మణ్యం, చందులను తన మోటారుసైకిల్‌పై ఎక్కించుకొని కొయ్యలగూడెం వెళ్లి తిరిగి వస్తుండగా చక్కెర కర్మాగారం సమీపంలో అది అదుపు తప్పి పడిపోయింది. పవన్‌కుమార్ ఘటన స్థలంలోనే మృతిచెందగా, మిగిలిన ముగ్గురు స్నేహి తులు తాడేపల్లిగూడెంలోని మథర్ వన్నిని ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. నల్లజర్ల ఎస్సై వి. చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు.

నలుగురు ఉన్నారని పోలీసులు ఆపారు

ఒకే బైక్‌పై నలుగురు అతి వేగంగా ప్రయాణిస్తుం డటంతో కొయ్యలగూడెంలో పోలీసులు ఆపారని.. తెలిసిన వాళ్లు పోలీసులకు నచ్చజెప్పి తీసుకొచ్చారని బంధువులు చెబుతున్నారు. ఇంటికి వచ్చి మళ్లీ బైక్‌పై కొయ్యల గూడెం వెళ్లారని, తిరిగి వస్తూ ప్రమాదానికి గురయ్యారని తల్లిదండ్రులు వెంకటనాగేశ్వరరావు, నర సమ్మ దంపతులు వాపోతున్నారు.

అతివేగమే ప్రాణాలు తీసింది..

ఆదివారం సాయంత్రం నుంచే నలుగురు స్నేహి తులు ఒకే వాహనంపై సుభద్రపాలెం, పోతవరంలలో అతి వేగంగా తిరిగారని ప్రత్యక్ష సాక్షులు చెబుతు న్నారు. ఎంత మంది హెచ్చరించినా వారి ఆలోచనలో మార్పు రాలేదని.. అదే ప్రమాదానికి దారితీసిందని అంటున్నారు.

ఆ కుటుంబానికి అతనే ఆధారం

ఉన్నమట్ల వెంకట నాగేశ్వరరావు, నరసమ్మలు కూలి పనులు చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పెంచారు. చేతికి అంది వచ్చిన పవన్‌కుమార్ కొయ్య లగూడెంలో ప్లైవుడ్ దుకాణంలో పనిచేస్తూ కుటుంబా నికి చేదోడువాదోడుగా ఉండేవాడు. ఈనేపథ్యంలో తమకిక దిక్కెవరని ఆ దంపతులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

వివాహిత యువతి అనుమానాస్పద మృతి

పెళ్లై నెలలు గడవక ముందే దుర్ఘటన

చింతలపూడి,న్యూస్‌టుడే: వివాహం జరిగి పట్టుమని ఆరు మాసాలు గడవక ముందే ఆమెకు నూరేళ్లు నిండాయి. ఇంట్లో పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నూతన సంవత్సరం వేల సోమ వారం ఈ దుర్ఘటన చింత లపూడి ఘంటావారివీ ధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... బాణావతు కైలాశ్, ఇతని భార్య వర్ష తెలంగాణా రాష్ట్రం కామా రెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామానికి చెందినవారు. కైలాశ్ టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలోని సిండికేట్ బ్యాంకులో క్షేత్రాధికారిగా పనిచేస్తూ చింతలపూడిలో నివాసం ఉంటు న్నారు. వర్షతో ఇతనికి 2017 మే 19న వివాహం జరిగింది. ఉదయాన్నే వర్ష(21) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె భర్త చెబుతున్నాడు. భర్త కైలాశ్‌ను విలేకరులు ప్రశ్నించగా తామిద్దరం ప్రేమించి పెళ్లి చేసుకున్నట్లు చెప్పాడు. వర్ష తన మేనమామ కూతురని తెలిపాడు. ఉదయం తాను లేవగానే ఆమె తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిందని, కాసేపటికి తాను బజారుకు వెళ్లానని చెప్పాడు. తాను తిరిగి వచ్చేసరికి తన భార్య పంకాకు ఉరి వేసుకుని ఉందన్నాడు. ఆ వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపాడు. ఎస్సై మాట్లాడుతూ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. వర్ష తల్లిదండ్రులు మార్గమధ్యలో ఉన్నారని వారు వస్తే కాని పూర్తి వివరాలు తెలియవని చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్షకు తరలించి నట్లు ఆయన వెల్లడించారు.



మృతిచెందిన గృహిణి

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer: K. Srinivasa Rao Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్
శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు. తద్వారా కీర్తిప్రతిష్టలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతరదృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	



గుట్టుగా...

☛ పేరంపేట కొండగుట్టపై యథేచ్ఛగా తవ్వకాలు

☛ పగలు తవ్వకం.. రాత్రిళ్లు రవాణా

గుట్టలు తవ్వేస్తున్నారు..!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:

ప్రకృతి ప్రసాదించిన సంపదను పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా అధికారులు మాత్రం ఈ అంశాన్ని గాలికి వదిలేస్తున్నారు. ఫలితంగా ఆక్రమ మట్టి తవ్వకాలతో కొండలు తరిగిపోతున్నాయి. జంగారెడ్డిగూడెం మండలంలోని పేరంపేట రహదారి బాట గంగానమ్మ ఆలయం సమీపంలోని కొండ ప్రాంతంలో గత కొద్ది రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా కొండగట్టు భూముల్లో కొంత మంది మట్టి తవ్వకాలు చేస్తున్నారు. దీంతో కొండలు తరిగిపోయి పచ్చదనం కనుమరుగవుతుంది. ఇటీవల కాలంలో పట్టణం సమీపంలో కొందరు స్థిరాస్థి వ్యాపారాలు వెంచర్ల కోసం భూములను చదును చేసే క్రమంలో కొండ గుట్టలను కొల్లగొడుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు కళ్లుగప్పి యంత్రాల సాయంతో కొండలు తొలిచి మట్టిని తరలిస్తున్నారు. గత 15 రోజులుగా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు జరుగుతుండటంతో అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో తవ్వకాలు జరుగుతున్న ప్రదేశంలో అధికారులు తమ సిబ్బందితో దాడులు చేసి తవ్వకాలను నిలుపుదల చేసి హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఆ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అధికారుల హెచ్చరికలతో కొద్ది రోజులు తాత్కాలికంగా మట్టి తవ్వకాలు నిలిపివేసిన సెలవు దినాలు, రాత్రి సమయాల్లో ఈ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మట్టి తవ్వకాలపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన చేయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.



తవ్విన మట్టిని డంపింగ్ చేసిన ప్రదేశం

మట్టి రవాణాతో కాలుష్యం..

రాత్రి సమయంలో నిత్యం 20 నుంచి 30 ట్రాక్టర్ల వరకూ తెల్లవార్లు మట్టిని తరలిస్తుడడంతో శబ్ద కాలుష్యంతో ప్రజలు విసిగి పోతున్నారు. వీటికి తోడు ఇసుక రాత్రిళ్లు అధికంగా రవాణా జరుగుతుంది. దీని కారణంగా రహదారులలో ప్రయాణించే వాహనచోదకులు, ప్రజలు కాలుష్యం సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సమయంలో ట్రాక్టర్లలోని మట్టి, రాళ్లు రహదారులపై పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాక్టర్ల రాకపోకలతో దుమ్మూ, దూళి లేస్తూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని మట్టి తవ్వకాలను అరికట్టపోతే కొండలు తరిగిపోతాయని, పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు చెబుతున్నారు.



మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్

యంత్రాలతో తవ్వకాలు..

పట్టణానికి మారుమూల ప్రాంతం కావడంతో మట్టి తవ్వకాలు జరిగే ప్రదేశానికి ఎవరు చేరుకునే అవకాశం లేదు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యక్తులు పగలంతా యంత్రాల సాయంతో మట్టి తవ్వకాలు జరిపి ఆ మట్టిని పేరంపేట ప్రధాన రహదారి సమీప ప్రాంతంలో పోస్తున్నారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో పట్టణం మీదుగా వివిధ ప్రాంతాలకు ఈ మట్టిని ట్రాక్టర్ల సాయంతో తరలిస్తున్నారు. పగటి పూట ఏ విధమైన మట్టి రవాణా జరగక పోవడంతో అధికారులకు పెద్దగా ఈ అంశంపై దృష్టి పెట్టడం లేదు. పైగా మట్టి రవాణా చేస్తున్న రహదారిలో వాహన చక్రాల ఆనవాళ్లు లేకుండా రహదారిపై ట్యాంకర్ల సాయంతో నీటిని చల్లుతున్నారు. ప్రధాన రహదారికి సుమారు కి.మీ. పైగా తవ్వకాలు జరిగే ప్రదేశం ఉండడంతో పాటు మార్గమంతా గోతుల మయం కావడంతో అధికారులు లోపలి వరకూ వెళ్లలేకపోతున్నారు.

పేదల భూములను అడ్డుపెట్టుకుని...

బాట గంగానమ్మ ఆలయం సమీపంలోని కొండ గట్టు భూములను గతంలో ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పేదలకు సాగు నిమిత్తం ప్రభుత్వం అందించింది. దీంతో కొందరు వ్యక్తులు పేదలను అడ్డు పెట్టుకుని కోట్లు విలువ చేసే మట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారు. గతంలో ఈ ప్రదేశంలో మట్టి తవ్వకాలు జరిపిన క్రమంలో రెవెన్యూ అధికారులు పలు ట్రాక్టర్లు, టిప్పర్లు, జేసీబీ వాహనాలను సీజ్ చేసిన సంఘటనలు ఉన్నాయి. అయినా ఈ మట్టి తవ్వకాలకు మాత్రం అడ్డుకట్ట పడడం లేదు. అర్ధ రాత్రి సమయంలో భారీ యంత్రాలను ఉపయోగిస్తూ ట్రాక్టర్ల సాయంతో రియల్ ఎస్టేట్ భూముల్లోకి తరలిస్తున్నారు. ఈ తతంగం వెనుక వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఉండడంతో వారి ఒత్తిళ్ల కారణంగా అధికారులు ఏమి చేయలేని దుస్థితి నెలకొంది. ఎవరైనా అడిగితే భూమి చదును చేసేందుకు ఈ తవ్వకాలు జరుపుతున్నామని సదరు భూములు పొందిన పేదలచే చెప్పిస్తున్నారు. వాస్తవానికి కొండగట్టు భూములను తవ్వాలంటే ముందుగా రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తప్పని సరిగా పొందాలి. ఇక్కడ ఏ విధమైన అనుమతులు లేకుండా వేలాది ట్రాక్టర్ల మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.



మట్టి తవ్వకాలతో హరించుకుపోతున్న పచ్చదనం



రాత్రి సమయంలో తవ్వకాలకు వెళ్తున్న యంత్రం

అనుమతులు తప్పని సరి

మట్టి తవ్వకాలకు తప్పని సరిగా అనుమతులు ఉండాలి. గతంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసి అధికారులను పంపి తవ్వకాలు నిలిపివేశాం. తవ్వకాల వల్ల చోటుచేసుకొనే పరిణామాలను వివరించా. అప్పటి నుంచి మట్టి తవ్వకాలు ఆగిపోయాయి. ఈ తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఏర్పాటు చేశాం. రాత్రి సమయంలో తవ్వకాలు జరుగుతున్న విషయం మా దృష్టికి రాలేదు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే కఠినంగా వ్యవహరించడంతోపాటు వాహనాలు సీజ్ చేస్తాం.

- జి.వి.వి.సత్యనారాయణ, తహశీల్దార్, జంగారెడ్డిగూడెం.

అంకితభావంతో పనిచేయాలి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. రెవెన్యూ సేవల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందినిని కలెక్టర్ భాస్కర్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేయడంలో రెవెన్యూ ఉద్యోగులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు తగిన కృషిచేయాలన్నారు. సంఘం నాయకులు కె.రమేష్‌కుమార్, ఎ.ప్రమోద్‌కుమార్, ఆర్.వెంకటరాజేష్, జి.విజయకుమార్, ఎం.రామప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పలువురి శుభాకాంక్షలు

కలెక్టర్ భాస్కర్‌కు పలువురు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. పుష్పగుచ్ఛాలు, పండ్లు వంటివి తీసుకురావద్దని కలెక్టర్ భాస్కర్ ముందుగానే ప్రకటించడంతో అధికారులు వివిధరకాల పుస్తకాలను ఆయనకు అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి పూలమొక్కను భాస్కర్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులతో పాటు పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌బీఐ ఏజీఎం రఘురాముడు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర దైనందినిని అందజేశారు.



రెవెన్యూ సేవల సంఘం దైనందినిని విడుదల చేస్తున్న కలెక్టర్ భాస్కర్

☛ సంయుక్త కలెక్టర్ పి.కోటేశ్వరరావును సమాచార శాఖ ఏడీ భాస్కరనరసింహం తదితరులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర వివరాలను ప్రజలకు తెలియజేయాలని జేసీ వారికి సూచించారు.

కుటుంబాల ఆర్థిక ప్రగతికి ప్రణాళిక

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో కుటుంబాల ఆర్థిక ప్రగతికి అధికారులు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సాధికార సర్వే ఆధారంగా వివరాలు తెలుసుకొని ప్రతి కుటుంబం నెలకు కనీసం రూ.10 వేల చొప్పున ఆదాయాన్ని ఆర్జించేలా తగిన వనరులను సమకూర్చాలన్నారు. ప్రభుత్వపరంగా ఏ పథకం అందజేస్తే ఆ కుటుంబం ఆర్థిక ప్రగతి సాధిస్తుందో తెలుసుకుని దానికి తగ్గట్టుగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిపొందిన వారి వివరాలను తనకు అందజేయాలన్నారు. ఈనెల 2 నుంచి నిర్వహించే జన్మభూమి గ్రామసభల్లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

'మీకోసం'లో తగ్గిన అర్జీదారుల సంఖ్య

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంపై నూతన సంవత్సర ప్రభావం పడింది. ప్రతి సోమవారం వందల సంఖ్యలో ఈ కార్యక్రమానికి జనం వచ్చి వినతులను సమర్పిస్తుండగా ఈ వారం అతికొద్దిమంది మాత్రమే వచ్చారు, అర్జీలను అధికారులు అందజేశారు. కలెక్టర్ భాస్కర్, సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావు, జేసీ-2 షరీఫ్, డీఆర్వో హైమావతి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

☛ భీమడోలు మండలం లక్ష్మీపురానికి చెందిన బి.శివ వినతిపత్రం ఇస్తూ తమ గ్రామంలో డింపింగ్ యార్డు, వర్మీకంపోస్టు షెడ్లను నిర్మిస్తున్నారని.. వీటి వల్ల ప్రజలు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే ఆ పనులను నిలుపుదలచేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణ నెలకొనాలంటే డంపింగ్ యార్డు ఉండి తీరాల్సిందేనని స్పష్టం చేశారు.

☛ అత్తిలి మండలం కొమ్మర గ్రామానికి చెందిన ఎం.వెంకటకరామకృష్ణ వినతిపత్రం అందజేస్తూ తమ గ్రామంలో నివాస గృహాలకు అతి సమీపంలో చేపల చెరువులున్నాయని.. వాటిలో చేపలకు బదులుగా రొయ్యలను సాగుచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఆ చెరువులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

☛ ద్వారకా తిరుమల మండలం చిట్యాలకు చెందిన ఎం.సత్యనారాయణ తదితరులు వినతిపత్రం ఇస్తూ తమ గ్రామంలో సాగునీటి చెరువును పంట పొలాలుగా మార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పరిశీలన చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.



ఎస్పీ రవిప్రకాష్‌ను గజమాలతో సత్కరిస్తున్న పోలీసు అధికారులు

సమష్టి కృషితో నేరాల నియంత్రణ: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సమష్టి కృషితో నేరాలను అరికట్టి ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్పీ ఎం. రవిప్రకాష్ అన్నారు. పలువురు పోలీసు అధికారులు సోమవారం ఎస్పీని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి పెండింగ్ కేసులను పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ మహేష్‌కుమార్, ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ వాసన్, ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ భాస్కరరావు, పోలీసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆచంట

✷ నేడు అమావాస్య వచ్చిందని బాధపడేకంటే రేపు పున్నమి వస్తుందని సంతోష పడటమే జీవితం
- లాల్ బహుదూర్‌శాస్త్రి

'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాల్లో స్వల్ప మార్పులు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలంలో జరిగే జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేసినట్లు ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. పెదమల్లం, కొడమంచిలి, కోడేరు, పెనుమంచిలి గ్రామాల్లో ఈ నెల 4న జరగాల్సిన గ్రామసభలు 3వ తేదీన జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906



వినీత, పెనుగొండ

వర్తమాన వీరులు.. కరాటేలో ధీరులు..!

గెలుపు లక్ష్యంగా శిక్షణలో విద్యార్థులు

పోడూరు, న్యూస్‌టుడే: సాధించాలన్న తపన.. విజయతీరాలకు చేరాలన్న ఆకాంక్ష.. . కఠోర శ్రమ.. అంతకు మించిన ఆత్మవిశ్వాసం.. గురువు సహకారంతోపాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైతే ఏ రంగంలోనైనా అద్భుతాలు సాధించవచ్చు. తమలోని నైపుణ్యాలు వెలికితీయవచ్చు. ఎంతో కఠినమైన యుద్ధ విద్యను ఎంచుకుని జాతీయస్థాయిలో రాణిస్తున్నారు పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన విద్యార్థులు. ప్రతి టోర్నమెంట్‌లోనూ ప్రతిభ కనబరుస్తూ స్వర్ణ, వెండి, కాంస్య పథకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పసిడి పతకాలు సాధించారు.


సాధించిన పథకాలు చూపుతున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కరాటే అంటే ప్రాణం..



జిల్లా కేంద్రం ఏలూరులో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించా. గత ఏడాది రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇప్పటికే రెండుసార్లు స్వర్ణ, రెండుసార్లు వెండి, జాతీయ స్థాయిలో రెండుసార్లు స్వర్ణ పతకం సొంతం చేసుకున్నాను. కరాటే అంటే నాకు ప్రాణం. అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి కృషి చేస్తున్నాను. **- ఎన్.ఆర్.ఎస్.సుబ్రహ్మణ్యం, విద్యార్థి.**


కొలువు సాధిస్తా..



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా కోరిక. విద్యలోనూ మంచి ఫలితాలను సాధిస్తున్నాను. ఆసక్తితో శిక్షణ పొందుతూ పోటీల్లో విజేతగా నిలిచి పతకాలను సాధిస్తున్నాను. దీంతో క్రీడల కోటాలో ఉద్యోగం సాధిస్తానన్న నమ్మకం ఏర్పడింది. ఏలూరులో జరిగిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించా.

- కె.గోపాల్, విద్యార్థి.

బ్లాక్‌బెల్ట్ లక్ష్యం



బ్లాక్‌బెల్ట్ సాధించాలన్నది నాకోరిక. గురువులు చెప్పిన విధంగా చేస్తూ శిక్షణకు తగినట్లు మెలకువలు నేర్చుకుని రాణిస్తున్నాను. దీంతో నాపై నాకు నమ్మకం పెరిగి బ్లాక్‌బెల్ట్ సాధించే వరకు శ్రమిస్తా. ఇందుకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంది. రాష్ట్రస్థాయిలో స్వర్ణ, జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించాను.

- వివిఎస్.చందన, విద్యార్థిని.

మనో ధైర్యానికి...



మానసిక ధైర్యం శారీరక దారుఢ్యం పెంపొందడానికి కరాటే దోహదపడుతుంది. జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణించడానికి వీలుకలుగుతుంది. ఏలూరులో జరిగిన జాతీయస్థాయి పోటీలలో రెండు వెండి, ఒక కాంస్య, రాష్ట్రస్థాయిలో రెండుసార్లు స్వర్ణ, రెండుసార్లు వెండి పతకాలను గెలుచుకున్నా.

- ఎం.రాజవంశీ విద్యార్థి.

ఆడపిల్లలకు అవసరం..



ప్రమాదాలు, ఒత్తిడి, దాడులు, అత్యవసర పరిస్థితుల్లో కరాటే సాయంగా నిలుస్తుందని నమ్ముతున్నా. నేటి సమాజంలో ఆడవారికి ఎంతో కొంత మానసిక ధైర్యం అవసరం. ఇందుకు కరాటే తోడ్పడుతుంది. ఏలూరులో జాతీయ స్థాయిలో రెండుసార్లు స్వర్ణ పతకం, వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించాను. **-ఎన్ వైష్ణవి, విద్యార్థిని.**

ఆత్మరక్షణకు..



కరాటే మనిషి ఎదుగుదలకు, శరీర దారుఢ్యానికి ఉపయోగపడుతుంది. అత్యసర పరిస్థితుల్లో కరాటే ఆత్మరక్షణగా సహాయపడుతుంది. అందుకే నేను ఇష్టంగా భావించి కరాటే శ్రద్ధతో నేర్చుకుంటున్నాను. పథకాలను సాధిస్తున్నాను. ఏలూరులో జాతీయస్థాయి పోటీలలో కాంస్యం సాధించాను.

- బదిరీనాథ్, విద్యార్థి.

సైనిక ఉద్యోగినవుతా..



చదువుతోపాటు ఏదో క్రీడలో ప్రతిభ ఉండాలని తాతయ్య చెబుతుంటారు. ఆయన అనుభవాలను ఎన్నో తెలియజేస్తారు. దీంతో దేశసేవ చేయాలన్నది నా కోరిక. అందుకే చిన్నతనం నుంచి మార్షల్ ఆర్ట్స్‌లో తర్ఫీదు పొందుతున్నాను. శరీరాన్ని దృఢంగా చేసుకుని కరాటే పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నా. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని కటాస్ విభాగంలో స్వర్ణపతకం సాధించా. సైనికాధికారిగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా.

- కెఎస్ఎస్.పవన్, విద్యార్థి.

క్రీడల కోటాలో అవకాశాలు..



కరాటేలో శిక్షణ పొంది ప్రతిభ కనబరిచిన వారికి క్రీడా కోటాలో అవకాశాలు ఉన్నాయి. విద్యార్థులు ఇందులో ఆసక్తి కనబరుస్తున్నారు. కరాటేకు ఏసియన్ గేమ్స్‌లో స్థానం లభించి ప్రభుత్వ గుర్తింపు పొందింది. క్రీడలో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. కరాటే శ్రద్ధాసక్తితో చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది.

- లక్ష్మీనారాయణ, శిక్షణ ఉపాధ్యాయుడు.

ఎన్నో లాభాలు...



కరాటే నేర్చుకోవడం వల్ల ఎన్నెన్నో లాభాలు ఉన్నాయి. ఆత్మ రక్షణ, ఆత్మవిశ్వాసం, మనో బలం, చదువుపై ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, ప్రశాంతత, ఆలోచనాశక్తి, పట్టుసాధించి పెంపొందించుకోవడానికి కరాటే దోహద పడుతుందని చెప్పవచ్చు. ప్రస్తుతం అందరూ మానసిక ఒత్తిడికి గురవుతున్న విషయం వాస్తవం. ఈ సమస్యను అదిగమించవచ్చు.

- స్వామి, శిక్షణ ఉపాధ్యాయుడు

నేడు చంద్రన్న వైద్య సేవలు అందే ప్రాంతాలు

తూర్పుపాలెం, ఆనందరావుపేట(పోడూరు), న్యూస్‌టుడే: ఆచంట సీహెచ్‌సీ పరిధిలో మంగళవారం చంద్రన్న వైద్య(104) సేవలు అందించనున్నట్లు 104 వైద్యాధికారి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం తూర్పుపాలెం, మధ్యాహ్నం ఆనందరావుపేట ప్రాంతాల్లో వైద్య సేవలు అందించనున్నట్లు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఇరు గ్రామల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

మినుము మొక్కలతో శుభాకాంక్షలు

రామన్నపాలెం(పెనుగొండ),న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి స్వాగత శుభాకాంక్షలు ఇళ్ల ముందు రంగవల్లులకే పరిమితం కాకుండా పంట పొలంలో సైతం ఆకట్టుకుంది. రామన్నపాలెం ఎర్రంశెట్టివారిపాలెంలో ఎర్రంశెట్టి రాంబాబు పొలంలో మినుము మొక్కలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకటం అందరినీ ఆకర్షించింది.

దివ్యకు రాష్ట్ర స్థాయి బహుమతి

మాముడూరు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: మాముడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పెచ్చెట్టి దివ్య వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో బహుమతిని సాధించింది. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో దివ్య ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అవకాశం పొందింది. విజయవాడలో ఇదే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతిని సాధించింది. ఈ మేరకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖామంత్రి పత్తిపాటి పుల్లారావు, పౌర సరఫరాల శాఖ రాష్ట్ర కమిషనర్ బి.రాజశేఖర్ చేతుల మీదుగా దివ్య ప్రశంసాపత్రం, రూ. ఎనిమిది వేలు నగదును అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, స్థానిక నేతలు అభినందించారు.


మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, నగదు అందుకుంటున్న దివ్య

చీరల వేలం ఆదాయం రూ. 21,080

పెనుగొండ,న్యూస్‌టుడే: సుప్రసిద్ధ నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలు, తదితరాలకు ఆదివారం వేలం నిర్వహించగా రూ. 21,080 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన్‌శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఆవరణలో పొడూరి దేవస్థానం ఈవో గబ్బుల రామపెద్దింట్లరావు పర్యవేక్షణలో వేలంపాటలో స్థానికులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు, వాసవీ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారని తెలిపారు.



పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	10
శ్రీనివాస డిజిటల్	ఇ ఈ
రంజని	అమ్మో మగాళ్లు

ఆచంట

ఆశయాలు, లక్ష్యాలు తరచూ మార్చుకునేవారు చివరికి ఏమీ సాధించలేరు.

స్వచ్ఛందంగా తూడు తొలగించిన రైతులు

పాలమూరు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: పాలమూరు డ్రెయిన్‌లో పేరుకుపోయిన తూడు, ఇతర చెత్తను బాడవ ప్రాంత రైతులు స్వచ్ఛందంగా సోమవారం తొలగించారు. ఈ డ్రెయిన్ పరివాహక ప్రాంతమైన బాడవ పంట పొలాలు ముంపులో ఉండటంతో నాట్లు వేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో రైతులే తూడు, చెత్త తొలగించారు.


సేంద్రియ సాగు.. ఆరోగ్యానికి మేలు..!

కార్యాలయంలోనే ఆకు, కాయగూరల సాగు

ఆచంట, న్యూస్‌టుడే: పీల్చే గాలితోపాటు తినే ఆహారం సైతం కల్తీమయంగా మారుతున్న తరుణంలో సేంద్రియ సాగు ఆరోగ్యానికి మేలు అంటూ రైతులను మేల్కొలిపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆచంట వ్యవసాయాధికారి కె.సంజాయ్‌కుమార్. కార్యాలయంలోనే రకరకాల ఆకు, కూరగాయలు, పండ్లను సాగుచేస్తూ రైతులకు పరిచయం చేస్తూ వారిలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఎటువంటి ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా పూర్తి సేంద్రియ పద్ధతిలో సాగు సాగిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి పలు రకాల ఆకు, కాయగూరలు, పండ్లను తీసుకొచ్చి దిగ్విజయంగా పెంచుతూ కార్యాలయానికి వచ్చే రైతులను ప్రోత్సహిస్తున్నారు.


బీట్‌రూట్


తెల్ల ముల్లంగి


బచ్చలకూర

కార్యాలయం ఆవరణలోనే....

కార్యాలయం వెనుక భాగంలో ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలాన్ని సాగుకు అనువుగా మార్చుకున్నారు. కింది భాగమంతా రాళ్లు, సిమెంట్‌గా ఉండడంతో టార్పాలిన్‌లతో పొడవైన తొట్టెలను ఏర్పాటుచేసి నల్ల, ఎర్ర మట్టితో నింపారు. పలు ప్లాస్టిక్ తొట్టెలనూ ఏర్పాటు చేశారు. వీటిలోనే విత్తనాలు నాటి సేంద్రియ సాగుకు శ్రీకారం చుట్టారు. స్థానికంగా లభించే పశువుల పేడ, మెట్ట ప్రాంతం నుంచి వర్మికంపోస్టును ఎరువులుగా వినియోగిస్తున్నారు. మరో పక్క నీటి పొదుపుపై అవగాహన కల్పించే విధంగా మొక్కలకు బిందు సేద్యం పద్ధతిని ఏర్పాటు చేశారు. అతి తక్కువ నీటితో సాగు చేసే పద్ధతిని కూడా రైతులను నేరుగా వివరిస్తున్నారు. కార్యాలయం ఏఈవో నాగరాజుతోపాటు ఇతర సిబ్బంది కూడా ఖాళీ సమయంలో భాగస్వాములు అవుతున్నారు.

బ్రొకోలి నుంచి బీట్ రూట్ వరకు...

సాగుకు అనువుగా ఏర్పాటు చేసిన తొట్టెల్లో పలు రకాల ఆకు, కూరగాయలు, పండ్లను సాగుచేస్తున్నారు. సాధారణంగా మార్కెట్‌లో లభించే గోంగూరు, తోటకూర, పాలకూర, బచ్చలి, కొత్తిమీర, పొదీన, మెంతికూరతోపాటు ఉల్లిపాయ, క్యారెట్, బీట్‌రూట్, వంగ, బెండ, టమోటా, బీర, క్యాబేజీలను సాగుచేస్తున్నారు. వీటితోపాటు అరుదుగా లభించే బ్రొకోలి, ముల్లంగి దుంపను సాగుచేస్తున్నారు.


వేపనూనె పిచికారి చేస్తున్న వ్యవసాయాధికారి సంజాయ్‌కుమార్

పండ్లు, పూల మొక్కలు...

ఆకు, కాయ కూరలే కాకుండా బొప్పాయి, నిమ్మ, దానిమ్మ వంటి పండ్లు, రకరకాల పూల మొక్కలను కూడ సేంద్రియ పద్ధతిలో పెంచుతున్నారు.


బొన్సాయ్ మొక్కలు

సొంతంగా పెంచుకుంటే ఆరోగ్యానికి మేలు

ప్రస్తుతం మార్కెట్‌లో విక్రయిస్తున్న ఆకు, కూరగాయల సాగులో విపరీతంగా ఎరువులు, పురుగు మందులను వినియోగిస్తున్నారు. పైకి నిగనిగలాడుతున్నా వాటిలో విపరీతమైన పురుగుమందుల అవశేషాలు నిక్షిప్తమై ఉంటున్నాయి. వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. సేంద్రియ సాగులో సొంతంగా పండించుకున్న ఆహార ఉత్పత్తులను తినడం వల్ల ఎటువంటి సమస్యలు ఉండవు. దీంతో రైతులకు అలవాటు చేయాలనే ఆలోచనతోనే కార్యాలయం ఆవరణలో వీటి సాగుకు పూనుకున్నాను. వీటిని చూసిన పలువురు రైతులు పెరట్లోను, పంట పొలాల గట్లు పైన సేంద్రియ పద్ధతిలో సాగుకు సిద్ధం అవుతున్నారు.

- కె.సంజాయ్‌కుమార్, వ్యవసాయాధికారి, ఆచంట.


జిన్నూరులో గణితావధానం చేస్తున్న విద్యార్థి

వినూత్న ప్రదర్శనలు.. సత్ఫలితాలు..!

జిన్నూరు (పోడూరు), న్యూస్‌టుడే: పిల్లల విద్యాభివృద్ధికి దోహద పడే విన్నూత ప్రదర్శనలు సత్ఫలితాలను ఇస్తాయని ఎన్.సీతాపతి అన్నారు. జిన్నూరు ఐడియల్ స్కూల్‌లో గణిత ప్రదర్శన, గణితావధానం కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన 150 గణిత ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.

'మీకోసం'లో వినతులు

పెనుగొండ,న్యూస్‌టుడే: పెనుగొండ తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 8 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో డి.వి.ఎస్ పద్మిని తెలిపారు. రెవెన్యూ - 5, ఇతరులు-3 చొప్పున దరఖాస్తులు అందాయన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జిన్నూరు(పోడూరు), న్యూస్‌టుడే: చదువు ఎంతో ప్రాముఖ్యమైనదని, లక్ష్యంతో విద్యలో ముందుకు సాగాలని పాలకొల్లు గ్రామీణ సీఐ రజనీకుమార్ తెలిపారు. సోమవారం జిన్నూరు బాలికల వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, పోడూరు ఎస్సై కె.రామకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఏకాగ్రత, పట్టుదలతో చదవాలన్నారు. కేక్ కోసి చిన్నారులకు పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వార్డెన్ స్వప్న, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా సాగాయి. యువత బృందాలుగా ఏర్పడి కేకులు కోసి సందడి చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇతరులు మంత్రి పితాని సత్యనారాయణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వెలగలేరు వైకాపా కార్యలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త కవురు శ్రీనివాస్ కేకు కోశారు. పొలమూరులోని మన్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఆచంట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను సోమవారం పలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆచంట ఏఎంసీ కార్యాలయంలో ఛైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు కేకు కోసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు నాయకులు, ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ మేకా పద్మకుమారి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, నాయకులు, ఉద్యోగుల సమక్షంలో ఆమె కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైట్ల కిషోర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.


జిన్నూరు: వసతి గృహంలో చిన్నారులకు కేక్‌ను అందిస్తున్న సీఐ, ఎస్సైలు

వల్లూరు పీహెచ్‌సీలో ఛైర్మన్ తాళం శ్రీనివాసరావు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ రామారావు, తెదేపా మండల అధ్యక్షుడు కేతా మీరయ్య మండల వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పెనుగొండ,న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం మండలంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, కొమ్ముచిక్కాల వెళ్లి రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పితాని మాట్లాడుతూ గతాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాభివృద్ధికి బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు.

పెనుమంట్ర గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం నేపథ్యంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం కావడంతో భక్తులు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేయించుకున్నారు. మండలంలోని నత్తారామేశ్వరం, జుత్తిగ, పొలమూరు, మార్టేరు, నెలమూరు, వెలగలేరులోని శివాలయాలతోపాటు ఇతర ఆలయాలను ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

భీమవరం

భయంలేని వారే అనుకున్నది సాధించగలరు

- స్వామి వివేకానంద




వినీలా, భీమవరం



ఎస్. సీతారత్నం, భీమవరం




భాగ్యలక్ష్మి, భీమవరం



తోట శ్రావణి, భీమవరం



శ్రీదేవి, భీమవరం



సత్యవతి, భీమవరం

టౌన్ హాలు ద్వారా సేవా కార్యక్రమాలు

అజ్జమూరు(ఆకివీడు), న్యూస్‌టుడే: ఇకపై టౌన్ హాలు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని టౌన్ హాలు అధ్యక్షుడు పేర్ని సుబ్రమణ్యం అన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ప్రతీ ఒక్కరూ కొత్త ఏడాదిలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



ముచ్చటైన ముగ్గులు

వంశీకృష్ణానగర్ (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణ పరిధిలోని శ్రీకాకతీయ పాఠశాల ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు సోమవారం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలో భాగంగా జరిపిన ఈ పోటీలో విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులతో రంగవల్లులు వేశారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినేని కృష్ణకిశోర్ విజేతలకు బహుమతులు అందజేశారు.

రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న యువత

స్వామీ! అంతా మంచి జరగాలి



అలంకరణలో వేంకటేశ్వరస్వామి

హౌసింగ్‌బోర్డుకాలనీ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకుని హౌసింగ్‌బోర్డు కాలనీలోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి మందిరం, స్వామికి విశేష అలంకరణ సోమవారం జరిగింది. ధనుర్మాసం వేడుకల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామ పూజలు అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. మందిరంలో కల్యాణ మండపం గచ్చు నిమిత్తం తన్నీరు రాజ్‌కుమార్ దంపతులు రూ. 52 వేలు విరాళం అందించినట్లు మందిరం అధ్యక్షుడు కె. వెంకట్రాజు, కార్యదర్శి కె. వెంకటరత్నం తెలిపారు.



నృత్యాలు చేస్తున్న యువతులు

యువ హుషారు

దుర్గాపురం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని డాక్టర్ బీవీ రాజు విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. యువత కొత్త ఏడాదికి ఆహ్వానం పలుకుతూ ఆనందంగా నృత్యాలు చేశారు. ప్రధానాచార్యుడు డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఉప ప్రధానాచార్యుడు డాక్టర్ పి. శ్రీనివాస రాజు అధ్యాపకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకును కోశారు.





కేకు కోస్తున్న ఎంపీ సీతారామలక్ష్మి

మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలి

రాయలం (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో నాయకులందరూ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఆమె నివాసంలో నూతన సంవత్సరం కేకు కోసి మాట్లాడారు. శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, వేటుకూరి వెంకటశివరామరాజు, ఎమ్మెల్సీ మంతెన వెంకటసత్యనారాయణరాజు, అభిరుచి రఘు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము, మావుళ్లమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, ఈవో, నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం నాయకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి



ఎమ్మెల్యే రామాంజనేయులుకు గజమాల వేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వరరావు, సభ్యులు

తాలూకాఫీసురోడ్డు (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు పేర్కొన్నారు. అందుకు నేతలు, ప్రజలందరూ సహకరించాలని కోరారు. రామాంజనేయులను ఆయన కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గజమాలతో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ చెల్లబోయిన సుబ్బారావు, సభ్యులు ఎస్. భాస్కరరాజు, జి. సత్యనారాయణ, బి. లూథరమ్మ, ఎండీ. షాబు, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం, న్యూస్‌టుడే: శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులును మండల తెదేపా నాయకులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేచే కేకును కోయించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు యరకరాజు గోపాలకృష్ణరాజు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు యరకరాజు వెంకటసుబ్రమణ్యంరాజు, మండల పార్టీ కార్యదర్శి పాలా వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పంజా శ్రీనివాసరావు, నాయకులు వేగి మాధవరావు, నాగరాజు శ్రీనివాసరాజు, పంజా సురేష్ పాల్గొన్నారు.

అందరికీ శుభం కలగాలి

కొత్త బస్టాండ్ సెంటర్ (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని మాజీ శాసనసభ్యుడు, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఆయన నివాసంలో నూతన సంవత్సరం సంబరాల్లో భాగంగా కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా రాష్ట్ర యువత అధ్యక్షుడు పేరిచర్ల విజయనరసింహరాజు, పురపాలక సంఘం ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు వెంకటసత్యసుబ్రహ్మణ్యంరాజు, జిల్లా కార్యదర్శులు పేరిచర్ల సత్యనారాయణరాజు, రేవూరి గోగురాజు, పట్టణ కన్వీనర్ కోడే యుగంధర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆకుల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

తోటి వారికి సాయం చేయండి

తాలూకాఫీసురోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం నుంచి తోటివారికి తమ వంతు సహాయం చేయడానికి సన్నద్ధం కావాలని ఏఈఎల్‌సీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్. విక్టర్ మోజెస్ (గుంటూరు) అన్నారు. రూపాంతరం దేవాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పేరిష్ పాస్టర్ డాక్టర్ ఎ. సామ్యూల్‌రాజు దేవుని సందేశం ఇచ్చారు. దేవాలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ ఆర్. కమల్‌రాజు, పీసీసీ ఛైర్మన్ ఈద జయరావు, కోశాధికారి యు. కరుణాకరరావు పాల్గొన్నారు.

☛ రెస్టుహౌస్ రోడ్డులోని మోయర్ మెమోరియల్ లూథరన్ గురు మండలంలో డాక్టర్ ఎం. జయప్రకాష్ నూతన సంవత్సరం కేకు కోసి దేవుని సందేశం అందించారు. పాస్టర్ కె. విజయరాజు, డెలిగేట్ టి. విక్టర్ ప్రసాద్, కోశాధికారి వి. సాల్మన్‌రాజు, సంఘ పెద్దలు వై. జాన్‌బాబు, ఎన్. కిరణ్‌చంద్ర, డీడీ. ఈస్టర్‌బాబు, పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యుడు ఎం. ఐజక్‌బాబు పాల్గొన్నారు.

☛ ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఆర్‌సీఎం విచారణ దేవాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఫాదర్ మాదాసు అగస్టీన్ దివ్యబలి పూజ చేసి దేవుని సందేశం ఇచ్చారు. గురు మండల అధికారి ఫాదర్ జాయి అబ్రహం, సహాయ గురువులు ఆర్. అశోక్‌కుమార్, పి. అమృత్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



మోయర్ మెమోరియల్ లూథరన్ చర్చిలో ప్రార్థనలు

భీమవరం

ఆరుగురికి గాయాలు

గొల్లవానితిప్ప రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: గొల్లవానితిప్పరోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై జి.కాళీచరణ్ తెలిపారు. గొల్లవానితిప్ప రోడ్డు నుంచి భీమవరం వైపు వస్తున్న ఆటోను వెనుక నుంచి ఇన్నోవా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడటంతో ఆరుగురు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు.

ఇల్లు దగ్ధం

గూట్లపాడు (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: గూట్లపాడులో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పరుపు విజయకుమార్ ఇంటిపై తారాజువ్వ పడటంతో కాలిపోయింది.. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షల విలువైన ఆస్తి నష్టం కలిగినట్లు అగ్నిమాపకాధికారి జాన్‌అహ్మద్ తెలిపారు.

గీత కార్మికులకు పింఛన్లు ఇవ్వాలి

చినరంగనిపాలెం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికులకు అన్యాయం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనికి తోడు జన్మభూమి కమిటీల పెత్తనంతో అర్హులకు పథకాలు అందడం లేదని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 50 ఏళ్లు పైబడిన గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గం	మండలాలు	రోజూ సేకరించే చెత్త	5-7 శాతం
భీమవరం	భీమవరం, వీరవాసరం	సుమారు 140 టన్నులు	ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువులు

కరగని వ్యర్థం.. పర్యావరణానికి అనర్థం

వీరవాసరం, న్యూస్‌టుడే

ప్లాస్టిక్ భూతం భూసారాన్ని మింగేస్తుంది. భూమినే కాకుండా గాలి, నీరు, వాతావరణాన్ని కలుషితం చేస్తుంది. ఫలితంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల నిషేధం అమలులో ఉన్నా అధికారుల ఉదాసీనత వల్ల భూమండలానికి ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

☛ పెరుగుతున్న పాలిథిన్ వినియోగం ☛ ప్రాణాంతకమవుతున్న వాతావరణం



పొలమూరు మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

భీమవరం నియోజకవర్గంలో ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఇవి భూమిలో కరగకపోవడంతో భూసారం దెబ్బతినడంతో పాటు, భూమిలోకి నీరు ఇంకకుండా చేయడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మురుగు కాలువల్లో పాలిథిన్ సంచులు చేరడంతో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగి దోమలు వృద్ధి చెందుతున్నాయి.

సమస్యలు అనేకం

ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల తయారీలో ఎక్కువగా రసాయనాలు వాడుతుంటారు. ఆకర్షణీయమైన రంగుల్లో కనిపించేందుకు కలిపే పిగ్మెంట్లు, ప్లాస్టిసైజర్లు, యాంటీ ఆక్సిడెంట్లు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి. పాలిథిన్ సంచుల్లో తీసుకువెళ్లే ఆహార పదార్థాలు కూడా అనారోగ్యానికి కారణం అవుతాయి. భూమిలో కలిసిన తర్వాత, వాటిని కాల్చే సమయంలో వెలువడే బెంజిన్, లెడ్, వినైల్, క్లోరైడ్ వంటి రసాయనాల కారణంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. పాలిథిన్ సంచుల్లో చాలా మంది ఆహార పదార్థాల వ్యర్థాలను మూటకట్టి చెత్తలో వేయడం వల్ల వాటిని తినే జీవులు జీర్ణకోశ వ్యాధుల బారిన పడుతున్నాయి.



నవుడూరు జంక్షన్‌లో ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు

పొరుగు దేశాల్లో ఇలా..

జపాన్, చైనా వంటి దేశాల్లో ప్లాస్టిక్, పాలిథిన్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇదే తరహాలో మన దేశంలోని రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్‌లో కఠిన చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో పాలిథిన్ హఠావో. . పర్యావరణ్ బచావో అనే నినాదంతో ముందుకు వెళుతున్నారు. ఇక రాజస్థాన్‌లో పాలిథిన్ సంచులను విక్రయించిన వారికి అయిదేళ్ల వరకూ శిక్ష విధిస్తున్నారు.

చట్టాలు చేసినా.. లాభం లేదు

కాలుష్య నియంత్రణ మండలి, న్యాయస్థానాలు, రెవెన్యూ నగరపాలక, స్థానిక సంస్థలు ప్లాస్టిక్, పాలిథిన్ సంచులను నియంత్రించేందుకు, నిర్మూలించేందుకు వివిధ రకాల చట్టాలు తెచ్చాయి. ఏళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ మార్కెట్లో తిరిగే ప్రతి ఒక్కరి చేతిలో, దుకాణాల వద్ద సంచులు దర్శనమిస్తున్నాయి. జిల్లాలో పదుల సంఖ్యలో పాలిథిన్ సంచులను ఉత్పత్తి చేసే సంస్థలు ఉన్నా వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేక నియంత్రణ సాధ్యం కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. 40 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న పాలిథిన్ సంచులను, వస్తువులను విక్రయించరాదు. 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న పాలిథిన్ సంచులను అమ్మిన వారిపై రూ.2,500 నుంచి రూ.5 వేల వరకూ జరిమానా విధించవచ్చు. కానీ విక్రదారులపైన, వినియోదారులపైన కేసులు నమోదు చేసి జరిమానాలు విధించిన దాఖలాలు కానరావడం లేదు.



వీరవాసరం జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలకు నిప్పుపెట్టడంతో ఎగసిపడుతున్న పొగ

ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి



పాలిథిన్ సంచుల వినియోగం వల్ల పర్యావరణం కాలుష్యం కావడమే కాకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు ధ్రువీకరిస్తున్నా ప్రభుత్వాలు వాటి వినియోగాన్ని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. వాటికి ప్రత్యామ్నాయంగా జనపనార, కాగితం, కొబ్బరిపీచు వంటి వస్తువులతో పర్యావరణ హితమైన వస్తువులు, సంచులు తయారు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేయాలి. **- పొన్నపల్లి భీమేశ్వరరావు, అర్థశాస్త్ర అధ్యాపకుడు, వీఈసీ జూనియర్ కళాశాల, వీరవాసరం**

డంపింగ్ కేంద్రాలతోనే నియంత్రణ



ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలో దాదాపు అన్ని గ్రామాల్లో కేంద్రాల ఏర్పాటు పూర్తవుతుంది. గ్రామాల్లో సేకరించిన చెత్తను వేరు చేసి వాటిలో ప్లాస్టిక్, పాలిథిన్ సంచులను రిసైక్లింగ్ యూనిట్లకు విక్రయించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. ఇక నిబంధనలకు విరుద్ధంగా పాలిథిన్ సంచులను విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటాం.

-పి.జగదాంబ, ఎంపీడీవో, వీరవాసరం



సీనియర్ భవన నిర్మాణ కార్మికులను సత్కరిస్తున్న నాయకులు

కార్మికులు భద్రత చర్యలు తీసుకోవాలి

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం తొమ్మిదో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీనియర్ కార్మికులు షేక్ సుభాన్, బి.రామారావులను సత్కరించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తప్పనిసరిగా భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంఘం ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి గోపాలకృష్ణ, నాయకులు నక్కెళ్ల అప్పారావు, పి.శ్రీను, తామరపల్లి రాము, మేడూరి గంగాధరరావు, లంక వెంకటరావు, యాళ్ళబండి నారాయణ, ఎం.శ్రీనివాసరావు, తోట పెద్దబ్బులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీలను రద్దు చేయాలి

మెంటేవారితోట (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలంటే జన్మభూమి కమిటీలను తక్షణం రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కకు నెట్టి అనర్హులకు కమిటీల్లో చోటు కల్పించడంతో వారి ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఒక ప్రకటనలో సోమవారం ఆరోపించారు.

కానిస్టేబుల్ విధులకు ఆటంకం

జువ్వలపాలెం రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: గత నెల 31వ తేదీ రాత్రి జువ్వలపాలెం రోడ్డులోని దుకాణాన్ని వెంటనే మూసివేయాలని యజమాని ఎన్.సుబ్బరాజుకు చెప్పినా వినకుండా తమ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించినట్లు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు కానిస్టేబుల్ వి.దిలీప్‌కుమార్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై జి.కాళీచరణ్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



భీమవరం

విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఏ/సి	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శ్రీపద్మాలయమినీ	హలో
నటరాజ్	---
కిషోర్	ఒక క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

వీరవాసరం, న్యూస్‌టుడే: పాలకొల్లు మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.ప్రభామంజరి తెలిపారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కె.లక్ష్మణసాయి, కుమార్, ఎం.ప్రసన్న రాజ్‌పాల్‌లు ప్రదర్శించిన పర్యావరణానికి మేలు చేసే ఎయిర్ కూలర్‌కు ప్రథమ బహుమతి వచ్చిందని ఉపాధ్యాయురాలు వై.హేమలత చెప్పారు. తొమ్మిదో తరగతి చదువుతున్న నిఖిల్ క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, లక్ష్మీపార్వతి, కె.జాన్సీ, ఎ.రామలక్ష్మి, గడ్కర్, బసవయ్య, వెంకటలక్ష్మి, శివకుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ప్రభామంజరి, ఉపాధ్యాయులు

సమాజసేవలో భాగస్వాములు కండి

చెరుకువాడ, ఉండి, యండగండి, ఎన్నార్పీఅగ్రహారం (ఉండి), న్యూస్‌టుడే: సమాజ సేవలో భాగస్వాములయ్యేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని మండల తహశీల్దార్ వై.దుర్గాకిశోర్ తెలిపారు. ఉండి కొండ్రోతుపేటలోని ఆదరణ అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఆయన వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్టు ఛైర్మన్ టి.బాబూరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రేమ, దయ, జాలి గుణాలను కలిగి ఉన్నప్పుడే సమాజ సేవలో పాలుపంచుకోగలమని చెప్పారు. ఆదరణ అమ్మ చారిటబుల్ ట్రస్టు నిర్వహణ సేవా కార్యక్రమాలు బాగున్నాయని తెలిపారు. మాజీ సర్పంచి కొండ్రొతు వెంకట లక్ష్మి మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మేలు చేయాలని ఆకాంక్షించారు. ట్రస్టీలు అన్నమ్మ, మీనా తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

అంతా ప్రశాంతం

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండలంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై ఎన్.శ్రీనివాసరావు హెచ్చరికలు జారీ చేయడంతో యువత జాగ్రత్తలు పాటించారు. వరుసగా గత మూడు సంవత్సరాల్లో నూతన సంవత్సర వేడుకల్లో రహదారి ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల హెచ్చరికలతో 2018లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

చింతలపూడి

సహకార సంఘ కార్యాలయంలో వేడుకలు

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి సహకార సంఘ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు నలమాటి రామకృష్ణ కేకు కోసి డైరెక్టర్లకు, రైతులకు, సిబ్బందికి పంచారు. సంఘ కార్యదర్శి ఎంవిఆర్ఎల్.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి ఊరేగింపు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ధనుర్మాసం ఉత్సవాల సందర్భంగా కామవరపుకోట వీరభద్రస్వామి గ్రామోత్సవం సోమవారం కనులపండువగా సాగింది. మంగళవాయిద్యాల నడుమ నంది వాహనంపై భద్రకాళి అమ్మవారిని, వీరభద్రస్వామిని ఊరేగించారు. స్వామిని దర్శించుకున్న భక్తులు పండ్లు, పూలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. సంక్రాంతి పండుగ వరకు నిత్యం గ్రామోత్సవం నిర్వహిస్తారు.

ఈనాడు.. మీతోడు

కామవరపుకోట, న్యూస్‌టుడే:

కూడళ్లలో ఇబ్బందులు



సమస్య: కామవరపుకోటలోని ప్రధాన కూడళ్లలో సాయంత్రం సమయంలో వాహనాలు నిలిచిపోవటంతో పక్కకు తప్పుకోవాలంటే కష్టంగా ఉంది. **- కృష్ణకుమార్, కామవరపుకోట**

సమాధానం: కామవరపుకోటలోని రద్దీ ప్రాంతాలలో సిబ్బందిని నియమిస్తున్నాం. ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, స్టేషన్ అధికారి, కామవరపుకోట మండలం

ప్రమాదకర గోతులతో..



సమస్య: జీలకర్రగూడెం సమీపంలో రోడ్డు అంచులో గోతులతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనచోదకులు అదుపుతప్పి పడిపోయి మృత్యువాత పడుతున్నారు.

- రామకృష్ణ, జీలకర్రగూడెం, కామవరపుకోట మండలం

సమాధానం: సమస్యను పరిశీలించి చర్యలు చేపడతాం. మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపుతాం. **- శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఏఈ, కామవరపుకోట మండలం**

మీరూ పంపొచ్చు

దిగువ నంబర్లకు పంపొచ్చు..

లింగపాలెం	:	76759 19085
చింతలపూడి	:	80085 74476
చింతలపూడి గ్రామీణ	:	76759 19086
కామవరపుకోట	:	80085 74480
జంగారెడ్డి గూడెం అర్బన్	:	94943 40456
జంగారెడ్డి గూడెం టౌన్	:	80085 74539
జంగారెడ్డిగూడెం గ్రామీణ	:	95054 75888

గాడితప్పిన గ్రామపాలన

- పంచాయతీ కార్యదర్శుల ఇష్టారాజ్యం
- నియోజకవర్గంలో వరుస సస్పెన్షన్లు

చింతలపూడి గ్రామీణ, న్యూస్‌టుడే

గ్రామీణ పాలనలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకం. పింఛన్ల పంపిణీ, భవనాల అనుమతులు, పంచాయతీ పన్నులు, నిధుల వ్యయానికి సంబంధించిన వ్యవహారాలన్నీ కార్యదర్శుల చేతుల మీదుగానే జరగాల్సి ఉంది. అయితే నియోజకవర్గంలోని ఆయా గ్రామల కార్యదర్శుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారి అవినీతికి అడ్డులేకుండా పోయిందనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీనిని నిజం చేస్తూ ఆరు నెలల కాలంలోనే చింతలపూడి పంచాయతీ గ్రేడ్-I కార్యదర్శులుగా పనిచేస్తున్న ఇద్దరు అధికారులు సస్పెండ్ కావడం గమనార్హం. జంగారెడ్డిగూడెం మండలంలోని తిరుమలాపురం, లక్కవరం, శ్రీనివాసపురం పంచాయతీ కార్యదర్శులు విధులకు గైర్హాజరు, నిధుల దుర్వినియోగంపై ఇటీవలే సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఈ వరుస సంఘటనలే గ్రామస్థాయిలో పాలన తీరుకు అద్దంపడుతున్నాయి.

మండలం	పంచాయతీ	కార్యదర్శులు
చింతలపూడి	20	10
జంగారెడ్డిగూడెం	20	12
కామవరపుకోట	14	5
లింగపాలెం	20	12

గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు ప్రజలు ఇచ్చే గౌరవం మెండుగా ఉంటుంది. అయితే ప్రజలకు తలలో నాలుకలా ఉండాల్సిన కార్యదర్శులు చేయితడపందే పనిచేయడం లేదని జనం వాపోతున్నారు. అవినీతి ఆరోపణలతో ఇటీవల నియోజకవర్గంలో వరుసగా పంచాయతీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తుండడం చూస్తే అవినీతి ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. చింతలపూడి నియోజకవర్గంలో 50మంది పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తించాల్సి ఉండగా ప్రస్తుతం 38 మందే పనిచేస్తున్నారు. మొత్తం 74 పంచాయతీలను క్లస్టర్లుగా విభజించి వీరిని నియమించారు. చింతలపూడి మండలంలో 20 పంచాయతీలు 14 క్లస్టర్లు ఉంటే 10 మంది కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నారు. కొందరు మూడు, నాలుగు పంచాయతీలకు అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తుంది. కామవరపుకోట మండలంలో 14 పంచాయతీలుంటే అయిదుగురు కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఈ మండలంలో పరిస్థితి దయనీయంగా ఉంది. లింగపాలెం, జంగారెడ్డిగూడెం మండలాలలో కూడా కార్యదర్శుల కొరత ఉంది. దీంతో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ప్రతి పనికీ ఎంతో కొంత వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



చింతలపూడి పంచాయతీ కార్యాలయం


జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు...

పేద ప్రజలకు జనన, మరణ ధ్రువపత్రాలు కావాలంటే పంచాయతీ కార్యదర్శులే మంజూరు చేయాలి. ప్రస్తుతం అంతర్జాలం ద్వారా ఆయా పంచాయతీల్లో ఈ దరఖాస్తులను ఇస్తున్నా ధ్రువపత్రాలు ఇచ్చేటప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల చేతికి ముడుపులు ముట్టనిదే మరణాన్ని నమోదు చేసి ధ్రువీకరించటం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో సిబ్బందికి నగదు ముట్టచెబుతున్నారు. వీటితోపాటు మేజర్ పంచాయతీలలో వృత్తి, వ్యాపార పన్నులు విధిగా వసూలు చేయాలి. ఈ పన్నుల వసూళ్లలో కార్యదర్శులు చేతివాటం చూపిస్తున్నారు.

జామీను పత్రాలకు అంతే...

వివాదాలు, సంఘటనల కారణంగా క్రిమినల్ కేసుల్లో చిక్కుకున్న వారు తమకు అవసరమైన బెయిల్ పొందాలంటే న్యాయస్థానంలో ఇద్దరు వ్యక్తుల ఆస్తులను జామీనుగా ఉంచి బెయిల్ పొందాలి. ఇందుకు జామీను ఇచ్చే వ్యక్తులకు చెందిన నివాస గృహాల విలువను నిర్ధరిస్తూ పంచాయతీ కార్యదర్శులు పత్రాలు ఇవ్వాలి. దీనికి సంబంధిత వ్యక్తుల నుంచి ముడుపులు వసూలు చేయటం బహిరంగ రహస్యం. నియోజకవర్గంలో లేఅవుట్ల సంఖ్య పెరిగింది. వీటిని నిబంధనలకు అనుగుణంగా ఎక్కడా ఏర్పాటు చేయడం లేదు. లేఅవుట్ల యజమానుల నుంచి కార్యదర్శులకు పెద్ద మొత్తంలో నగదు అందుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. విద్యుత్తు కనెక్షన్ల మంజూరు పత్రాలు మంజూరు చేయాలన్నా నగదు ఇవ్వాల్సిందే. చెరువు గట్ల పక్కన ఉన్న చెట్ల వేలం విషయంలోనూ పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్లను పక్కన పెట్టి డబ్బులు వచ్చే పనులపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

అవినీతి జరగకుండా చర్యలు తీసుకుంటాం...



ఈ మధ్య కాలంలో డివిజన్‌లో కార్యదర్శులు కొంతమంది సస్పెండ్ అయ్యారు. అవినీతి ఆరోపణల కారణంగా వీరిని సస్పెండ్ చేయడం జరిగింది. ఆయా పంచాయతీ సర్పంచులు సరైన అవగాహన కలిగి ఉండకపోవడంతో కార్యదర్శులు అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుంది. అవినీతి జరగకుండా చర్యలు తీసుకుంటాం.

- అమ్మాజీ, డీఎల్పీవో, జంగారెడ్డిగూడెం.

అడ్డంగా ప్రచారం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రహదారి కూడళ్లలో పలువురు ఏర్పాటు చేస్తున్న ప్రచార బోర్డులతో వాహన చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని దేవరపల్లి- తల్లాడ రహదారిలోని ప్రధాన కూడళ్లలో ఈ తరహా బోర్డులు అధికంగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నిత్యం కూడళ్ల మీదుగా నలువైపుల వచ్చే వాహనాల రాకపోకలు కనిపించక చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బుట్టాయిగూడెం, శ్రీనివాసపురం, అశ్వారావుపేట, ఏలూరు రహదారుల కూడళ్లలో ఈ సమస్య అధికంగా ఉంది. ఇరురాష్ట్రాలను కలిపే దేవరపల్లి- తల్లాడ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఈ రహదారిలోను ఈ తరహా ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తుండడంతో కూడళ్ల వద్ద ఇబ్బందులు పడాల్సి వస్తుందని చోదకులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


శ్రీనివాసపురం కూడలి వద్ద ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు

సూచికను సరిచేయాలి

పాతబస్టాండు (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: పట్టణ పరిధి పాతబస్టాండు సమీపంలోని విభాజకాలను సూచించే సూచిక ఒరిగి పోయింది. దాదాపు రెండు నెలల కిందట గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు. అతి తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన డివైడర్ గతంలో పలు ప్రమాదాలకు కారణమవడంతో ఇక్కడ సూచికను ఏర్పాటుచేశారు. జంగారెడ్డిగూడెం నుంచి కొవ్వూరు, తాడేపల్లిగూడెం, పోలవరం, తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు పయనించే ఈ మార్గంలో సూచిక సరైన దిశానిర్దేశం చేయకపోవడంతో పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూచికను వెంటనే సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.


వెనుకకు వంగిన సూచిక

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

పట్టెన్నపాలెం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. జీలుగుమిల్లి మండలంలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఏఈవో ఎం.ఆదిలక్ష్మి, ఎంపీఈవోలు చవలం కృష్ణ, డి.మల్లేశ్వరీ సోమవారం ఉదయం జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఏడీఏ కార్యాలయానికి విచ్చేశారు. అనంతరం తమ పనులు ముగించుకుని ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు తిరిగి జీలుగుమిల్లి బయలుదేరారు. పట్టెన్నపాలెం గ్రామం వైపు నుంచి వస్తున్న తామా శ్రీను మోటారు సైకిల్, వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం గ్రామం సమీపంలో ఎదురురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏఈవో ఆదిలక్ష్మి కాలు విరిగిపోగా మిగత ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో క్షతగ్రాతులను జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పల్లె కబుర్లు

కామవరపుకోట, న్యూస్‌టుడే:

తూర్పుయడవల్లి: గ్రామం నుంచి కామవరపుకోట వచ్చేదారిలో ఎర్రచెరువు మలుపువద్ద గోతులు పూడ్చాలని పామాయిల్ గెలలలోడు వాహనచోదకులు చెబుతున్నారు. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

నల్లగోపువారిగూడెం: గ్రామం నుంచి తూర్పుయడవల్లి వెళ్లే మార్గంలో పశువుల నీటితొట్టెలకు మరమ్మతులు చేపట్టాలని పాడిరైతులు కోరుతున్నారు.

కోళ్ల ఫారాలు దగ్ధం

గణపావారిగూడెం(లింగపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని గణపవారిగూడెం గ్రామంలో విద్యుత్తు తీగలు తెగి పడడంతో ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దాసరి సుబ్బారావు కోళ్ల ఫారాలు సోమవారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.5 లక్షల విలువైన కలప సామగ్రి ఈ ప్రమాదంలో దగ్ధమైనట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఫారంలకు ఇరుపక్కల సుబ్బారావుకు చెందిన పత్తి తోటలు ఉండడంతో కొంత మేర పత్తి పైరు మంటల వేడికి దెబ్బతింది. విద్యుత్తు, రెవెన్యూ శాఖల అధికారులకు ఫిర్యాదు చేశామని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

సినిమా

చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్క క్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్

జంగారెడ్డిగూడెం

లక్ష్మీ	హలో...!
సౌభాగ్య	జ్యూ మంజి 3డి (వెల్కంటు జంగల్)
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మ	ఒక్క క్షణం

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	మళ్లీరావా
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం


సాహితి, ధర్మాజీగూడెం, లింగపాలెం మండలం

కత్తి పోటు కన్నా.. మాట పోటు బలంగా గుచ్చుకుంటుంది
- రాబర్ట్ బర్డన్

చింతలపూడి

'మాయ' కేంద్రాలు

బయటనే ట్రక్‌షీట్‌ల ముద్రణ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులకు కాసులు కురిపిస్తున్నాయి. చింతలపూడి కొనుగోలు కేంద్రం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేంద్రం ప్రారంభించి నెలరోజులైనా అక్కడ ఉండాల్సిన ప్రింటర్‌ను ఏర్పాటు చేయకుండా బయట కంప్యూటర్ కేంద్రంలో ట్రక్‌షీట్‌లను తయారుచేసి ధాన్యం లారీలకు లోడ్ చేసి పంపుతున్నారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాకులను ఎప్పుడు అడిగినా ప్రింటర్ మరమ్మతులకు వచ్చిందని సమాధానం ఇస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బయట కంప్యూటర్ కేంద్రంలో ట్రక్‌షీట్‌లు సృష్టిస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో నకిలీ ట్రక్ షీట్‌ల సృష్టితో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల వద్ద నుంచి దళారులు కొనుగోలు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల సాయంతో నకిలీ ట్రక్‌షీట్ తయారుచేసి మిల్లులకు తరలిస్తున్నారు. దీంతో అటు రైతులకు, ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి దళారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నకిలీ ట్రక్ షీట్ల ముసుగులో జరుగుతున్న అవినీతిని అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.


చింతలపూడి కొనుగోలు కేంద్రంలో కనిపించని ప్రింటర్


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

నూతనోత్తేజం..!

అంతటా సందడే సందడి

ఆర్టీసీ బస్టాండు, బోసుబొమ్మ కూడలి, వారపుసంత, పాతబస్టాండు, బాలుర ఉన్నత పాఠశాల, (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో సకల శుభాలు చేకూరాలని కోరుతూ పట్టణవాసులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని హిందూ, క్రైస్తవ దేవాలయాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులతో కళకళలాడాయి. పట్టణం నలుమూలల కొలువుదీరిన అమ్మవార్లు, సాయినాథుడు, ఆలయాలతోపాటు పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 'హ్యాపీ న్యూ ఇయర్, గాడ్ బ్లెస్‌యూ' అంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


ప్రత్యేక పూజలందుకున్న వాసవీమాత అమ్మవారు

గ్రామ గ్రామానా వేడుకలు

ధర్మాజీగూడెం, కలరాయనగూడెం, రంగాపురం(లింగపాలెం), న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు ఘనంగా జరిగాయి. యువత , చిన్నారులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఉత్సాహం కనబరిచారు. 31వ తేదీ రాత్రి నుంచే గ్రామాల్లో టపాసులు పేలుస్తూ, మిఠాయిలు, కేక్‌లు పంచుకుంటూ కేరింతలు కొడుతూ యువత ఉత్సాహంగా తిరిగారు. ఆలయాలు, మసీదులు, ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు జరిగాయి. ధర్మాజీగూడెం, రంగాపురం కూడళ్లలోని దుకాణాలు, వస్త్ర వ్యాపార నిలయాలు కొనుగోళ్లతో కళకళలాడాయి.

సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

యర్రగుంటపల్లి(చింతలపూడి గ్రామీణ),న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలని ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి ఫలితాలు అందించాలని సర్పంచి సాదరబోయిన వరలక్ష్మి కాంక్షించారు. సోమవారం యర్రగుంటపల్లిలోని అన్ని చర్చిలలో ఆమె ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని అన్ని చర్చిలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేకంగా అన్నసమారాధనలు చేశారు.


యర్రగుంటపల్లి చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

జన్మభూమి సభల్లో కొత్త పింఛన్ల పంపిణీ

ఎమ్మెల్యే పీతల సుజాత

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణం సోమవారం నూతన సంవత్సర వేడుకలతో కళకళలాడింది. స్థానిక ఎమ్మెల్యే పీతల సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ వేడుకలలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధశాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభిమానులు పాలుపంచుకున్నారు. వీరికి తోడుగా ఆటో చోదకుల యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, కల్లుగీత కార్మిక సంఘాలు, ప్రదర్శనగా వచ్చి వీరితో కలిశాయి. ఎమ్మెల్యే శాఖల వారీగా విడివిడిగా కేకులు కోసి అందరికీ పంచారు. పార్టీ నాయకులు ఆమెను పూలదండలతో ముంచెత్తారు. పలువురు మహిళా ప్రతినిధులు ఆలింగనాలతో ఆత్మీయతను చాటుకున్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు తమ కాలమానినులు ఆమె చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కాలమానిని రాష్ట్ర కార్యదర్శి కాకర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో, తాలూకా ఎన్జీవో సంఘం కాలమానిని తాలూకా అధ్యక్షుడు అబ్రార్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలకు శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో కొత్తగా 4,330 దరఖాస్తులు పింఛన్లకు, 3669 దరఖాస్తులు రేషన్‌కార్డులకు అందాయన్నారు. వీటిలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి గ్రామసభల ద్వారా 2 వేల పింఛన్లు, 2 వేల రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని మిగిలినవి కూడా రెండు మాసాల్లోపు అందజేస్తామని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల తన నియోజకవర్గంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని దీనిద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతన్నల ముఖంలో సంతోషం చూడాలన్నది తన తాపత్రయం చెప్పారు. ముందుగా ఎమ్మెల్యేను న్యాయస్థానం వద్ద నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు జైజై ధ్వానాలతో తీన్‌మార్ వాయిద్యాలతో ద్విచక్రవాహనాల ప్రదర్శనగా సభాస్థలికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రగడవరం పంచాయతీ నరశింగపురానికి చెందిన 15మంది వైకాపా కార్యకర్తలు తాళ్లూరి చినబాబు నాయకత్వంలో తెదేపాలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.


తాలూకా ఎన్జీవో సంఘ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుజాత

కోడి పందేలపై దాడి... 8 మంది అరెస్టు

సాగిపాడు(కామవరపుకోట), న్యూస్‌టుడే: కామవరపుకోట మండలంలోని కొత్తూరు, సాగిపాడు గ్రామాల్లో సోమవారం సాయంత్రం కోడి పందేలపై దాడిచేసి 8 మందిని అరెస్టు చేశామని తడికలపూడి ఏఎస్సై ఎన్.వి.సత్యనారాయణ తెలిపారు. వీరివద్ద నుంచి రూ.12 వేలు నగదు, నాలుగుకోళ్లు స్వాధీనపర్చుకున్నామని పేర్కొన్నారు.

'విష సంస్కృతికి వ్యతిరేఖంగా పోరాడాలి'

బోసుబొమ్మకూడలి (జంగారెడ్డిగూడెంఅర్బన్), న్యూస్‌టుడే: విష సంస్కృతికి వ్యతిరేఖంగా ప్రతి కార్మికుడు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ పిలుపునిచ్చారు. సోమవారం ధర్మన్న మెమోరియల్ భవనంలో పట్టణ ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మంచిలిరాజు, మానెపల్లి రామారావు, గెడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనంతో అగచాట్లు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పేరుకు మాత్రమే నియోజకవర్గ కేంద్రం. అభివృద్ధి పనుల్లో మాత్రం అధమంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. చింతలపూడి పరిధిలోని నాలుగు మండలాల ప్రజలకు సేవలు అందిస్తోన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం దశాబ్దాల కాలం నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతోంది. నాలుగు మండలాలకు చెందిన ప్రజలు వివిధ కేసుల నిమిత్తం తమ సమస్యలను పరిష్కరించాలంటూ కార్యాలయానికి వస్తుంటారు. అయితే కార్యాలయ భవనం ఇరుకుగా ఉండటంతో వచ్చిన బాధితులతోపాటు విధుల్లో ఉంటున్న పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ భవనం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదు. నిధుల కొరత కారణంగా నిర్మాణంలో జాప్యం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. నాలుగు మండలాల ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కార్యాలయ భవన నిర్మాణం విషయంలో ముందడుగు పడటం లేదని పలువురు ఆవేదన చెందున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెబుతున్నారు.


అద్దె భవనంలో కొనసాగుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం


భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం


విస్తృతంగా సామాజిక సేవలు

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: స్నేహం అసోసియేషన్ ద్వారా సామాజిక సేవలను మరింత విస్తృతం చేస్తామని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబికారాజా అన్నారు. స్థానిక అంబికా దర్బార్ హాల్లో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

నమాజు వేళలు



ఫజర్	ఉదయం	5.50	గం.
జొహర్	మధ్యాహ్నం	1.30	గం.
అసర్	సాయంత్రం	4.15	గం.
మగరిబ్	సాయంత్రం	5.42	గం.
యిషా	రాత్రి	8.15	గం.



ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:



స్వర్ణలత శిష్య బృందం నృత్యం

శ్రీవారికి విశేష పూజలు



స్వర్ణలత కూచిపూడి నృత్యం

ఆర్‌ఆర్‌పేట(ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ఆర్‌ఆర్‌పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహోత్సవాల సందర్భంగా స్వామి వారికి సోమవారం విశేష పూజలు చేశారు. సంస్కృత అధ్యాపకుడు మైలవరపు లక్ష్మీనరసింహం యోగవాశిష్టం ప్రవచనాలు చేశారు. అన్నవరం గ్రామానికి చెందిన ఇంద్రగంటి త్యాగరాజు బృందం గానం చేసిన సంకీర్తనలు అలరించాయి. నాట్యాచారిణి బి.స్వర్ణలత, ఆమె శిష్యబృందం చేసిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్, ఛైర్మన్ శలా మాణిక్యాలరావు, ధర్మకర్తలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వరాహమూర్తిగా వాసుదేవస్వామి దర్శనం




ఆదిశ్వేతవరాహమూర్తి రూపంలో శ్రీవాసుదేవస్వామి

పవర్‌పేట, అగ్రహారం (ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పవరుపేటలోని శ్రీవాసుదేవ ఆలయంలో స్వామివారిని సోమవారం ఆదిశ్వేత వరాహావతార మూర్తిగా అలంకరించారు. అర్చకుడు కందుకూరి విజయకుమార్ ఆధ్వర్యంలో తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. రాత్రి సహస్రదీపాలంకరణ సేవ నిర్వహించారు. ఈవో ఎ.రవిశంకర్, ఛైర్మన్ యర్రంశెట్టి సుమన్, ధర్మకర్తలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

★ అగ్రహారంలోని జనార్దనస్వామి ఆలయంలో స్వామిని శ్రీనరసింహావతారమూర్తిగా అలంకరించారు. అర్చకుడు వంగల పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సహస్రనామార్చన చేశారు. గోదాదేవి అమ్మవారిని మేళతాళాలతో నగరంలో ఊరేగించారు.

కిటకిటలాడిన ఆలయాలు

సత్రంపాడు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ నగరంలోని పలు ఆలయాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. ఆర్‌ఆర్‌పేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, పత్తేబాదలోని కనకదుర్గమ్మ, అగ్రహారంలోని జనార్దనస్వామి ఆలయం, సత్రంపాడులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్లను విశేషంగా అలంకరించారు. పూజలు నిర్వహించారు.



సత్రంపాడులో విఘ్నేశ్వరస్వామి



పత్తేబాదలో కనకదుర్గమ్మ



ఆర్‌ఆర్‌పేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

మరోసారి ప్రజల ముందుకు..!

నేటి నుంచి 'జన్మభూమి- మా ఊరు'



ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: అయిదో విడత 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం ద్వారా మరోసారి ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల ముందుకు రానున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుంచి గ్రామ సభలు ప్రారంభం కానున్నాయి. ఏలూరు మండల పరిధిలో 2న చొదిమెళ్ల, తంగెళ్లమూడి, కొమడవోలు, 3న శనివారపుపేట, సత్రంపాడు, 4న వెంకటాపురం, మల్కాపురం, పోణంగి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ సభ ద్వారా ప్రజల నుంచి అర్జీల స్వీకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

అధికారుల పర్యవేక్షణలో..

జన్మభూమి మా ఊరు కార్యక్రమాల పర్యవేక్షణ కోసం మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ఏలూరు మండలానికి జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి రవికుమార్ నియమితులయ్యారు. అలాగే గ్రామాల వారీగా మండల అధికారుల నేతృత్వంలో కమిటీలను కూడా నియమించారు. చొదిమెళ్ల, శనివారపుపేట, వెంకటాపురం, మల్కాపురం గ్రామాలకు ఎంపీడీవో మురళీగంగాధర్, తంగెళ్లమూడి, సత్రంపాడు, పోణంగి గ్రామాలకు తహశీల్దార్ చంద్రశేఖర్, కొమడవోలుకు మండల ఇంజినీరింగ్ అధికారి బాపిరాజులు పర్యవేక్షణాధికారులుగా వ్యవహరిస్తారు. ఈ సభలకు స్థానిక ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. వీరితో పాటు బృంద సభ్యులుగా ఉన్న వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొంటారు. గత జన్మభూమి కార్యక్రమాల్లో స్వీకరించిన అర్జీలు, వాటి పరిష్కార చర్యలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షిస్తారు.

సభలకు విస్తృత ఏర్పాట్లు..

గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆటలపోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఇళ్ల పట్టాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, చంద్రన్న బీమా క్లెయిమ్ చెక్కులు, వివిధ ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. అధికారులతోపాటు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొంటారు. మండలస్థాయి బృందం ఆధ్వర్యంలో ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తారు. గ్రామ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, సమాజ వికాసం, కుటుంబ వికాసంపై అంశాలను వివరిస్తారు. గ్రామాల్లో ప్రజలకు కల్పిస్తున్న పది మౌలిక సదుపాయాలు, వివిధ కార్యక్రమాలను అమలు చేసే తీరును బట్టి స్టార్ రేటింగ్ ఇవ్వనున్నారు.

అంతు చిక్కని లెక్కలు..

ఏలూరు మండలంలో గత నాలుగు విడతల్లో జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి 12,857 అర్జీలు స్వీకరించారు. వీటిలో కేవలం 505 మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు లెక్కల్లో చూపుతున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరం చుట్టూ విస్తరించి ఉన్న వెంకటాపురం, సత్రంపాడు, తంగెళ్లమూడి, శనివారపుపేట, కొమడవోలు, చొదిమెళ్ల, పోణంగి, మాదేపల్లి, చాటపర్రు తదితర గ్రామాల్లో వేలాది మంది ఇళ్లస్థలాలు, పింఛన్లు, బ్యాంకు రుణాలు, గృహనిర్మాణం తదితర అంశాలపై అర్జీలు సమర్పించారు. కేవలం ఇళ్లస్థలాలు కోసమే సుమారు 5 వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏలూరు నగర పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు చుక్కల్లో ఉండటంతో ఎవరికీ స్థలాలు మంజూరు కాలేదు. కానీ అధికారులు మాత్రం 505 అర్జీలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు గణాంకాల్లో చూపుతున్నారు. చాలా మంది పేదలు మురుగుకాలువలు, పంటకాలువల వెంబడి, పోరంబోకు భూముల్లో పాకలు నిర్మించుకుని ఉంటున్నారు. కొల్లేరు లంక గ్రామాల్లో ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆ ప్రాంత ప్రజలు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఏటా జన్మభూమి కార్యక్రమాల్లో అర్జీలు ఇస్తూనే ఉన్నా ఈ అంశంలో ఎలాంటి పురోగతి కానరావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విధుల్లోనే వేడుకలు..!



అగ్నిమాపక కేంద్రం కూడలిలో డీఎస్పీకి కేకు తినిపిస్తున్న సీఐలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ఆరంభ సమయంలో విధుల్లో తలమునకలైన పోలీసు అధికారులు రహదారిపైనే వేడుకలు జరుపుకొన్నారు. గతనెల 31న రాత్రి బందోబస్తు విధుల్లో ఉన్న ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు, సీఐలు అడపా నాగమురళి, జి. మధుబాబు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావులు అగ్నిమాపక కేంద్రం కూడలి వద్ద వేడుకల్లో పాల్గొన్నారు. రహదారి పక్కన ఉంచిన జీపు వద్ద డీఎస్పీ కేకు కోసి సహచరులకు శుభాకాంక్షలు చెప్పారు.

పేకాట శిబిరంపై దాడి: 8మంది అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పేకాట శిబిరంపై త్రీటౌన్ పోలీసులు సోమవారం దాడి చేసి ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి రూ.43,840 నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొండపాడు గ్రామంలో పేకాటాడుతున్నారని సమాచారం రావడంతో సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై పైడి బాబు తన సిబ్బందితో వెళ్ళి దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో దొండపాడుకు చెందిన నరమామిడి దుర్గారావు, నరమామిడి నాగవెంకటేశ్వరరావు, శనివారపుపేటకు చెందిన కొండపునేని మురళీకృష్ణ, నీలు నాగేశ్వరరావు, పరసా శివనాగేశ్వరరావు, ఆర్‌ఆర్‌పేటకు చెందిన రెట్లపల్లి అజయ్, పాలగూడేనికి చెందిన నాగులపల్లి చినపేరయ్య, తంగెళ్ళమూడికి చెందిన గంబేరి దుర్గాప్రసాద్‌లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: ఆర్డీవో

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరు డివిజన్‌లో ఈనెల 2 నుంచి 11 వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో జి.చక్రధరరావు తెలిపారు. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి 'మీకోసం' కార్యక్రమాన్ని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గ్రామాల వారీగా జన్మభూమి గ్రామసభలు నిర్వహించేందుకు షెడ్యూలు రూపొందించినట్లు చెప్పారు. సభల నిర్వహణ కోసం ప్రత్యేధికారులను నియమించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విభాజకాన్ని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరు గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటపాడు మండలం రాయచర్లకు చెందిన గాడి సాయికృష్ణ (23) తాపీ పనులు చేస్తుంటారు. ఆయన గతనెల 31న ఏలూరు బావిశెట్టివారిపేటలో బంధువుల ఇంట్లో దిన కార్యానికి హాజరయ్యారు. ఆ రోజు రాత్రి అక్కడి యువకులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున తన బంధువైన బావిశెట్టివారిపేటకు చెందిన చామంటి నాగేంద్రకుమార్‌తో కలిసి రాయచర్ల వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పైకి వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు నాగేంద్రకుమార్‌కు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతున్నారు. ఏలూరు గ్రామీణ ఎస్సై నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలిన గాయాలతో వివాహిత మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ వివాహిత కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం చిరివాడకు చెందిన వరలక్ష్మి(25), ఏలూరు ఆర్‌ఆర్‌పేటకు చెందిన మేడిపల్లి జాన్ తంబి దంపతులు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. పండగ సందర్భంగా వరలక్ష్మి ఇటీవల తన పుట్టింటికి వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున ఇంటి ముందు చలిమంట కాగుతుండగా వరలక్ష్మి ధరించిన నైటీకి మంటలంటుకున్నాయి. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆమెను కుటుంబీకులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఆమె మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	మళ్లీ రావ..
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

రాట్నాలమ్మ ఆలయానికి రూ10,116 విరాళం

పెదవేగి,న్యూస్‌టుడే: రాట్నాలమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఏలూరు నరసింహారావు పేటకు చెందిన ఎల్‌.శ్రీనివాసనాయుడు ఆయన కుటుంబ సభ్యులు రూ10,116 విరాళం సమర్పించారు. ఈ మొత్తాన్ని సోమవారం అమ్మవారి సన్నిధిలో ఆలయ ఛైర్మన్‌ రాయల భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్‌లకు అందజేశారు.

గుణవంతురాలైన స్త్రీ భగవంతుడిచ్చే అద్భుతమైన ప్రకాశం. ఆప్రకాశంతో ఈ ప్రపంచమంతటినీ వెలుగుతో నింపేస్తుంది.
- రవీంద్రనాథ్‌ ఠాగూరు

సమగ్ర ప్రగతే లక్ష్యం

రూ.760 కోట్లతో స్మార్ట్‌సిటీ పనులు: ఎమ్మెల్యే

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: సమగ్ర ప్రగతే లక్ష్యంగా ఏలూరును స్మార్ట్‌ సిటీగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే రూ.760 కోట్ల విలువైన పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుంచి అభివృద్ధికి నోచుకోని నగరాన్ని స్మార్ట్‌ సిటీగా తీర్చిదిద్దడానికి ఎంపీ మాగంటి బాబు, తాను, నగర మేయర్‌ నూర్జహాన్‌ ఎంతో కష్టపడి నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ పనులన్నీ త్వరలోనే ప్రారంభించి 2019 నాటికల్లా ఏలూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. గత మూడేళ్లలో నగరంలో రూ. 150 కోట్ల విలువైన పనులు పూర్తిచేశామన్నారు. కార్పొరేషన్‌ పరిధిలో రూ. 50 కోట్ల వ్యయంతో రహదారులను నిర్మించినప్పటికీ ఆర్‌అండ్‌బీ రోడ్లు దెబ్బతినటంతో కొంత ఇబ్బంది నెలకొందన్నారు. వాటిని కూడా పునరుద్ధరించి రహదారి వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్‌ నూర్జహాను మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కో ఆప్షన్‌ సభ్యుడు ఎస్‌ఎంఆర్‌ పెదబాబు, విప్‌ గూడవల్లి వాసు, ఏలూరు మార్కెట్‌ యార్డు ఛైర్మన్‌ పూజారి నిరంజన్‌, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున ప్రజలు, తెదేపా కార్యకర్తలు తరలివచ్చారు.



ఎమ్మెల్యే బడేటి బుజ్జికి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్‌ నూర్జహాన్‌, పెదబాబు దంపతులు

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు నగర వాసులంతా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఏలూరు నగర మేయరు షేక్‌ నూర్జహాన్‌, పెదబాబు దంపతులు ఆకాంక్షించారు. పవర్‌పేటలో మేయర్‌ క్యాంప్‌ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మేయర్‌ నూర్జహాన్‌ భారీ కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌ నాయుడు పోతురాజు, మాజీ డిప్యూటీ మేయరు చోడే వెంకటరత్నం, కమిషనర్‌ ఎ.మోహనరావు, పలువురు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉంటే రోగాలు మటుమాయమవుతాయని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం ఆయన ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రోగులను పరామర్శించి ఏకష్టమొచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలు, శుభకార్యాలకు ఎంతోమంది విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేస్తారని.. దానిని తగ్గించి పేదలకు, రోగులకు కేటాయిస్తే ఆత్మ సంతృప్తి పొందవచ్చన్నారు.

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏలూరు యూటీఎఫ్‌ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సూర్యారావు పాల్గొని కేకు కోశారు. యూటీఎఫ్‌ రాష్ట్ర అధ్యక్షుడు సాబ్జీ తదితరులు పాల్గొన్నారు.



బి. తులసి సాహితి, ఏలూరు, అగ్రహారం



సమావేశంలో మాట్లాడుతున్న పుండరీకాక్షుడు

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్‌ పార్టీ లీగల్‌సెల్‌ జిల్లా ఛైర్మన్‌ పుండరీకాక్షుడు, డీసీసీ కార్యదర్శి దండుబోయిన చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌ నాయకత్వాన్ని బలపరిచి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అంతా సమష్టిగా పనిచేయాలన్నారు.

వైకాపా బలోపేతానికి కృషి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేసి 2019 సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ఎమ్మెల్సీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్‌ చెప్పారు. సోమవారం ఏలూరులోని వైకాపా కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆళ్లనాని కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్ఠంగా ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు వైకాపాను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆళ్లనానిని గజమాలతో సత్కరించారు.



ఆళ్లనానిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే:

★ ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో తంగెళ్లమూడి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

★ బహుజన టీచర్స్‌ అసోసియేషన్‌ డైరీ, క్యాలెండర్లను సంయుక్త కలెక్టర్‌ పులిపాటి కోటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకలు సోమవారం ఆవిష్కరించారు. అసోసియేషన్‌ సభ్యులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏలూరు వన్‌టౌన్‌ ప్రాంతంలో సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసున్న గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వన్‌టౌన్‌లోని బావిశెట్టివారిపేట కోడేలు వంతెన వద్ద మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నాగేంద్రప్రసాద్‌ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియకపోడంతో మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.



మృతి చెందిన వ్యక్తి



క్రీడాకారులతో సీఆర్‌ఆర్‌ విద్యాసంస్థల ప్రతినిధులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: గత నెలాఖరులో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో స్థానిక సీఆర్‌ఆర్‌ పాలిటెక్నిక్‌ కళాశాల విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారని కళాశాల ప్రధానాచార్యుడు వరప్రసాద్‌ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను సీఆర్‌ఆర్‌ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, దుర్గారావు తదితరులు సోమవారం అభినందించారు.

క్రైస్తవ మందిరాల్లో సందడి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను క్రైస్తవ సోదరులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏలూరులో ఆర్‌సీఎం చర్చిలతో పాటు, ఐసీఎం, మన్నా, సీఎస్‌ఐ, రక్షణ సైన్యం చర్చిల్లో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రార్థనలు జరిపారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలుగజేయాలని ఆకాంక్షించారు.



మన్నా చర్చిలో గీతాలు ఆలపిస్తున్న యువత



లూథరన్‌ చర్చిలో విశ్వాసులు


గోపాలపురం

ఆశయాలు, లక్ష్యాలు తరచూ మార్చుకునేవారు చివరికి ఏమీ సాధించలేరు.





భవాని, దేవరపల్లి మండలం





కె.విమల, త్యాజంపూడి, దేవరపల్లి మండలం

ప్రత్యేకాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

దేవరపల్లి, న్యూస్‌టుడే: గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రత్యేకాధికారులతో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 2 నుంచి జన్మభూమి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జన్మభూమి గ్రామసభల్లో వచ్చే సమస్యలను, అర్జీలను ఎప్పటికపుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని సూచించారు.

అంతర పంటల సాగు.. లాభాలు బాగు

- ఏడాదికి రెండు పంటలు.. అధిక ఆదాయం
- 70 వేల ఎకరాల ఉద్యాన తోటల్లో సాగు



నల్లజర్ల: నిమ్మలో అంతర పంటగా వంగ సాగు

నల్లజర్ల, న్యూస్‌టుడే

మెట్ట ప్రాంతంలో అంతర పంటల సాగు అధికమవుతోంది. ముఖ్యంగా నల్లజర్ల మండలంలో గత ఐదేళ్లుగా ఉద్యాన తోటల్లో రైతులు అంతర పంటలను సాగుచేస్తూ ఏడాదికి రెండు పంటలు పండిస్తూ లాభాలు గడిస్తున్నారు. మెట్ట ప్రాంతంలో నీటి వనరులు తక్కువ. నీటి ఆధారిత ప్రాంతంలో వరి సాగు చేస్తుండగా.. అనేక మంది ఆయిల్‌పామ్, కొబ్బరి, నిమ్మ తదితర తోటలను సాగు చేస్తున్నారు. వాటిల్లో అంతర పంటలుగా మొక్కజొన్న, ఇతర కూరగాయ పంటలను పండిస్తూ అనదపు ఆదాయాన్ని పొందుతున్నారు.

గోపాలపురం నియోజక వర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం. నియోజకవర్గంలోని నల్లజర్ల, ద్వారకాతిరుమల, గోపాలపురం, దేవరపల్లి మండలాల రైతులు అంతర పంటలపై దృష్టి సారిస్తున్నారు. ఆయిల్‌పామ్, కొబ్బరి, నిమ్మ తదితర ఉద్యాన తోటల్లో అంతర పంటల సాగు చేస్తున్నారు. ఇలా దాదాపు 70 వేల ఎకరాల్లో అంతర పంటలు వేస్తున్నారు. దాళ్వాలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో మొక్కజొన్నను అంతర పంటగా సాగు చేస్తున్నారు.

15 రకాల పంటల సాగు

కొబ్బరి, నిమ్మ, ఆయిల్‌పామ్ తోటల్లో దాదాపు 15 రకాలను అంతర పంటలుగా సాగుచేస్తున్నారు. **ఆయిల్ పామ్**లో చెరకు పండిస్తుండగా.. కొబ్బరి, **నిమ్మ** తోటల్లో ఆరుతడి పంటలైన మినుము, పెసర, మొక్కజొన్న, **కొబ్బరి**లో కోకో, కూరగాయలు సాగుచేస్తున్నారు. గాలి, వెలుతురు వచ్చేందుకు ఆస్కారం ఉండటంతో ఆ తోటల్లో ఆరుతడి పంటల సాగుకు అనుకూలంగా ఉంటోందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

అంతర పంటల సాగు (ఎకరాల్లో) ..

మండలం	ఆరుతడి పంటలు	నిమ్మలో..	ఆయిల్‌పామ్‌లో..	కొబ్బరిలో..
నల్లజం	15,000	3,000	8,000	4,000
ద్వారకాతిరుమల	22,000	5,000	10,000	7,000
దేవరపలి	18,000	6,000	7,000	5,000
గోపాలపురం	25,000	15,000	5,000	5,000



ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా మొక్కజొన్న సాగు

ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ

అంతర పంటల సాగుకు ఖర్చు.. నీటి తీరువా తక్కువగా ఉండటంతో పాటు అధిక ఆదాయం వస్తుందని రైతులు అంటున్నారు. ఎకరానికి ఖర్చు పంటల వారీ సగటున రూ. 20 అవుతుండగా ఆదాయం రూ.40 వేల వరకు వస్తుందని చెబుతున్నారు. అందుకే అంతర పంటల సాగుపై మొగ్గు చూపుతున్నట్టు వివరిస్తున్నారు.

ప్రభుత్వం రాయితీలు అందిస్తోంది

ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగుకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోంది. నాలుగేళ్ల వరకు ఎరువులు తదితర ఖర్చులను అందిస్తోంది. వ్యవసాయ శాఖ కూడా రాయితీపై డ్రిప్ వంటి పరికరాలను అందిస్తోంది. ఫలితంగా రైతులు అంతర పంటలను ఎక్కువగా సాగుచేస్తున్నట్లు **మండల వ్యవసాయాధికారి బి.సోమశేఖర్** తెలిపారు.

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి గ్రామోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిరోజు ద్వారకాతిరుమల క్షేత్రంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం తొళక్కం వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఊరేగింపుగా గ్రామంలోకి వచ్చిన స్వామికి భక్తులు కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు.



గ్రామోత్సవంలో స్వామి వారు

శ్రీవారి ట్రస్టుకు రూ.50 వేల విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఓ దాత రూ.50 వేల విరాళం అందజేశారు. ఉంగుటూరు మండలం పెదవుటపల్లికి చెందిన కేసన శేఖర్ వాసు తన తల్లిదండ్రులు రాము, ప్రసూనాంబ పేరున విరాళాన్ని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు సోమవారం అందజేశారు. ఈఓ దాతను అభినందించి ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.

చౌక బియ్యం దుకాణం ప్రారంభం

ఎం.నాగులపల్లి (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో ప్రజలకు నాణ్యమైన బియ్యం చౌకగా ఇచ్చేందుకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుకాణాన్ని స్థానిక సర్పంచి తూంపాటి సుధీర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాష్ట్ర రైతు సంఘం నేత కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ వెంకటకృష్ణారావు హాజరై మాట్లాడుతూ రైతుకు వచ్చే ధరకు మార్కెట్‌లో వినియోగదారులకు ఇచ్చే ధరకు వ్యత్యాసం తగ్గించి నాణ్యమైన బియ్యం రైతు సంఘం సొసైటీ ద్వారా అందించడం అభినందనీయమన్నారు. దుకాణం ద్వారా నాణ్యమైన బియ్యాన్ని చౌకగా ఇవ్వడం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.లింగరాజు మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నిత్యావసర సరకుల ధరలు నిలకడలేక ఆకాశాన్నంటుతున్న తరుణంలో చౌక బియ్యం దుకాణంతో నెలకు ఒక కుటుంబానికి రూ.150 ఆదా అవుతుందన్నారు.



దుకాణాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి సుధీర్

ఈ కార్యక్రమంలో తూంపాటి రాఘవేంద్రరావు, పూర్ణచంద్రరావు, పి.సిద్ధిరాజు, పి.నాగరాజు, టి.మురళీ, త్రినాథ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడి

గోపాలపురం, న్యూస్‌టుడే: కోడిపందేలు వేస్తున్న వారిపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై యు.లక్ష్మినారాయణ తెలిపారు. మండలంలోని వాదాలకుంట గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తునారన్న సమాచారం మేరకు దాడి చేసి రూ.1140 నగదు, నాలుగు మోటారుసైకిళ్లతో పాటు ఐదుగురిని పట్టుకున్నామన్నారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

గుణ్ణంపల్లి (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో కోడిపందేల స్థావరంపై ఎస్సై ఐ.వీర్రాజు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి రూ.2150 నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

వైభవంగా స్వామివారి ఊరేగింపు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ధనుర్మాసం ఉత్సవాల సందర్భంగా కామవరపుకోట వీరభద్రస్వామి గ్రామోత్సవం సోమవారం కనులపండువగా సాగింది. మంగళవాయిద్యాల నడుమ నంది వాహనంపై భద్రకాళి అమ్మవారిని, వీరభద్రస్వామిని ఊరేగించారు. స్వామిని దర్శించుకున్న భక్తులు పండ్లు, పూలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

నేటినుంచి జన్మభూమి గ్రామసభలు

గోపాలపురం, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి గ్రామ సభలు ఉంటాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన కేకు కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగళవారం వెంకటాయపాలెంలో ఎంపీడీఓ, కోమటికుంటలో తహశీల్దార్, రాజంపాలెంలో ఈవోపీఆర్‌డీల అధ్యక్షతన జరిగే జన్మభూమి సభల్లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, నూతన పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది మహేష్, శ్రీనివాస్, మాధవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి-మాఊరు కార్యక్రమ నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. దేవరపల్లి మండలం బందపురం, గౌరీపట్నం గ్రామాల్లో 2న నిర్వహించే గ్రామ సభలకు మండల స్థాయి అధికారులు పాల్గొంటారు.



పంపిణీకి సిద్ధంచేసిన కొత్త రేషన్‌కార్డులు

సినిమా

దేవరపల్లి

రామ్‌నాథ్	ఒక్క క్షణం
శ్రీత్రినాథ్	ఎంసీఎ

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణస్క్రీన్స్2	జుమాంజీ

గోపాలపురం

మీకోసంలో 10 అర్జీలు దాఖలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండల తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 10 అర్జీలు దాఖలయ్యాయి. పది అర్జీలు కూడా ఇళ్ల స్థలాల కోసం అందజేసినవేనని తహశీల్దారు వై.రవి కుమార్ తెలిపారు.



అభిరుచి ఖజానా!

★ వివిధ దేశాల కరెన్సీ, నాణేల సేకరణ

★ ఇదీ చిరుద్యోగి హర్షవర్ధన్ ఘనత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

అతనో చిరుద్యోగి.. ప్రవృత్తి వివిధ దేశాల కరెన్సీ నోట్లు, నాణేల సేకరణ.. ఇలా వివిధ దేశాల కరెన్సీని సేకరించారు. ఈ అభిరుచే ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. విద్యార్థులకు ఎక్కడ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేసినా నాణేలతో ప్రత్యక్షం అవుతారు. అతనే ద్వారకాతిరుమలకు చెందిన హర్షవర్ధన్ ముక్కు.

ఎన్నో ఏళ్ల కిందటి నాటి నాణేలూ ఆయన ఖజానాలో ఉన్నాయి. తనకు పరిచయమున్న మిత్రుల వద్ద నుంచి, విదేశాల్లో ఉంటున్న బంధువుల వద్దనుంచి వివిధ దేశాల కరెన్సీ నోట్లు, నాణేలను సేకరిస్తున్నారు. పాఠశాల స్థాయి ప్రదర్శనలో ప్రదర్శితమైన వివిధ దేశాల నాణేలను చూసి, ఆ స్ఫూర్తితో చదువుతో పాటు చిన్నప్పటి నుంచి నాణేలా సేకరణపై ఎంతో ఆసక్తిని పెంచుకున్నారు. ఎంతో ఉత్సాహంగా విలువైన నాణేలను సేకరించారు.

మన దేశానికి చెందిన అతి పురాతన నాణేలను సేకరించారు. ఇందుకు స్నేహితులు, కుటుంబ సభ్యులు ప్రోత్సహించారు. మనదేశం నాణేలు మాత్రమే కాకుండా వివిధ దేశాల నాణేలను నేటికీ సేకరిస్తూనే ఉన్నారు. అమెరికా, ఐరోపా, ఆసియా ఖండాలలోని 20 దేశాలకు చెందిన విలువైన నాణేలను సేకరించారు.

బీటెక్ పూర్తి చేసి ఒక సంస్థలో ఉద్యోగం చేస్తున్నా ఈ అలవాటును మరువలేదు. ప్రస్తుతం చెలామణిలో లేని భారత నాణేలనూ అపురూపంగా దాచారు. దమ్మిడి, అణాలు.. ఇలా తన దగ్గర ఉన్న నాణేలు, స్టాంపులను పాఠశాలల్లో ప్రదర్శిస్తుంటారు. భావితరాల వారికి ఈ చారిత్రక సంపదను పరిచయం చేయడమే తన ప్రధాన ఉద్దేశమని అంటున్నారు హర్షవర్ధన్.



వివిధ దేశాల కరెన్సీ నోట్లు



వివిధ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు, నాణేలు



హర్షవర్ధన్

కంది సాగు.. భలే బాగు



దేవరపల్లి, న్యూస్‌టుడే: మండలంలో కంది సాగు ఆశాజనంగా ఉంది. కంది మొక్కలు పూత దశలో ఉన్నాయి. వరిచేల గట్లపై పెంచిన గట్టు కంది మొక్కల నిండా పూలతో కళకళలాడుతున్నాయి.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: గోపాలపురం నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును దేవరపల్లిలోని ఆయన నివాసం వద్ద నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ఎంపీపీ శ్రీకాకొళపు వెంకటనరసింహారావు, జడ్పీటీసీ సభ్యురాలు కొయ్యలమూడి సుధారాణి, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్లు ముళ్లపూడి వెంకట్రావు, గడా మురళీఅజిత్‌కుమార్, కె.వి.కె. దుర్గారావుల ఇళ్ల వద్దకు పలువురు అధికారులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాజంపూడి సర్పంచి పట్టపు శెట్టి ఏడుకొండలు, తెదేపా నాయకులు అనిశెట్టి ప్రభాకరరావు, కాళ్ల వెంకటరత్నం, లక్ష్మణరావులు భీమవరం వెళ్లి ఎంపీ తోట సీతారామలక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యేకు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

నూతన సంవత్సర వేడుకల విషయంలో దేవరపల్లి మండలం పల్లంట్ల జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రరావు, ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారు. వృథాగా పడేసే పూలబొకేలు కాకుండా పర్యావరణానికి మేలుచేసే విధంగా మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత ఇలా అందరూ కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. ద్వారకాతిరుమల మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు కూరాకుల బుజ్జి, కూనపాము రామారావు, జుత్తిక శ్రీనులు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, జడ్పీ ఛైర్మన్ బాపిరాజులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నల్లజర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులకు పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. నల్లజర్లలో జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు నివాసానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, అధికారులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు యువత మండలాధ్యక్షుడు పాతూరి రమేష్, పాతూరి ఆదినారాయణ తదితరులు జడ్పీ ఛైర్మన్ బాపిరాజు, ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, తెదేపా మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐ.వి.సత్యం

అదనపు పనిభారాన్ని తగ్గించాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు అదనపు పనిభారాన్ని తగ్గించి ప్రభుత్వ విద్యాభివృద్ధికి కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఐ.వి.సత్యం ప్రభుత్వాన్ని కోరారు. నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా సోమవారం యూటీఎఫ్ మండల శాఖ సమావేశం నల్లజర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐ.వి.సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను చదువు చెప్పేందుకే కాకుండా అనేక పనులకు వాడుకుంటోందన్నారు. ఫలితంగా విద్యాప్రమాణాలు మెరుగుపడటం లేదని అన్నారు. అలాగే ప్రభుత్వ లక్ష్యం పూర్తికావడంలేదన్నారు. పాఠశాలల్లో ఆటస్థలాల అభివృద్ధి బాధ్యతలను ఉపాధ్యాయుల నుంచి తప్పించాలన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగస్వాములు అవుతారు కానీ పూర్తి బాధ్యతలు తీసుకోరన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండుచేస్తూ డివిజన్ స్థాయిలో ఈనెల 9న నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి సి.హెచ్.ఎస్.ఎస్ మనోహర్‌కుమార్, గౌరవాధ్యక్షుడు ప్రత్తిపాటి మురళీధర రావు, ఎస్.ఎం.ఆలీసాహెబ్, పి.వి.అప్పారావు, గుజ్జుల చిట్టిబాబు, ఎస్.సత్యనారాయణ, ఎన్.భవాని, అసోసియేట్ అధ్యక్షుడు కె.జె.డి.వి. ప్రసాద్, పి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనాడు వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబర్లకు పంపవచ్చు.

గోపాలపురం	99124 10019
దేవరపల్లి	80085 74493
ద్వారకాతిరుమల	76759 19087
నల్లజర్ల	80085 52716

పేద కుటుంబాలకు భరోసా!

కొత్తగా 2400 పింఛన్లు, 800 రేషన్ కార్డుల మంజూరు

దేవరపల్లి, న్యూస్‌టుడే: సామాజిక భద్రత పింఛన్లు, రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని పేదలకు కొత్తగా 2400 పింఛన్లు, 800 రేషను కార్డులు అందజేయనుంది. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఒక్కో మండలానికి 600 చొప్పున సామాజిక భద్రత పింఛన్లు మంజూరయ్యాయి. వీటిలో మండలానికి 500 చొప్పున 2000 పింఛన్లు అధికార పార్టీ నాయకుల సిఫారసుల ఆధారంగా మంజూరు చేస్తారు. మండలానికి 100 చొప్పున నాలుగు వందల పింఛన్ల లబ్ధిదారులను ఎంపిక చేసే విచక్షణాధికారాన్ని మండల ప్రత్యేకాధికారులకు ఇచ్చారు. ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి- మాఊరు గ్రామసభలకు వచ్చే నిరుపేదలను గుర్తించి వారిని ఎంపికచేయాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. రేషను కార్డులు మండలానికి 200 చొప్పున నాలుగు మండలాలకు 800 మంజూరు అయ్యాయి. వీటిలో మండలానికి 100 చొప్పున 400 కార్డులను నాయకుల సిఫారసుల ఆధారంగా, మండలానికి 100 చొప్పున 400 కార్డులను మండల ప్రత్యేకాధికారుల విచక్షణ మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.

టీఎన్‌యూఎస్ దైనందిని ఆవిష్కరణ

దేవరపల్లి, న్యూస్‌టుడే: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యూఎస్) దైనందిని, కాలమానినిలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఆ సంఘ దేవరపల్లి మండల శాఖ నాయకులు గద్దే కృష్ణారావు, ఎం.మార్టిన్ బాబు, ఎన్.ఆనందరావు, ఎస్.సుధీర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంగిడిగూడెం (ద్వారకాతిరుమల): ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెంలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ కాలమానిని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. దైనందినిని జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి ద్వారకాతిరుమలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ జిల్లా కార్యదర్శి రమణారావు, ఎంఈఓ రామకృష్ణ, బి.గంగరాజు, పరసా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని పద్మశ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ నుంచి మంగళవారం పల్లంట్ల, గౌరీపట్నం, దేచర్ల, పోతవరం, గొల్లగూడెం, గోపాల పురం, పెద్దాపురం, చిట్యాల, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి, వేళ్లచింతల గూడెం, వాదాలకుంట, వెదుళ్లకుంట, గుడ్డిగూడెం, భీమోలు, తొక్కిరెడ్డిగూడెం, సూర్యనారాయణపురం గ్రామాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తారు.

కొవ్వూరు

ప్రత్యేకాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

దేవరపల్లి, న్యూస్‌టుడే: గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రత్యేకాధికారులతో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 2 నుంచి జన్మభూమి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జన్మ భూమి గ్రామసభల్లో వచ్చే సమస్యలను, అర్జీలను ఎప్పటికపుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని సూచించారు.

జన్మభూమి ప్రత్యేకాధికారిగా రాఘవయ్య

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారిగా ఐఎఫ్ఎస్ పి.సుబ్బయ్య రాఘవయ్య నియమితులైనట్లు తహశీల్దారు సీహెచ్.రవికుమార్ చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో జరిగే గ్రామసభల్లో ఆయన పాల్గొంటారని అన్నారు.

అక్కడ విధి నిర్వహణ గడిగడి గండం

కొవ్వూరు గ్రామీణ, న్యూస్‌టుడే

పశ్చిమకు ముఖద్వారంగా, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న కొవ్వూరు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదపుటంచున సేవలు అందిస్తున్నాయి. వీటి పునర్నిర్మాణానికి, మరమ్మతులకు చేసిన ప్రతిపాదనలు దస్త్రాల గడప దాటడం లేదు. దీంతో ఉద్యోగులు గడిగడి గండంగా తమ విధులు నెరవేరుస్తున్నారు.

బ్రిటిష్ పరిపాలన హయాంలో 1897లో కొవ్వూరు పట్టణంలో అద్భుతమైన కట్టడాలను నిర్మించారు. ప్రస్తుతం ఈ కట్టడాల్లో తహశీల్దార్ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్‌తో పాటు రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు, ఉప ఖజానా కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల తహశీల్దార్ కార్యాలయానికి మరమ్మతులు చేపడుతున్నారు. కాని సుమారు 121ఏళ్లుగా సేవలందిస్తున్న ఈ కార్యాలయ భవనాలు..పూర్తిగా శిథిలావస్థకు చేరి అన్ని వైపులా వర్షం కారిపోతూ తడిసి ముద్దవుతోంది.

భయానక స్థితిలో విధులు

చినుకు పడితే భవనంపై నుంచి వర్షం కురిసి దస్త్రాలు తడిసి ముద్దవుతుండడంతో ఉద్యోగుల్లో ఎక్కడిలేని కంగారు, ఉరుకులు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పూర్తిగా చెమ్మగిల్లిన గోడలపై నుంచి చెట్లు కూడా పెరిగిపోతున్నాయంటే పరిస్థితి అవగతమవుతుంది. ముఖ్యమైన దస్త్రాలు ఉంచిన బీరువాల్లోకి, అరల్లోకి నీరు చేరిపోవడంతో అధికారులు తీవ్ర ఇబ్బందులను చవిచూస్తున్నారు.

శిథిలావస్థ భవనాలు ఇలా..

పట్టణంలోని శిథిల భవనాలకు అధికారులు నోటీసులు జారీ చేసిన వెంటనే పలువురు స్పందించారు. కొందరు శిథిల భవనాలను తొలగించుకోగా, మరికొందరు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి నివాసయోగ్యంగా మార్చుకున్నారు. 2007 ఆగష్టు 11న ఏడు ప్రభుత్వ కార్యాలయాలు, 20మంది ప్రైవేటు వ్యక్తుల ఇళ్లకు నోటీసులిచ్చారు. వీటిలో అయిదు భవనాలను తొలగించగా 13భవనాలకు మరమ్మతులు చేయించుకున్నారు. మిగిలిన భవనాలు కోర్టు పరిధిలో ఉన్నాయి.

శిథిల భవనాలకు కానరాని మోక్షం



అధ్వాన పరిసరాల్లో ట్రెజరీ కార్యాలయం



పురాతన భవనంలో పోలీస్ కార్యాలయం



కోర్టు భవనం

దస్త్రాలకు రక్షణ కరవు

ప్రభుత్వ వ్యవహారాలన్నిటికీ ఆధారం రెవెన్యూ దస్త్రాలే. అవి గల్లంతైనా, పాడైనా ప్రజల సేవలు గజిబిజిగా మారక తప్పదు. వీటిని రక్షించుకోవాలంటే భవన మరమ్మతులు ఒక్కటే దారి. ఈ దస్త్రాలను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నా పలు దస్త్రాలు వర్షపు నీటికి తడవక తప్పడం లేదు. అంతేకాక పలు కేసుల్లోని వాహనాలు సైతం ఈ భవనాల్లో ఉంచడంతో అవి కాస్తా తుప్పు పట్టి నాశనమవుతున్నాయి.



కార్యాలయంలో దస్త్రాల పరిస్థితి ఇలా..!

నివేదికలు పంపాం



ప్రభుత్వ ఉప ఖజానా కార్యాలయం పురాతన భవనం కావడంతో మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాము. అనుమతులు రాగానే పనులు చేపట్టే అవకాశం ఉంది.

- ఎం.సత్యనారాయణ, ఉప ఖజానాధికారి, కొవ్వూరు.

సమాజ వికాసానికి

జన్మభూమి సభలు

నేటి నుంచి పట్టణంలో నిర్వహణ



టి.నాగేంద్రకుమార్

బస్టాండు కూడలి (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : సమాజ వికాసానికి తోడ్పడే రీతిలో ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కమిషనర్ టి.నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 2 నుంచి పట్టణంలోని 23 వార్డులలో అయిదో విడత 'జన్మభూమి-మావూరు' గ్రామసభలు జరుగుతాయన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రోజువారీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సభలు జరుగుతాయన్నారు. ఆదర్శ వార్డును తీర్చిదిద్దే క్రమంలో అభివృద్ధి ప్రణాళిక, సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరు తదితర అంశాలకు ప్రాధాన్యమిస్తామన్నారు.

జన్మభూమి సభలు ఇలా..

పట్టణంలోని 23 వార్డుల పరిధిలో ఈనెల 2న ప్రారంభించే సభలు 9వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ కొనసాగుతుందన్నారు. వార్డుల వారీగా 2న 1, 2, 3 వార్డులలో, 3న 4, 5, 6 వార్డులు, 4న 7, 8, 9 వార్డులు, 5న 10, 11, 12 వార్డులు, 6న 13, 14, 17 వార్డులు, 7న 15, 16 వార్డులు, 8న 18, 19, 20 వార్డులు, 9న 21, 22, 23 వార్డులలో గుర్తించిన ప్రదేశాల్లో సభలు జరుగుతాయన్నారు. సభల నిర్వహణకు మూడు బృందాలను ఎంపిక చేశామని నాగేంద్రకుమార్ తెలిపారు. టీము లీడర్లుగా టీపీఎస్ పి.స్వరూపరాణి, ఎ.ఇ. పి.దుర్గాకిషోర్, మేనేజరు ఎస్.అచ్యుతరాజు వ్యవహరిస్తారని, ప్రతి బృందంలో 12 మంది సభ్యులు ఉంటారన్నారు.

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

శ్రీనివాసపురం (కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలో 5వ విడత 'జన్మభూమి మాఊరు' కార్యక్రమాలను మంగళవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో ఏ.రాము పేర్కొన్నారు. మొదటి రోజు ఆరికిరేవుల, కుమారదేవం గ్రామాలలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజలు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు తాడిపూడిలో..

తాడిపూడి(తాళ్లపూడి) న్యూస్‌టుడే: మండలంలోని తాడిపూడి గ్రామంలో ఈనెల 2న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో జ్యోతిర్మయి సోమవారం తెలిపారు. అయిదో విడతలో జరిగే ఈకార్యక్రమానికి పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వివరించారు. లబ్ధిదారులకు పింఛన్, రేషన్ తదితర సంక్షేమ పథకాలను అందజేస్తామని వివరించారు.

నేడు చాగల్లులో కూడా..

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లులో జన్మభూమి -మాఊరుకార్యక్రమాన్ని ఈనెల 2న నిర్వహిస్తామని ఎంపీడీవో కె.పురుషోత్తమరావు తెలిపారు. ఈకార్యక్రమానికి పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వివరించారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రత్యేక కార్యాచరణతో అర్జీల పరిష్కారం

ఆర్డీవో వై.సత్యనారాయణరావు



అర్జీని స్వీకరించి పరిశీలిస్తున్న ఆర్డీవో సత్యనారాయణరావు

ఆర్డీవో కార్యాలయం (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : విజ్ఞప్తులు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని కొవ్వూరు ఆర్డీవో వై.సత్యనారాయణరావు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన పలు అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. తన భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని సిద్ధాంతానికి చెందిన జుత్తిగ నాగేశ్వరరావు అర్జీ పెట్టుకున్నారు. తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని చాగల్లుకు చెందిన నడుపర్తి రామకృష్ణారావు కోరారు. రెవెన్యూ పరిధిలోని పలు అంశాలపై మండల అధికారులకు సత్యనారాయణరావు పలు సూచనలు చేశారు. పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలపై కార్యాచరణ రూపొందించాలన్నారు. మండల పరిధిలో వచ్చే అర్జీలు, ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారిణి ఎల్.దేవకీదేవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సినిమాలు

కొవ్వూరు

గాయత్రి	ఒక్క క్షణం
అనన్య	ఎంసీఏ

చాగల్లు

వెంకటకృష్ణ	ఏంజెల్
వెంకట్రామ	రాజా ది గ్రేట్

కొవ్వూరు

మితిమీరిన విశ్రాంతి అన్ని విధాలా అనర్థమే.
- నెహ్రూ

శ్రీవారి ట్రస్టుకు రూ.50 వేల విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఓ దాత రూ.50 వేల విరాళం అందజేశారు. ఉంగుటూరు మండలం పెదవుటపల్లికి చెందిన కేసన శేఖర్ వాసు తన తల్లిదండ్రులు రాము, ప్రసూనాంబ పేరున విరాళాన్ని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు సోమవారం అందజేశారు. ఈఓ దాతను అభినందించి ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ సాకారమే సంకల్పం

చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి

బాపూజీనగర్ (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే: నవ్యాంధ్ర ప్రగతిబాటన పయనించి.. ప్రగతి రవళి ఇంటింటికీ వెలుగులు తేవాలని పురపాలక ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి పేర్కొన్నారు. నియోజకవర్గ పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకను సోమవారం ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సాహాల మధ్య కేక్‌ను కత్తిరించి ఆమె అందరికీ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాధారాణి మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్-2018లో కొవ్వూరు పట్టణానికి పురస్కారం సాధించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ దిశగా చేపడుతున్న కార్యాచరణకు ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలోనే కొవ్వూరు పట్టణాన్ని హరితవనంగా తీర్చిదిద్ది స్వచ్ఛ సంకల్పాన్ని నెరవేరుస్తామన్నారు. దాతలు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించి సుందరీకరణ, పచ్చదనం, ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. పారదర్శకంగా అర్హులందరికీ సొంతింటి కలను నెరవేర్చి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. తెదేపానేత జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కాంక్షిస్తూ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. అధునాతన క్రీడాప్రాంగణం, ఈతకొలను, సుందరీకరణ వంటి పనులను ఈ ఏడాదిలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ టి.నాగేంద్రకుమార్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, పురపాలక సంఘంలోని అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బందితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.


నూతన సంవత్సర కేక్‌ను కోస్తున్న ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి

★ వైస్‌ఛైర్మన్ దుద్దుపూడి రాజారమేష్, మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కంఠమణి రామకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పొట్రు శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్నా, అర్బన్‌బ్యాంకు ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైకాపా నాయకుడు పరిమి హరిచరణ్ తదితరుల నివాసాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

★ ఆర్డీవో, డీఎస్పీ, పట్టణ, గ్రామీణ పోలీస్‌స్టేషన్లు, తహశీల్దారు, ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఉద్యోగులు, సిబ్బంది ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.


గంగిరెద్దులతో కళాకారులు

పండుగ అతిథులొచ్చారు...!

మొదలైన సంక్రాంతి సందడి

కొవ్వూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగల్లో సంక్రాంతి ప్రధానమైంది. డూడూ బసవన్నల డోలు సన్నాయి వాయిద్యాలు, వివిధ వేషధారణలు, అంతకు మించిన హరిదాసు రాగసంకీర్తనలతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ పండుగకు ఇప్పటి నుంచే వివిధ రకాల వేషధారణలలో కళాకారులు దేశ సంస్కృతిని మోసుకొని వచ్చేశారు. ఈ ఏడాది కొత్తగా పట్టణంలో కాశీ ఆవులు రావడంతో ప్రజలు భక్తితో వాటికి దాణాలు పెట్టి పూజలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ నాలుగు రోజులు తాము పొందే ఆనందానికి అంతు ఉండదని, ఎక్కడకు వెళ్లినా తమను ఎంతో ఆదరిస్తూ, సత్కారాలు చేస్తుంటారని పలువురు కళాకారులు న్యూస్‌టుడేకు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వచ్చే ఆదాయంతో తమ కుటుంబ అప్పుల బాధలు కొంత వరకూ తొలగిపోతాయని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.


కాశీ ఆవుల సందడి

సంక్రాంతి మాకో పెద్ద పండుగ



సంక్రాంతి పండుగ కళాకారులకు ప్రత్యేక పెద్ద పండుగ. ఈ పండుగకు బసవన్నలకు ప్రత్యేక స్థానముంది. అందుకే అందరూ నూతన వస్త్రాలతో బసవన్నలను అలంకరించి కళాకారులను సత్కరిస్తారు. మాకు ఆర్థిక ఇబ్బందులు కొంత తొలిగే అవకాశం ఉంటుంది.

- బి.ఏసు, కళాకారుడు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తాళ్లపూడి న్యూస్‌టుడే: తాళ్లపూడి మండలంలో నూతన వత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి ముందు రకరకాల రంగులతో ముగ్గులు వేశారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పల్కుతూ ముగ్గులు వేశారు. వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఒకరికొకరు గ్రీటింగ్‌కార్డులు, పండ్లు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కేక్‌కోసి వేడుకలను జరుపుకొన్నారు. కళాశాల, పాఠశాలలో నూతనసంవత్సర వేడుకలను నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.


ముగ్గులు వేస్తున్న చిన్నారులు

చాగల్లులో..

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లు మండలంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్‌కోశారు. పుష్పగుచ్ఛాలను అందించారు. ప్రతి ఇంటి ముందు రంగవల్లులను వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కోటి ఆశలతో నవ వసంతానికి స్వాగతం

ఆలయాలు, చర్చిల్లో సందడి

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : కొంగొత్త లక్ష్యాలు.. కోటి ఆశలతో ప్రజలు నవ వసంతంలోకి అడుగుపెట్టారు.. గత ఏడాది అనుభూతులను ఆస్వాదిస్తూ అందరికీ మేలు కలగాలని కోరుతూ 2018 ఏడాదిని ఘనంగా స్వాగతించారు. ఏడాది ప్రారంభం రోజున దేవుని ప్రార్థిస్తే శుభం కలుగుతుందన్నది ప్రజల నమ్మకం. పట్టణం, గ్రామీణంలోని ఆలయాలన్నీ సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, అయ్యప్పస్వామి, విజయదుర్గాదేవి, శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, పాతూరు శివాలయం, వరద గోపాలస్వామి, గోష్పదేశ్వరస్వామి, బసివిరెడ్డి పేట వేంకటేశ్వరస్వామి,ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతామూర్తులకు విశేషాలంకరణలు చేశారు. ఆలయాల్లో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.


విశేషాలంకరణలో సుందర గోవిందుడు

ప్రత్యేక ఆరాధనలు..

గత కాలమంతా కాచి కాపాడిన యెహోవా ఈ నూతన సంవత్సరంలో కూడా తోడై ఉండాలని క్రైస్తవ మత పెద్దలు బోధించారు. క్రిస్మస్, నూతన సంవత్సర సంబరాలను పట్టణంలోని క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. 2017 వీడ్కోలు సందేశాలను చదివి సోమవారం ఉదయం ప్రారంభ ప్రార్థనలు, నూతన సంవత్సరారాధనలు చేశారు. టౌన్‌చర్చి, క్రిస్టియన్‌పేట లూథరన్ చర్చి, బ్రిడ్జిపేట సువార్త నిలయం, ప్రవచన దేవుని సంఘం, గెత్సమనే, అగాపే మందిరాలతో పాటు వివిధ చర్చిలలో అధికసంఖ్యలో విశ్వాసులు ప్రార్థనల్లో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.


ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు


గోదావరిమాతకు మహానీరాజనం సమర్పిస్తున్న పండితులు, భక్తులు

నీరాజనంతో సమాజ సుభిక్షం

గోష్పదక్షేత్రం (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : గోదావరిమాతను అర్చించి నీరాజనాన్ని సమర్పించడంతో సమాజం సుభిక్షమవుతుందని గోదావరి నీరాజన సమితి అధ్యక్షులు కలిగొట్ల కృష్ణారావు పేర్కొన్నారు. పుష్యమాస పూర్ణిమ సందర్భంగా గోదావరికి 145వ మాసోత్సవ మహానీరాజన కార్యక్రమాన్ని సోమవారం ప్రదోష కాలంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధాన రేవులో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, గోదావరిమాతను శ్రీసూక్త విధానంలో పూజించి అష్టోత్తర శతనామావళితో అర్చించారు. పూజల అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య గోదావరిమాతకు మహానీరాజనం సమర్పించారు. కృష్ణారావుతో పాటు దీక్షితుల సత్య వెంకట సుబ్రహ్మణ్యం, కందుకూరి లక్ష్మీనరసింహశాస్త్రి, తుట్టగుంట భైరవమూర్తి దంపతులు పూజాకార్యక్రమాలు చేయించుకున్నారు. అనంతరం మహిళా భక్తులు జ్యోతులను వెలిగించి దీపోత్సవం, గోదావరిమాతకు కుంకుమ పూజలు చేశారు. పూజాకార్యక్రమాల అనంతరం వేదాశీర్వచన, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఇనగంటి ఉమారామారావు, కోడూరి విజయ, వై.వి.ఎస్.కామేశ్వరరావు, పులప సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పట్టణ కబుర్లు

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే

మూడుడాబాలవీధి : అనుసంధాన మార్గాల్లో సేకరించిన చెత్తాచెదారాలను వెంటనే తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బ్రిడ్జిపేట : శివారు వీధుల్లో కల్వర్టుల వద్ద మురుగు కదలకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. డ్రెయిన్ల ప్రక్షాళన పనులు చేపట్టాలని కోరుతున్నారు.

నరసాపురం

కేపీపాలెంసౌత్‌లో అన్న సమారాధన

కేపీపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: కేపీపాలెం సౌత్ ఉప్పులూరివారిమెరక ప్రాంతంలోని కోదండరామస్వామి ఆలయం వద్ద సోమవారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి 64వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి పలువురు భక్తులు హాజరై స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు.

పల్లె పాలనలో సాంకేతికతకు ప్రాధాన్యం

డీఎల్‌పీఓ మల్లికార్జునరావు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే



గ్రామ పంచాయతీల పాలనలో సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు డివిజనల్ పంచాయతీ అధికారి జి.మల్లికార్జునరావు తెలిపారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. డివిజన్‌లోని 205 పంచాయతీల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సంవత్సరంలో అమలు చేయనున్న పలు సాంకేతిక అంశాలను ఆయన 'న్యూస్‌టుడే'కు వివరించారు.

పంచాయతీల దైనందిన పాలనలో పలు సాంకేతిక అంశాలను అమలు చేసేందుకు జిల్లాను ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిందన్నారు. అందులో భాగంగా కలెక్టరు ఆదేశాలమేరకు డివిజన్‌లోని అన్ని పంచాయతీల్లో ఈ-పంచాయతీ పాలన చేపడుతున్నామన్నారు. బయోమెట్రిక్ ద్వారా పంచాయతీ సమావేశాల నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే పలు పంచాయతీల్లో పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. బయోమెట్రిక్ ద్వారా పంచాయతీ సమావేశాలను నిర్వహించి ఆన్‌లైన్‌లో పంచాయతీ సభ్యుల హాజరు నమోదు ప్రక్రియను చేపడుతున్నామన్నారు. ఈ విధానంలో కోరం లేకపోయినా సమావేశాలు నిర్వహించేందుకు వీలుండదన్నారు. మహిళా వార్డుసభ్యులు, సర్పంచుల తరఫున వారి భర్తలు, బంధువులు సమావేశాలకు వచ్చేందుకు వీలుపడదన్నారు. ఇక నుంచి పంచాయతీ సమావేశాలు ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాత పద్ధతిలో అజెండా పుస్తకంలో తీర్మానాలు నమోదుచేసి ఆమోదించే ప్రక్రియ చేపట్టకూడదన్నారు.

పలు సేవలు పంచాయతీ పరిధిలోనే...

ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా ఇక నుంచి పలు సేవలు పంచాయతీ పరిధిలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. పలు ధ్రువ పత్రాలతో పాటు పాస్‌పోర్టు, పాన్ కార్డు తదితరాలను పొందడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి కంప్యూటర్ ఆపరేటర్లకు, గ్రామ పంచాయతీల కార్యదర్శులకు, సర్పంచులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా పంచాయతీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రతి పంచాయతీ కార్యాలయాన్ని జియో ట్యాగింగ్ చేశామన్నారు. ఈ పద్ధతిలో గంటలోపే పంచాయతీ పాలకవర్గ సమావేశం ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

గ్రామాల్లో నిర్మించే భవనాలకు అనుమతులు తప్పనిసరి అని డీఎల్‌పీఓ మల్లికార్జునరావు తెలిపారు. ప్రైజ్ అనే వెబ్‌సైట్ ద్వారా లైసెన్సు కలిగిన వారికి కీ ఇచ్చి అనుమతుల ప్రక్రియ చేపడతామన్నారు. భవనాల నిర్మాణాలకు సంబంధించి విచారణ తర్వాత పూర్తి స్థాయి అనుమతులను ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా మంజూరు చేస్తామని వివరించారు. పంచాయతీ పన్నుల వసూళ్లకు ఆన్‌లైన్ పద్ధతిని అమలుచేస్తామన్నారు. ఇప్పటివరకు 35 శాతం వరకు పన్నులు వసూలయ్యాయని, నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయాల్సిందిగా గ్రామ కార్యదర్శులకు సూచించామన్నారు.

అనధికార లేఔట్లపై అప్రమత్తం

ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ అనధికార లేఔట్లు వెలుస్తున్నాయని, వాటికి ఎటువంటి అనుమతులు లేవని, వాటిని కొని మోసపోవద్దని డీఎల్‌పీఓ మల్లికార్జునరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనధికార లేఔట్ల వివరాలు గ్రామాల వారీగా సేకరించి అవి నిబంధన ప్రకారం ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు గ్రామసభలు మంగళవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు జరుగుతాయని ఎంపీడీఓ కె. కన్నమనాయుడు తెలిపారు. రెండు బృందాలుగా ఉదయం, మధ్యాహ్నం నిర్వహించే గ్రామసభల నిర్వహణ వివరాలిలా.. మంగళవారం గొంది, చిట్టవరం, కొత్త నవరసపురం, పాత నవరసపురం, 3న కొప్పర్రు, సరిపల్లి, లిఖితపూడి, కె.బేతపూడి గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. 4న సీతారాంపురం నార్త్, సీతారాం పురం సౌత్, రాజుగారితోట, మల్లవరం పెదలంక, 5న మర్రితిప్ప, యర్రంశెట్టిపాలెం, రుస్తుం బాద, తూర్పుతాళ్లు, 6న ఎల్‌బీ చర్ల, పసలదీవి, సారవ, పెదమైనవానిలంక, 8న రాజుల్లంక, లక్ష్మణేశ్వరం, చామకూరిపాలెం, దర్బరేవు, 9న దర్బరేవు, మల్లవరం, వేములదీవి పడమర, బియ్యపుతిప్ప, వేములదీవి తూర్పు గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. జన్మభూమి-మా ఊరు సభల నిర్వహణకు సంబంధించి ఒక బృందానికి తాను, రెండో బృందానికి తహశీల్దారు జి. సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యం వహిస్తారని ఎంపీడీఓ కన్నమనాయుడు పేర్కొన్నారు.

షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పేరుపాలెం సౌత్ పంచాయతీ పరిధి కనకదుర్గా బీచ్‌లోని షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. బాబాకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాలకు పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. అన్న సమారాధనకు వెంప గ్రామానికి చెందిన గొట్టుముక్కల కనకరాజు రూ.పది వేల ఆర్థిక సహాయం అందించారని ఆలయ నిర్మాణకర్త ఓసూరి విజ్జిబాబు తెలిపారు.



షిర్డీసాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు

వేంకటేశ్వరస్వామికి అభిషేకం

వేములదీవిపడమర (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని వేములదీవిపడమర పరిధి కాపులకొడపలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి మూలవిరాట్‌కు 108 కలశాల నీటితో అభిషేకం చేశారు. చెన్నాప్రగడ హనుమంతరావు నివాసం నుంచి 108 కలశాలతో నీటిని ఊరేగింపుగా తీసుకువచ్చి దేవిరెడ్డి రామకృష్ణ- వెంకటలక్ష్మి దంపతులచే అభిషేకం జరిపించారు. సహస్ర దీపాలంకరణ, ఉంజల్‌సేవ చేశారు. తోట దుర్గాప్రసాద్ ఆర్థిక సాయంతో పుష్పాలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారి నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు.



స్వామివారి నిజరూపానికి అభిషేకం చేస్తున్న అర్చకస్వామి

దుర్గాలక్ష్మణేశ్వరునికి అభిషేకాలు

లక్ష్మణేశ్వరం (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మణేశ్వరం దుర్గాలక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి సోమవారం అభిషేకాలు చేశారు. నూతన సంవత్సరం కావడంతో వేకువ జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి జలాభిషేకం, ప్రత్యేక, విశేష పూజలను అర్చకుడు యలమంచిలి ప్రసాదశర్మ నిర్వహించారు. స్వామి వారికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలోని దుర్గాదేవికి కుంకుమార్చనలు జరిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ చాగంటి కొండలరావు, ఈఓ జీఎస్‌ఎస్ శ్రీనివాసు, ఆలయకమిటీ సభ్యులు, సిబ్బంది పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



దుర్గాలక్ష్మణేశ్వర స్వామికి అభిషేకం

నరసాపురం	
కనకదుర్గ	ఎంసీఏ
అన్నపూర్ణ	----------
రాజరాజేశ్వరి	హలో
మొగల్తూరు	
శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకిమినీ	హలో

పట్టణ కబుర్లు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే

❖ పురపాలక మాజీ ఛైర్‌పర్సన్ కోటిపల్లి పద్మ పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక వల్లీ వృద్ధాశ్రమంలో అన్నదానం, వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో కోటిపల్లి సురేష్, జక్కం బాబ్జి, కౌన్సిలర్లు గోరు సత్తిబాబు, సందక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

❖ నరసాపురం ఉప కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో ప్రజలు మూడు వినతులను అందజేశారు. ఆ వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని ఉపకలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

❖ నూతన సంవత్సరం సందర్భంగా ఉపకలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీని వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ టి.ప్రభాకర్‌బాబు, పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, డీవైఈఓ మద్దూరి సూర్యనారాయణమూర్తి, పురపాలక కమిషనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్టీమర్ రోడ్డు: మదర్ థెరిసా సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్సై చంద్రశేఖర్ కేకు కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు దివి వెంకటేశ్వరరావు, దివి సత్యన్, పప్పుల తాతాజీ, డి.లోకేష్, డి.వినయ్, మణికంఠ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రాయపేట (నరసాపురం పురపాలకం): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మిని భీమవరంలోని ఆమె నివాసంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, తెదేపా నాయకులు చినమిల్లి సత్యనారాయణరావు, వాతాడి ఉమా, కూనపరెడ్డి రంగారావు, సంకరపు వెంకటేశ్వర్లు తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు



శిక్షణ శిబిరానికి హాజరైన మహిళలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

రాయపేట(నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని శాసన సభ్యుడు బండారు మాధవనాయుడు అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పాత పురపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సాధికార మిత్ర పట్టణ స్థాయి శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సాధికార మిత్రలు కీలకంగా నిలవాలన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు పరిష్కారానికి సహకారం అందించాలన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పలు విధాలా చేయూతను అందిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొదుపు పథకాలకు చంద్రబాబు వేసిన బీజం ఈనాడు మహావృక్షంగా మారిందన్నారు. మహిళలు దేశానికే మార్గదర్శకం కావాలనేది ఆయన ఆకాంక్ష అన్నారు. సాధికార మిత్రలు పట్టణంలో పొదుపు సంఘాలు మరింత ప్రగతి పథంలో నడిచేందుకు సహకరించాలన్నారు. సమావేశానికి ముందుగా మహిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేకు కోసి పంచారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, వైస్ ఛైర్మన్ పొన్నాల నాగబాబు, నీటిసంఘం జిల్లా అధ్యక్షుడు పొత్తూరి రామరాజు, రాయుడు శ్రీరాములు, కౌన్సిలర్లు తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, అబేదా సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సాగునీరందిస్తాం

శేరేపాలెం, కొత్తపాలెం (మొగల్తూరు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని కాలువ శివారు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరందిస్తామని శాసనసభ్యుడు మండారు మాధవనాయుడు రైతులకు భరోసా ఇచ్చారు. సోమవారం సాయంత్రం జిన్నూరు కాలువ శివారునున్న శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. జిన్నూరు కాలువ శివారున ఉన్న ఈ రెండు గ్రామాలకు సాగునీటి సరఫరాకు ఎదురవుతున్న సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రైతులు సమన్వయంతో సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆందోళన చెందకుండా నాట్లు వేసుకోవాలన్నారు. ఆయన వెంట పశ్చిమ డెల్టా ఆయకట్టు ఛైర్మన్ పొత్తూరి రామరాజు, రాయుడు శ్రీరాములు, వార్డు సభ్యుడు పులపర్తి త్రిమూర్తులు, కొప్పర్రు నీటి సంఘం అధ్యక్షుడు కత్తుల సత్యనారాయణ, డైరెక్టర్లు, ఆకన రామకోటేశ్వరరావు, దూసనపూడి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

నరసాపురం

పుంత రహదారిని అభివృద్ధి చేయాలి

చిట్టవరం (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కె.నవరపురం వరకు వెళ్లే పుంత రహదారిని పక్కా రహదారిగా అభివృద్ధి చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు. పుంత రహదారిని కొత్త నవరసపురం నుంచి చిట్టవరం వైపు అభివృద్ధి చేశారని చిట్టవరం నుంచి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని విన్నవిస్తున్నారు.

రూ.కోట్ల వ్యయం.. నిరుపయోగం

❖ అసంపూర్తిగా వియర్ ఛానల్ నిర్మాణం ❖ అధికారులు స్పందించాల్సిన తరుణమిది

మొగల్తూరు, న్యూస్‌టుడే

మండలంలోని సముద్ర తీర గ్రామాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసేందుకు సుమారు పద్నాలుగేళ్ల కిందట చేపట్టిన వియర్ ఛానల్ నిర్మాణ పనులు నేటికీ పూర్తికాలేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో మొగల్తూరులోని ప్రధాన కాలువ వద్ద నుంచి పేరుపాలెం సౌత్‌లోని మోళ్లపర్రు వరకు ఛానల్ నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేసింది. పనులను ఆరుగా విభజించి టెండర్లు పిలిచారు.

ఆ సమయంలో ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ బాధ్యతలను గుత్తేదారుకు అప్పగించింది. కొద్దికాలానికే ప్రభుత్వం మారింది. పనులు చేపట్టిన గుత్తేదారు కొంతమేర పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. సగానికి పైగా నిధులు వ్యయం చేశారు. రూ.కోట్లు ఖర్చయినా నిర్మాణాలను మధ్యలోనే వదిలేయడంతో ప్రయోజనం లేకుండాపోయింది. అనంతరం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై తగిన శ్రద్ధ చూపలేదు.

ముందుకు రాని గుత్తేదారులు

సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద నుంచి మోళ్లపర్రు వరకు చేపట్టనున్న కాలువ నిర్మాణానికి విద్యుత్తు స్తంభాలు, తాగునీటి పైపులైన్లు అడ్డుగా ఉన్నాయి. పేరుపాలెం కూడలిలో దుకాణాలు, కొన్ని ప్రాంతాల్లో ఇళ్లు కూడా అడ్డుగా ఉండటంతో టెండర్లు వేసి ఇరుక్కుపోతామని గుత్తేదారులు భయపడుతున్నారు. అధికారులు ముందుగా ఆయా స్థలాల్ని గుర్తించి హద్దులు నిర్ణయించి టెండర్లు పిలిస్తే గుత్తేదారులు ముందుకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది.



మొగల్తూరులో వియర్ ఛానల్‌లో పెరిగిన జమ్ము

ఇటీవల రూ.3.50 కోట్లు మంజూరు

ఏటికేడాది మిగులు పనులు చేయడానికి అంచనా వ్యయం పెరుగుతూనే ఉంది. ప్రారంభంలో కేటాయించిన నిధుల కంటే రెట్టింపు వ్యయమయ్యే పరిస్థితి ఉంది. అసంపూర్తి పనులను పూర్తి చేయించేందుకు శాసన సభ్యుడు బండారు మాధవ నాయుడు కృషితో ప్రభుత్వం ఇటీవల రూ.3.50 కోట్లు మంజూరు చేసింది.

పేరు	:	వియర్ ఛానల్
నిర్మాణ అంచనా	:	రూ.3.50 కోట్లు
నిధుల వ్యయం	:	సగానికి పైగా
ప్రస్తుత పరిస్థితి	:	నిరుపయోగం
లక్ష్యం	:	4 వేల ఎకరాలకు సాగునీరు

ఆ నిధులతో చేపట్టనున్న పనులను మూడు రీచ్‌లుగా విభజించారు. మొదటి రీచ్‌లో ఈస్టు కుక్కిలేరు వద్ద ఉన్న అసంపూర్తి పనులను పూర్తిచేయడం, రెండో రీచ్‌లో రూ.1.20 కోట్లతో బ్రాంచి కెనాల్‌ల అభివృద్ధి, మూడో రీచ్‌లో రూ.1.40 కోట్లతో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద నుంచి మోళ్లపర్రు వరకు వియర్ ఛానల్ పనులు చేసేందుకు విభజించారు. ఈ పనులను పూర్తిచేసే బాధ్యతను గుత్తేదారులకు అప్పగించేందుకు రెండు దపాలు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదు. ఇటీవల పిలిచిన టెండర్లలో మొదటిరీచ్ పనులకు గుత్తేదారు ఖరారయ్యారు. మిగిలిన రెండు రీచ్‌లను పూర్తిచేసేందుకు ఎవరూ ముందుకురాలేదు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు వియర్ ఛానల్ నిర్మాణ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటాం. ఖరారైన రీచ్‌లో గుత్తేదారుతో పనులు వేగంగా చేయిస్తాం.

- వెంకటనారాయణ, డీఈఈ, జలవనరుల శాఖ, నరసాపురం

పేరుపాలెం బీచ్‌లో విద్యార్థి గల్లంతు?

పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో సోమవారం సముద్రస్నానానికి దిగిన ఓ విద్యార్థి గల్లంతయ్యాడు. సంఘటనకు సంబంధించి తోటి విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా.. యలమంచిలి మండలం కలువపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జిట్స్)కు చెందిన 21 మంది విద్యార్థులు అక్కడి వసతిగృహంలో అనుమతి తీసుకుని బీచ్‌కు వచ్చారు. వారిలో నలుగురు చర్చిలో ప్రార్థనకు వెళ్లారు. మిగిలిన వారంతా సముద్రస్నానానికి దిగారు. ఒక్కొక్క విద్యార్థి గట్టుపైకి చేరుకున్నారు. కొంత సమయానికి తమతోపాటు వచ్చిన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి తిగురుపల్లి మెహిపాల్ అంబేడ్కర్(17) కనిపించలేదు. దుస్తులు, చరవాణి ఒడ్డునే ఉండటంతో ఆ విద్యార్థి అలల తాకిడికి లోనికి కొట్టుకువెళ్లి గల్లంతయ్యాడని భావించి గాలింపు చేపట్టారు. సాయంత్రం వరకు విద్యార్థులు వసతిగృహానికి చేరుకోకపోవడంతో దాని నిర్వాహకుడు మహింభాజీ వారి చరవాణిలకు ఫోన్‌చేశారు. సమాచారం తెలుసుకుని ఘటన ప్రాంతానికి వచ్చారు. చీకటిపడే వరకు గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో మహింభాజీ సంఘటనకు సంబంధించి మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు.

నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే మాధవనాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఛైర్‌పర్సన్ రత్నమాల, కౌన్సిలర్లు

రాయపేట (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే బండారు మాధవనాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, కౌన్సిలర్లు, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బండారు పటేల్‌రాజానాయుడు, చినమిల్లి సత్యనారాయణరావు, మహిళా కమిషన్ సభ్యురాలు ఎస్.రాజ్యలక్ష్మి, డీఎస్పీ ప్రభాకర్ బాబు, సీఐ సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నరసాపురం పురపాలకం: నూతన సంవత్సర వేడుకలను వైకాపా శ్రేణులు మాధవాయి పాలెంలోని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ముదునూరి ప్రసాదరాజు నివాసంలో సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చి ముదునూరి ప్రసాదరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం గ్రామీణ: నూతన సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉల్లాసంగా, ఉత్సాహంగా స్వాగతం పలికారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండల పరిషత్తు, రెవెన్యూ, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర శాఖల సిబ్బంది ఆయా శాఖల అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎల్‌పీఓ జి.మల్లికార్జున రావుకు పంచాయతీ కార్యదర్శులు లింగం సత్యనారాయణ, పాలా శ్రీనివాస్, జి.దుర్గాప్రసాద్, రాధా శకుంతల, మండెల శ్రీనివాస్, ఆనందబాబు తదితరులు పుష్పగుచ్ఛాలు, బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్ష్యసాధనకు కష్టపడి చదవాలి

లక్ష్మణేశ్వరం (తూర్పుతాళ్లు): లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి విద్యార్థి కష్టపడాలని ప్రిన్సిపల్ ఎం.ఇమ్మానుయేల్ అన్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం పరిధి నక్కావారిపాలెంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేకు కోసి విద్యార్థులకు పంపిణీచేశారు. అనంతరం ఇమ్మానుయేల్ మాట్లాడుతూ గతాన్ని విశ్లేషించి వర్తమానంలో చక్కని ప్రణాళికతో భవిష్యత్తును బంగార మయం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కాలాన్ని వృథా చేయకుండా అనుకున్న లక్ష్యసాధన దిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుస్తుంబాద (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: పట్టణంలోని రుస్తుంబాదలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్బారాయుడు నివాసంలో సోమవారం కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేకును కోయించి పంచారు. ఈసందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సుబ్బారాయుడికి పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల శుభాకాంక్షలు తెలిపి కేకు తినిపించారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులోని జడ్పీటీసీ సభ్యుడు తన కార్యాలయంలో కేకును కోసి ప్రజలకు పంపిణీ చేశారు. పేరుపాలెం నార్తులో సర్పంచి కవురు ముత్యాలరావు, పేరుపాలెం సౌత్‌లో సర్పంచి మేళం బన్ను వేడుకలు నిర్వహించారు. కేకులు కోసి ప్రజలకు పంపిణీ చేశారు.





ఎ.ఉషారాణి, నరసాపురం





కరిచర్ల శ్రావణ సంధ్య, కొప్పర్రు, నరసాపురం

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మొగల్తూరు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం మొగల్తూరు పాతకాలువ కూడలిలోని యూటీఎఫ్ భవనంలో సమావేశమైన ఉపాధ్యాయులు గౌరవ అధ్యక్షుడిగా కె.బ్రహ్మయ్య, అధ్యక్షుడిగా ఏఎస్ఎన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.బుజ్జిబాబు, ఉపాధ్యక్షులుగా ఎ.నర్సింహారావు, పి.కృష్ణకుమారి, కోశాధికారిగా వై.ధర్మారావు, 11 మందిని కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి డి.గోపీకృష్ణ సమన్వయకర్తలుగా, జిల్లా కార్యదర్శి ఎన్.సువర్ణరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్‌కే ప్రసాద్, పొదిలి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయకర్

నిడదవోలు



ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంవీఎస్ శర్మ

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు ఎంవీఎస్ శర్మ అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని సోమవారం శర్మ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అయినపర్తి మురళీకృష్ణ మాట్లాడుతూ వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలోనే ఉండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యదర్శి ఖాసిం జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో రాజగోపుర నిర్మాణానికి తాడిమళ్లకు చెందిన చింతల ఉదయ్‌భాస్కరరావు-అనంతలక్ష్మి దంపతులు రూ. 25,116 విరాళాన్ని సోమవారం అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు దొమ్మేటి విశ్వేశ్వరరావు, ఆనందం వెంకటేశ్వర్లు, జక్కా రత్తయ్య, ఆలయ ప్రధానార్చకుడు ఎస్‌వీకేపీ శర్మ తదితరులు ఉన్నారు.



విరాళం అందిస్తున్న ఉదయ్‌భాస్కరరావు కుటుంబసభ్యులు

కేసు నమోదు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం తేతలి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన కొట్లాట సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్‌కె రమేష్ తెలిపారు. గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామానికి చెందిన పసుపులేటి సత్యనారాయణ, పుసుపులేటి ఏసు, వీరవల్లి వెంకన్న, వీరవల్లి ఈశ్వరరావులు మధ్య వివాదంతో ఘర్షణపడ్డారు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం తణుకు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీహెచ్‌కే రమేష్ వెల్లడించారు.

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

తణుకు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తణుకు పట్టణంలో చోటు చేసుకుంది. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు (21) కూలి పని చేస్తు జీవిస్తున్నారు. తణుకు పట్టణంలోని కేశవస్వామి ఆలయం సమీపంలో నడుస్తూ వెళ్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందారు. పట్టణ ఎస్సై డి. ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొదలాడలో క్రికెట్ పోటీలు

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం పొదలాడ గ్రామంలో నూతన సంవత్సర ం సందర్భంగా సోమవారం వైకాపా ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం వైకాపా మండల అధ్యక్షుడు కె.ప్రసాదు విజేతలకు బహుమతులు అందించారు. నిర్వాహకులు పెచ్చెట్టి పెదసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పింఛను లబ్ధిదారులు

మండలం	ఉండ్రాజవరం	పెరవలి	నిడదవోలు	నిడదవోలు పట్టణం	నూతనంగా మంజూరైనవి
లబ్ధిదారులు	6840	6830	6649	2442	2 వేలు

పండుటాకులకు భరోసా..

ఉండ్రాజవరం,న్యూస్‌టుడే

పింఛనుతో వేలాది మంది బలహీన వర్గాల వారికి భరోసా లభిస్తుంది. వృద్ధులతో పాటు వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, కళాకారులు తదితర లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్ ప్రభుత్వం అందిస్తోంది. నియోజకవర్గంలో సుమారు 23 వేల మంది వరకు ప్రతి నెలా పింఛను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన వారి పేర్లు ఇప్పటికే అంతర్జాలంలో పొందుపర్చారు. ప్రస్తుతం నియోజకవర్గంలో సుమారు 2 వేల మందికి నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయి. వీరంతా ఈ నెలలో పింఛను పొందనున్నారు.

నూరుశాతం మంజూరు

అర్హులందరికీ పింఛను అందజేసేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. మూడు నెలల కిందట అర్హత కలిగిన దివ్యాంగులందరికీ మంజూరు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్ అందజేసేలా ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో ఇలా 2400 మంది వరకు ఉండగా ప్రస్తుతం 2 వేల మందికి మంజూరు చేశారు. దివ్యాంగత్వం 40 శాతం ఉన్న వారికి రూ వెయ్యి, 80 శాతం దాటిన వారికి రూ 1500 చొప్పున అందిస్తున్నారు. తొలుత పంచాయతీల ఆధ్వర్యంలో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినా తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డ్వాక్రా సంఘాలకు ఈ బాధ్యతలు అప్పగించారు. తర్వాత తపాలా కార్యాలయాల ద్వారా స్మార్ట్‌కార్డుల ఆధారంగా వీటిని అందజేశారు. ఈ విధానం వల్ల కూడా పలు రకాల ఇబ్బందులు ఏర్పడటంతో బ్యాంకులకు ఈ బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం పంచాయతీల ఆధ్వర్యంలో ప్రస్తుతం పంపిణీ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ట్యాబ్‌ల ద్వారా అందజేసిన పలు యాప్‌ల ద్వారా పంపిణీ చురుగ్గా సాగకపోవటంతో ప్రస్తుతం మెరుగ్గా పనిచేసేలా మంత్ర యాప్‌ను ట్యాబ్‌లో పొందుపర్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకునేలా ప్రస్తుతం కంప్యూటర్ ద్వారా పంపిణీ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.



పింఛను కోసం లబ్ధిదారుల నిరీక్షణ



ఉండ్రాజవరంలో పింఛను పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్ద గ్రామంలో సైతం



మైనర్ పంచాయతీలతో పాటు సుమారు 16 వేల జనాభా ఉన్న ఉండ్రాజవరం లాంటి పెద్దగ్రామాల్లో సైతం అర్హులందరికీ పింఛను అందజేయటంతో వారంతా సద్వినియోగం చేసుకుంటున్నారు. వేలిముద్రలు పడని,అనారోగ్య కారణంగా లేవలేని వారికి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నారు.

-గన్నమని వెంకటసుబ్రహ్మణ్యం,సర్పంచి,ఉండ్రాజవరం

అంతర్జాలంలో పేర్ల నమోదు



గ్రామాల్లో మారుమూల ప్రాంతంలో ఉన్న వారందరి విషయంలో సర్వే నిర్వహించి,అర్హులందరి పేర్లు అంతర్జాలంలో పొందుపరుస్తున్నాం. అర్హత ఉన్న వారందరికీ ప్రయోజనం చేకూరేలా పింఛను మంజూరు చేస్తున్నాం. ఒక్క ఉండ్రాజవరం మండలంలోనే మూడు విడతలుగా సుమారు 1800 మందికి పైగా మంజూరు చేయించాం. వారంతా పింఛను పొందుతున్నారు. **-సింహాద్రి రామకృష్ణ,జన్మభూమి కమిటీ మండలశాఖ అధ్యక్షుడు**

ఎంతో ఆసరా..



ప్రతినెలా అందించే ఈ పింఛను నాతో పాటు అనేక మందికి ఆసరాగా నిలుస్తోంది. నిత్యావసర సరకులతో పాటు మందులు, ఇతర ఖర్చులకు ఉపకరిస్తుంది. చాలా మందికి ఈ పింఛను సొమ్మే ఆధారంగా నిలుస్తుంది. ప్రతి నెలా మొదటి వారంలో విధిగా అందజేస్తున్నారు.

-కృష్ణమూర్తి,లబ్ధిదారుడు

అర్హులందరికీ న్యాయం



వృద్ధాప్య పింఛన్‌కు సంబంధించి 65 ఏళ్ల వయస్సు నిండి, నిరుపేద అయితే అటువంటి వారి పేర్లను అంతర్జాలంలో పొందుపరుస్తున్నాం. ప్రాధాన్య ప్రకారం పేర్ల జాబితా తయారు చేసి, మంజూరు ఉత్తర్వులు పొందేలా కృషి చేస్తున్నాం. సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అర్హుల జాబితా తయారు చేసి, వారందరికీ ప్రయోజనం చేకూరుస్తున్నాం.

-రాంప్రసాదు,పంచాయతీ విస్తరణాధికారి

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

అత్తిలి, న్యూస్‌టుడే: అత్తిలి శివాలయం వద్ద కొలువై ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాలధారులు ప్రత్యేక భజనలు చేశారు. గ్రామ ప్రజలకు అన్నసమారాధన నిర్వహించారు. గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యం వహించగా అర్చకుడు అయిలూరి కృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.

ఘనంగా ఊరేగింపు

గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప ఆలయంగా ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారి ప్రతిమను ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలతో స్వామి ఉత్సవ ఊరేగింపు ఘనంగా సాగింది. గ్రామ వీధుల్లో స్వామి ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాన్ని శబరినాథ్ వాడపల్లి సత్యనారాయణాచార్యులు పర్యవేక్షించారు.

కాలమానిని ఆవిష్కరణ

పెరవలి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులే యువతకు మార్గదర్శకులని జడ్పీటీసీ సభ్యురాలు అతికాల రమ్యశ్రీ పేర్కొన్నారు. మండలంలోని ఖండవల్లిలో సోమవారం ఎస్‌టీయూ, యూటీఎఫ్ సంఘాల ఉపాధ్యాయుల కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిల్లి విష్ణుమూర్తి, ఎన్.సోలమాన్‌రాజు, వెంకటరమణ, నల్లాకుల దుర్గారావు తదితరులు ఉన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రమ్యశ్రీ

పెరవలి,న్యూస్‌టుడే : జనసేన ద్వారా మండలంలోని యువత వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అతికాల నాగేంద్ర మురళీకృష్ణ అన్నారు. జనసేన కాలమానిని సోమవారం ఆయన ఆవిష్కరించారు. రంకిరెడ్డి ప్రసాదు, సాయి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం పొందాలి

ఉండ్రాజవరం,న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులంతా సభ్యత్వం పొందాలని సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి తెలిపారు. ఉండ్రాజవరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ నిధిని వేరే కార్యక్రమాలకు మళ్లించరాదన్నారు. ఉప్పె రాంబాబు,టి. వెంకటేశ్వరరావు,వి. సుబ్బారావు, పి. సత్యనారాయణ పాల్గొన్నారు.

నిడదవోలు

శ్రీగణపతి	ఒక్కక్షణం.. (ఉదయం 11 గం. సా.6 గంలకు)
శ్రీగణపతి	హలో (మ2 గంలకు రా॥ 9 గంలకు)
రాధాకృష్ణ	ఎంసీఏ

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఊ
నరేంద్ర	గరుడవేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఏంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
లక్ష్మి	ఒక్కక్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

నిడదవోలు

పేకాట స్థావరం పై దాడి

ఇరగవరం, న్యూస్‌టుడే: కె.ఇల్లిందలపర్రు ప్రాంత పొలాల్లో పేకాడుతున్న 5గురు జూదరులను అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్సై జి. శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. వీరి నుంచి రూ.2800 నగదు, 4చరవాణిలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు

ప్రణాళికతో ముందుకు..!

పది పరీక్షలపై ప్రత్యేక దృష్టి

పదో తరగతి విద్యార్థుల వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెరవలి	8	869
ఉండ్రాజవరం	7	720
నిడదవోలు	7	750
నిడదవోలు రూరల్	7	820

పెరవలి గ్రామీణ, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థి అందమైన భవితకు తొలి మెట్టు పదో తరగతే. ఈ నేపథ్యంలో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పది పరీక్షలపై ప్రత్యేక దృష్టిసారించారు. మార్చి 15 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా విద్యార్థులంతా చదువులో నిమగ్నమయ్యారు. ఇందుకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో పునశ్చరణ తరగతులు నిర్వహిస్తూ..బృంద చర్చలకు అవకాశం కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలో ఇప్పటి వరకు ఉపాధ్యాయులు చేసిన బోధనతో సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఉత్తమ ఫలితాల సాధనకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. 29 పాఠశాలల నుంచి మొత్తం 2,345 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పదో తరగతి విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను పునశ్చరణ చేయించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల ఎంతో ప్రయోజనం కలగనుంది. పది మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఒక అంశాన్ని తీసుకుని ఆ అంశంపై సమాధానాలు చెప్పిస్తున్నారు.


కాకరపర్రులో విద్యార్థుల సాధన

అదనపు తరగతులతో ప్రయోజనాలు



పాఠశాలలో అదనపు తరగతులు, బృంద చర్చలతో ఒకరి సందేహాలను మరొకరు నివృత్తి చేసుకోవచ్చు. విద్యార్థులను బృందంగా విభజించి ప్రశ్నలు సమాధానాలు తెలియజేస్తున్నాం. దీంతో సమాధానాలు సులభంగా గుర్తుండిపోతాయి. ఏకాగ్రతతో చదివితే ప్రశాంతంగా పరీక్ష రాయడానికి వీలుంటుంది. **-నల్లా సత్యనారాయణ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, కాకరపర్రు**

సరైన సమాధానం రాయాలి



పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వం సీసీఈ(నిరంతర సమగ్ర మూల్యాంకన) విధానాన్ని అమలు చేసింది. ఈ విధానంలోనే పాఠ్యాంశాలను బట్టీ పట్టాల్సిన అవసరం లేదు. ప్రశ్నపత్రంలో అడిగిన దానికి ఒకే విధంగా సమాధానం రాయాలనే నిబంధన లేదు. ఇచ్చిన ప్రశ్నకు అనుగుణంగా మాత్రమే సమాధానం రాయాలి. ఏ ఒక్క ప్రశ్నను వదలకుండా అన్నింటికి సమాధానాలు రాయాలి. **- ప్రభాకరరావు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, కానూరు**

సమయాన్ని ఆదా చేసుకోవాలి



ప్రశ్నలను అర్థం చేసుకుంటేనే సమాధానాలను రాయడం సులభతరం అవుతుంది. తెలిసిన వాటికి ముందుగా రాసి, ఉన్న సమయాన్ని ఆదా చేసుకోవాలి. సీసీఈ విధానంలో పదికి పది పాయింట్లు సాధించడం సాధ్యమవుతుంది. విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. **- వి.హైమావతి, మండల విద్యాశాఖాధికారిణి, పెరవలి**


డి.శ్రీబాల, తిమ్మరాజుపాలెం


తులసి, నిడదవోలు

సంక్షిప్త సమాచారం

బస్టాండ్‌కూడలి: తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజల నుంచి 6 వినతులు అందాయి. ఎంపీడీవో ఎ. ఆంజనేయులు, తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిమ్మరాజుపాలెం: గ్రామంలో ఈనెల 2న రోటరీ సెంట్రల్, ఎన్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు కూచిపూడి వీరవెంకట రామారావు తెలిపారు.

నేటి నుంచి జన్మభూమి సదస్సులు

ఉండ్రాజవరం,న్యూస్‌టుడే: ఈ నెల 2 నుంచి 10 వరకు జన్మభూమి మా ఊరు సదస్సులు నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి ఎం. రామారావు తెలిపారు. ఈ నెల 2న వెలగదుర్రు,మోర్త గ్రామాల్లో , 3న చివటం,వడ్లూరు, 4న పాలంగి,కె.సావరం, 5న సూర్యారావుపాలెం,పసలపూడి, 6న సత్యవాడ,చిలకపాడు, 8న కాల్దరి, 9న ఉండ్రాజవరం, 10న తాడిపర్రు,దమ్మెన్ను, 11 న వేలివెన్నులో నిర్వహించనున్నట్లు వివరించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పురుషోత్తపల్లి, శాంతినగర్, గాంధీనగర్, చర్చిపేట, రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను నిడదవోలు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధుల గృహాలు, అధికారుల కార్యాలయాలు ఉదయం నుంచే కిటకిటలాడాయి. నిడదవోలు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు గృహానికి పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు వెళ్లి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణను కూడా పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

★ గాంధీనగర్‌లో మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తిని పలువురు అధికారులు, వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

★ నిడదవోలు శాంతినగర్‌లో వైకాపా కేంద్ర పాలక మండలి సభ్యుడు జీఎస్ రావు ఇంటి వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ★ పురుషోత్తపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి శ్రీకృష్ణ సత్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★ పట్టణానికి చెందిన కారింకి సాయిబాబు కార్మికులకు దుస్తులు అందించారు. అంతకు ముందు అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే శేషారావు దంపతులకు గజమాల వేస్తున్న నాయకులు

★ సీపీఐ నాయకులు రేఖా భాస్కరరావు, సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబులను పలువురు కార్మికులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ★ వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు గ్రంధి సత్యనారాయణ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కొండ సుబ్రహ్మణ్యం, ఆలమూరి రాజశేఖర్, కోశాధికారి బొల్లిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

★ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

★ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నడక పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గునుపూడి సర్వేశ్వరరావు, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

★ కేవీపీఎస్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో చర్చిపేటలోని పేదలకు దుస్తులు అందించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ దేవసహాయం పాల్గొన్నారు. జవ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

★ నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలోని బ్రౌడన్‌పేటలో సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు.

వేలివెన్ను(ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గంలో ఆశించిన అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని వేలివెన్నులో ఆయనను నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు సోమవారం కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘ అధ్యక్షుడు బొబ్బా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్మన్ బొబ్బాతో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు


దుస్తులు అందిస్తున్న సీపీఎం నాయకుడు రాంబాబు

ఆర్టీసీ సమాచారం

పైడిపర్రు (తణుకు), న్యూస్‌టుడే: తణుకు నుంచి దూర ప్రాంతాలకు మంగళవారం వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్ ఖాళీల వివరాలు సోమవారం రాత్రి 8 గంటల వరకు ఇలా ఉన్నాయి.

బస్సు వివరం- బయలుదేరు	సమయం-	ఖాళీలు
తణుకు - బీహెచ్‌ఈఎల్ (సూపర్ లగ్జరీ)-	రా.8.30-	లేవు
తణుకు- బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)-	రా. 9.00-	లేవు
కాకినాడ- బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)-	రా. 10.15-	లేవు.
కాకినాడు- బీహెచ్‌ఈఎల్ (వెన్నెల స్లీపర్)-	రా. 11.00-	లేవు
తణుకు- విశాఖపట్నం (డీలక్స్ సర్వీస్)-	రా. 9.00-	లేవు
తణుకు- భద్రాచలం (ఎక్స్‌ప్రెస్ సర్వీస్)-	రా.8.30-	3.
తణుకు- సింధనూరు (సూపర్ లగ్జరీ)-	మ.2.15-	లేవు
తణుకు- బీహెచ్‌ఈఎల్ (సూపర్ లగ్జరీ)-	రా. 9.15-	లేవు
తణుకు- బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)-	రా. 11.15-	లేవు.
తణుకు- విశాఖట్నం (సూపర్ లగ్జరీ)-	ఉ. 9.30-	11
తణుకు- బీహెచ్‌ఈఎల్ (గరుడ మల్టీ ఏసీ)-	రా. 9.50-	లేవు.
తణుకు బీహెచ్‌ఈఎల్ (వెన్నెల ఏసీ స్లీపర్)-	రా. 11.00-	13
కాకినాడ- బెంగళూరు (వోల్వో మల్టీ ఏసీ)-	రా. 7.00-	లేవు

పాలకొల్లు



చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి

చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

చింతపర్రు (పాలకొల్లు గ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక రక్షణసైన్యం చర్చిలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను సంఘస్థులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పెన్మెత్స శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. దాతలు మాడతల పెద్దమ్మ, కొల్లు కాంతమ్మ ఆర్థికసాయంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, సంఘస్థులు, విశ్వాసకులు పాల్గొన్నారు.

విశేష పూజలు



స్వామివారికి మాల సమర్పిస్తున్న అర్చకులు

చినగోపురంప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: స్థానిక అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున స్వామికి విశేష పూజలు చేశారు. గోదాదేవి శ్రీరంగనాథుని స్తుతిస్తూ పలికిన 17వ పాశురాన్ని మాజేటి సూర్యభవాని ఆలపించి భక్తులకు అర్థాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామపెద్దింట్లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఏఎస్ఎన్ఎంలో సేవా కార్యక్రమాలు

యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ప్రత్యేక సేవా కార్యక్రమాలు జరుగుతాయని కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి తెలిపారు. వారం రోజులు ప్రతిరోజు కళాశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం, పచ్చదనం-పరిశుభ్రత, అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, స్వచ్ఛభారత్ వంటి సేవా కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, కె.రామనారాయణలు నేతృత్వంలో జరుగుతాయన్నారు.

నేటి నుంచి మండలంలో 'జన్మభూమి- మా ఊరు'

పాలకొల్లుగ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి -మా ఊరు కార్యక్రమాన్ని మండలంలో మంగళవారం నుంచి అన్ని పంచాయతీల్లో అయిదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారి అడబాల వెంకట అప్పారావు సోమవారం తెలిపారు. మండలస్థాయి అభివృద్ధి అధికారి, తహశీల్దారు, ఎంఈవోల పర్యవేక్షణలో మూడు విభాగాలుగా ఏర్పడి జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహిస్తామని, బీసీ వెల్ఫేర్ కమిషనర్ డి.ఉదయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు ఎన్.పుష్పలత కార్యక్రమానికి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు.



ఎంపీడీవో అప్పారావు

జనవరి 2న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటలవరకు శివదేవునిచిక్కాల, దగ్గులూరు, బల్లిపాడు, 3న తిల్లపూడి, గవరపేట, అరట్లకట్ట, 4న వెలివెల, కాపవరం, దిగమర్రు, 5న ఆగర్రు, లంకలకోడేరు, కొత్తపేట, 6న పెదమామిడిపల్లి, గోరింటాడ, భగ్గేశ్వరం, 7న వరిధనం, ఆగర్తిపాలెం, పూలపల్లి, 8న వడ్లవానిపాలెం, పాలకొల్లురూరల్, చింతపర్రు, 9న వాలమర్రు, వెంకటాపురం, సగంచెరువు, 10న పాలమూరు, ఉల్లంపర్రు, చందపర్రు పంచాయతీ కార్యాలయాలవద్ద, 11న మండల కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండలస్థాయి నాయకులు, గ్రామసిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

పెద్దపేట (పాలకొల్లు), న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దపేట ప్రాంతానికి చెందిన కవురు మధుబాబు మద్యం తాగి ఆదివారం రాత్రి అదే ప్రాంతానికి చెందిన మహిళ ఇంటికెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడంటూ కేసు నమోదైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


సామాజిక ప్రగతి.. కుటుంబ సంక్షేమమే లక్ష్యం

☛ నేటి నుంచి జన్మభూమి-మాఊరు ☛ కొత్త పించన్లు, రేషన్‌కార్డుల పంపిణీ

పాలకొల్లు, న్యూస్‌టుడే:

★ కుటుంబం సంక్షేమంగా మెలిగితే సమాజం వికాసవంతంగా ఉంటుందనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అయిదో విడత 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమానికి మంగళవారం నుంచి శ్రీకారం చుట్టింది. నియోజకవర్గంలోని పాలకొల్లు పట్టణ, పాలకొల్లు, యలమంచిలి మండలాలు, పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో 11వతేదీ వరకు వార్డు, పల్లెల్లో సభలు నిర్వహించనున్నారు. ఈసారి ప్రతిచోట రోజంతా అధికారులు అభివృద్ధి, సంక్షేమం, కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ, సమస్యలు, ఆరోగ్యం, రుణాలు, ఉపకార వేతనాలు, ఇళ్ల స్థలాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ఇలా అన్ని అంశాలపై సుదీర్ఘంగా జన్మభూమి సభల్లో ప్రస్తావించనున్నారు. పై అంశాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి లోపాలు ఉంటే సరిదిద్దనున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో కీలక అంశాలపై న్యూస్‌టుడే పరిశీలనాత్మక కథనం.

రేషన్‌లో.. కొత్త విధానం



కొత్త రేషన్ కార్డులు పంపిణీలో కొత్త విధానాన్ని అమలుపర్చనున్నారు. ఇప్పటివరకు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే అర్హులకు రేషన్‌కార్డులను అందించేవారు. ఇప్పటికే కుటుంబ కార్డులో పేరుండి వివాహమైన తర్వాత ప్రత్యేకంగా కార్డుకు దరఖాస్తు చేసుకున్నా, కుటుంబ కార్డులో నుంచి వేరుపడి మరో కార్డుకు దరఖాస్తు చేసుకున్నా కొత్త కార్డుగానే పరిగణించి ఇచ్చేవారు. ఇక నుంచి ఆ తరహా కార్డులను మీ-సేవా కేంద్రాల్లో వెనువెంటనే ఇచ్చేస్తారు. ఇప్పటివరకు రేషన్‌కార్డులో పేరు లేనివారికి మాత్రమే కొత్తకార్డును అందించబోతున్నారు. పాలకొల్లు మండల, పట్టణానికి కలిపి 416, యలమంచిలి మండలంలో 138 కొత్త కార్డులు మంజూరు కానున్నాయి. మిగిలినవి దరఖాస్తులు ఉన్నా ఇవన్నీ గత కుటుంబ కార్డులో ఉన్న పేర్లుగా అధికారులు గుర్తించి మీ-సేవలో పొందేలా ఆదేశాలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం పాలకొల్లు పట్టణం, మండలంలో కలిపి 37,021, యలమంచిలి మండలంలో 22,931 మొత్తంగా 59953 రేషన్ కార్డులు ఉన్నాయి.

పింఛన్లు.. మంజూరే..



పింఛన్లకు సంబంధించి సభల్లో మంజూరు అనుమతి పత్రాలను అందించనున్నారు. వీరందరికీ వచ్చే ఫిబ్రవరి నెల నుంచి పింఛను సొమ్ము చేతికందనుంది. నియోజకవర్గం మొత్తమ్మీద కొత్తగా రెండు వేల పింఛన్లు మంజూరయ్యాయి. దరఖాస్తులను పరిశీలిస్తే మరో 150 వరకు మాత్రమే అదనంగా అవసరమవుతాయని భావిస్తున్నారు. దాదాపు 95 శాతం వరకు అర్హులందరికీ ఈసారి పింఛన్లు రానున్నాయి. పాలకొల్లు పట్టణంలో 485, యలమంచిలి మండలంలో 900, పాలకొల్లు మండలంలో 692, పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామల్లో 250 వరకు కలిపి మొత్తంగా 2,327 దరఖాస్తులు వచ్చాయి. అంటే మరో 300 మంది మాత్రమే మిగిలిపోనున్నారు. అవసరమైతే వీరికి ఇప్పించాలనే దిశగాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేకనుక జరిగితే ఇక పింఛను రానివారే ఉండరు. ప్రస్తుతం నియోజకవర్గంలో అన్నిరకాలుగా కలిపి సామాజిక భద్రత పింఛను 20 వేల మందికి అందుతుంది. వీరందరికి రూ.2 కోట్లకు పైగా సొమ్ము పంపిణీ చేస్తున్నారు.

రుణాలు.. ఉపకార వేతనాలు



ముగింపు రోజున పెద్దఎత్తున రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పురపాలక సంఘ, మండల పరిషత్ కార్యాలయాల పరిధిలో మంజూరైన వివిధ రకాల రాయితీ రుణాలను అందిస్తారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించి ఉపకార వేతనాలు వంటివి పంపిణీ చేస్తారు. మహిళలకు సంబంధించి వడ్డీలేని రుణాలను అర్హులైన స్వయం సహాయక సంఘాలకు అందిస్తారు. చంద్రన్న బీమా పథకానికి సంబంధించి బీమా పరిహారాన్ని అర్హులకు ఇస్తారు. వీటన్నిటికీ గతంలో దరఖాస్తు చేసుకుని మంజూరు అనుమతి పొందడమే కాకుండా ప్రస్తుత సభల్లోను కొత్తగా చేసుకోవచ్చు.

పట్టణంలో జన్మభూమి సభలు ఇలా..

తేదీ -	వార్డులు
2న -	1, 7, 11.
3న -	3, 4, 29.
4న -	5, 2, 19.
5న -	6, 8, 18.
6న -	25, 17, 26.
7న -	22, 12, 28.
8న -	13, 14, 21.
9న -	16, 9, 15.
10న -	10, 30, 31.
11న -	24, 27, 23

ఆరోగ్యం..



ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో వైద్యులు అన్నిరకాల వైద్యసేవలను అందిస్తారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లోని రోగులు సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే వైద్యులు, సిబ్బందికి సంబంధించి విధులను అప్పగించారు. ఇదే వార్డుల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాల్లోని పశువులకు అవసరమైన చికిత్సలను పశు వైద్యాధికారులు జరుపుతారు.

సాంస్కృతిక క్రీడలు..



రోజంతా జరిగే కార్యక్రమాల్లో సాంస్కృతిక, క్రీడలను నిర్వహిస్తారు. ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి ప్రజలందరూ సంతోషంగా గడిపేలా వివిధ రకాల నృత్య, నాటిక, ఏకపాత్రాభినయం తదితర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ క్రీడల పోటీలను నిర్వహిస్తారు. ప్రధానంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, కోతికొమ్మచ్చి, గోలీ ఆటలు, బాలికలకు తొక్కుడు బిళ్ల, త్రోబాల్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహిస్తారు.

విశ్వాసంతో దేవుడిని ఆరాధించాలి

ఆగర్తిపాలెం (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు ఆరాధనలు చేస్తూ, బోధనలు ఆచరిస్తూ దేవునిపై విశ్వాసం ఉంచి ప్రార్థించాలని స్థానిక శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని ఆగర్తిపాలెం జిలకల క్రీస్తుమందిరంలో సోమవారం జరిగిన క్రిస్మస్ ప్రార్థనలో ఆయన పాల్గొని విశ్వాసకులకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మేడిది ఆబేల్ రాజు, నున్నబోయిన సత్యనారాయణ, మేడిది జాన్‌రాజు, కావలి సోమేశ్వరరావు పాల్గొన్నారు.



చర్చిలో కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల

వినూత్న ప్రదర్శనలు సత్ఫలితాలు..!

జిన్నూరు (పోడూరు), న్యూస్‌టుడే: పిల్లల విద్యాభివృద్ధికి దోహదపడే విన్నూత ప్రదర్శనలు సత్ఫలితాలను ఇస్తాయని ఎన్.సీతాపతి అన్నారు. జిన్నూరు ఐడియల్ స్కూల్‌లో గణిత ప్రదర్శన, గణితావధానం కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన 150 గణిత ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.



పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	10
శ్రీనివాస డిజిటల్	ఇ ఈ
రంజని	అమ్మో మగాళ్లు

పాలకొల్లు

దుర్గాలక్ష్మణేశ్వరునికి అభిషేకాలు

లక్ష్మణేశ్వరం (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మణేశ్వరం దుర్గాలక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి సోమవారం అభిషేకాలు చేశారు. నూతన సంవత్సరం కావడంతో వేకువ జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి జలాభిషేకం, ప్రత్యేక, విశేష పూజలను అర్చకుడు ప్రసాదశర్మ నిర్వహించారు. స్వామి వారికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

లజపతిరాయ్‌పేట, పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీ కార్యాలయాల వద్ద కొత్త సంవత్సర వేడుకల సందడి నెలకొంది. అధికారులు, ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు పుష్పగుచ్ఛాలు, పూల దండలు, పండ్లు, మిఠాయిలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

★ శాసనమండలి సభ్యుడు అంగర రామమోహన్ నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. కేకు కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పురపాలక అధ్యక్షుడు వల్లభు నారాయణమూర్తి, ఉపాధ్యక్షురాలు కర్నేని రోజారమణి, జడ్పీటీసీ సభ్యులు బోణం నాని, కోడి విజయలక్ష్మి, నాగేశ్వరరావు, ఎంపీపీలు పెన్మెత్స శ్రీదేవి, బొప్పన సుజాత, తెదేపా మండల అధ్యక్షులు చిట్టూరి సీతారామాంజనేయులు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కోడి విజయభాస్కర్, కర్నేని గౌరునాయుడు, బోణం నరసింహారావు, జిల్లా సర్పంచుల ఛాంబర్స్ అధ్యక్షుడు కడలి గోపి పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు అందజేస్తున్న తహశీల్దార్ రాజు

★ వైకాపా నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైకాపా మండల అధ్యక్షుడు విప్పర్తి ప్రభాకర్, పొత్తూరి బుచ్చిరాజు, కమ్మిల ప్రసాదరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

★ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్. సత్యనారాయణమూర్తి (బాబ్జి) నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో భాజపా నాయకులు శిడగం పాపారావు, జేవీ, డి.వి.ఎస్.ఎన్‌రాజు పాల్గొన్నారు.

★ రమ్యశ్రీ ఆర్గనైజేషన్ సాంఘిక సేవా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు, క్రిస్మస్ ఆరాధన కూడికలు నిర్వహించారు. వృద్ధులకు చీరలు, దుప్పట్లను తహశీల్దార్ దాసి రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు వడ్లమూడి పుష్పలత, పాస్టర్లు ఆనందకుమార్, అబ్రహం పాల్గొన్నారు.

★ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో అడబాల వెంకట అప్పారావు, వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎల్.వి.వి.సత్యనారాయణమూర్తి, బంధుమిత్రులు, అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

★ నూతన సంవత్సరం సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం, గాంధీబొమ్మల కూడలిలో భక్తాంజనేయస్వామి, యడ్లబజారు కనకదుర్గ ఆదయం, బుధవారపువీధి రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శంభునిపేట, క్రిస్టియన్‌పేట, లాకుసెంటర్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



ఎమ్మెల్సీ రామ్మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ అధ్యక్షుడు నారాయణమూర్తి



క్షీరారామంలో బారులుతీరిన భక్తులు

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి కారు, 15 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ బి.కృష్ణకుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గాంధీబొమ్మల కూడలిలో సిబ్బందితో తనిఖీలు నిర్వహించామన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా ఇంకా చాలామంది తీరులో మార్పు రాలేదన్నారు. ఇకమీదట ఒకసారి కేసు నమోదై రెండోసారి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఏ ఒక్కరూ మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సీఐ కోరారు.

విద్యాభివృద్ధికి ఎంత చేసినా తక్కువే

యలమంచిలిలంక (యలమంచిలి), న్యూస్‌టుడే: విద్యావంతులుగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సాయం చేయాలని పాలవెల్లి రిసార్ట్స్ యజమాని టి.సుధారాణి అన్నారు. మండలంలోని యలమంచిలిలంక ఎ.ఎ. పాఠశాలకు మౌలిక వసతుల నిమిత్తం రూ.10వేలు సాయాన్ని యాజమాన్యం తరపున ప్రధానోపాధ్యాయుడు వలవల సుబ్బారావుకు సోమవారం ఆయన అందజేశారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతచేసినా తక్కువేనని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు ఆకట్టుకుంటుందన్నారు. రానున్న కాలంలో తమ సంస్థ తరపున మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ విజయబాబు, విద్యాకమిటీ సభ్యుడు మురాల అమృతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నగదు సాయాన్ని అందిస్తున్న దాత

దాళ్వాకు సాగునీరు అందించి ఆదుకుంటాం

ఎమ్మెల్యే నిమ్మల

తిల్లపూడి (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: దాళ్వాలో సాగునీటి కోసం ఏ ఒక్కరైతు ఇబ్బంది పడకుండా క్రమపద్ధతిలో నీరు అందించి ఆదుకుంటామని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని రాపాక ఛానల్‌ను ఆనుకుని ఉన్న కొమ్ముచిక్కాల, వాలమర్రు, అరట్లకట్ట, వెంకటాపురం, బల్లిపాడు, పాలమూరు, కాపవరం, శివదేవునిచిక్కాల, దగ్గులూరు, లంకలకోడేరు, గవరపేట, తిల్లపూడి గ్రామాల నుంచి కాలువగట్టుపై సోమవారం 27 కిలోమీటర్ల మేర పొలంబాటలో భాగంగా ఎమ్మెల్యే నిమ్మల పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాపాకఛానల్ పరిధిలో 17 ఉప కాలువల నుంచి 13వేల ఎకరాల ఆయకట్టు ఆధారపడిఉందన్నారు. ఎక్కడైతే సాగునీరు అందదో అటువంటి మెరక మెట్టప్రాంతాలను గుర్తించి నీటిమట్టం, వంతులు పెంచి నీరందించాలని, బలహీనంగా ఉన్న గట్లను, డ్యామ్‌లను బలపరచి యంత్రాలతో నీటిని తోడుకుంటున్న రైతులకు ఆయిల్‌ను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పాదయాత్రలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఉంగరాల నరసింహారావు, పోడూరు మండల తెదేపా అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, నీటిసంఘాల అధ్యక్షులు మురళీకృష్ణంరాజు, ఆరిమిల్లి రామశ్రీనివాస్ మాతా రత్నంరాజు, రాయి వేణుగోపాలస్వామి, సర్పంచులు గూడూరి దుర్గాభవాని, వడ్డే సోమచంద్రశేఖర్, కలిదిండి రామసత్యనారాయణరాజు, డీఈఈ సిహెచ్‌వి.నారాయణ, ఏఈఈ జి.జయసుందర్, సిహెచ్‌ఎస్ఆర్.శర్మ, పెన్మెత్స రామభద్రరాజు, అందే కోటి వీరభద్రం, చింతపల్లి శ్రీనివాస్, పణతుల సూరిబాబు, బోడపాటి కాశీ, ఉద్దరాజు రామకృష్ణంరాజు, గొట్టుముక్కల రామరాజు, రైతులు పాల్గొన్నారు.



కాలువగట్లపై పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే నిమ్మల

పేరుపాలెం బీచ్‌లో విద్యార్థి గల్లంతు?


పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో సోమవారం సముద్రస్నానానికి దిగిన ఓ విద్యార్థి గల్లంతయ్యాడు. సంఘటనకు సంబంధించి తోటి విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా.. యలమంచిలి మండలం కలువపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జిట్స్)కు చెందిన 21 మంది విద్యార్థులు అక్కడి వసతిగృహంలో అనుమతి తీసుకుని బీచ్‌కు వచ్చారు. వారిలో నలుగురు చర్చిలో ప్రార్థనకు వెళ్లారు. మిగిలిన వారంతా సముద్ర స్నానానికి దిగారు. ఒక్కొక్క విద్యార్థి గట్టుపైకి చేరుకున్నారు. కొంత సమయానికి తమతోపాటు వచ్చిన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి తిగురుపల్లి మెహిపాల్ అంబేడ్కర్(17) కనిపించలేదు. దుస్తులు, చరవాణి ఒడ్డునే ఉండటంతో ఆ విద్యార్థి అలల తాకిడికి లోనికి కొట్టుకువెళ్లి గల్లంతయ్యాడని భావించి గాలింపు చేపట్టారు. సాయంత్రం వరకు విద్యార్థులు వసతిగృహానికి చేరుకోక పోవడంతో దాని నిర్వాహకుడు మహింభాజీ వారి చరవాణిలకు ఫోన్‌చేశారు. సమాచారం తెలుసుకుని ఘటన ప్రాంతానికి వచ్చారు. చీకటిపడే వరకు గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో మహింభాజీ సంఘటనకు సంబంధించి మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు.



టి.మంజు, చింతపర్రు

రుణగణపతికి రజత కవచం బహూకరణ

పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసిన రుణగణపతికి 1.86 కిలోల వెండితో తయారు చేసిన తొడుగును భక్తులు సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ స్వామి, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



వెండికవచం

లక్ష్యంతో విద్యలో ముందుకు సాగాలి

జిన్నూరు(పోడూరు), న్యూస్‌టుడే: చదువు ఎంతో ప్రాముఖ్యమైనదని, లక్ష్యంతో విద్యలో ముందుకు సాగాలని పాలకొల్లు గ్రామీణ సీఐ రజనీకుమార్ తెలిపారు. సోమవారం జిన్నూరు బాలికల వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, పోడూరు ఎస్సై కె.రామకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఏకాగ్రత, పట్టుదలతో చదవాలన్నారు. కేక్ కోసి చిన్నారులకు పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వార్డెన్ స్వప్న, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి అభిషేకం

వేములదీవిపడమర (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని వేములదీవిపడమర పరిధి కాపులకొడపలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి మూలవిరాట్‌కు 108 కలశాల నీటితో అభిషేకం చేశారు. చెన్నాప్రగడ హనుమంతరావు నివాసం నుంచి 108 కలశాలతో నీటిని ఊరేగింపుగా తీసుకువచ్చి దేవిరెడ్డి రామకృష్ణ- వెంకటలక్ష్మి దంపతులచే అభిషేకం జరిపించారు. సహస్ర దీపాలంకరణ, ఉంజల్‌సేవ చేశారు. తోట దుర్గాప్రసాద్ ఆర్థిక సాయంతో పుష్పాలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామి వారి నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు.

పోలవరం

జన్మభూమి ప్రత్యేకాధికారిగా రాఘవయ్య

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారిగా ఐఎఫ్ఎస్ పి.సుబ్బయ్య రాఘవయ్య నియమితులైనట్లు తహశీల్దారు సీహెచ్.రవికుమార్ చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో జరిగే గ్రామసభల్లో ఆయన పాల్గొంటారని అన్నారు.

అనగనగా.. వేరుశెనగ

❖ కలసిరాని వాతావరణం ❖ భారీగా తగ్గిన దిగుబడి ❖ పడిపోయిన ధర

మండలం: జీలుగుమిల్లి	
సాగు :	3 వేల ఎకరాలు
పెట్టుబడి :	ఎకరాకు 60 వేలు
ఎకరాకు దిగుబడి	
గతేడాది	ఈ ఏడాది
25 బస్తాలు	15 - 18
క్వింటాకు ధర (రూపాయలు)	
గతేడాది	ఈ ఏడాది
రూ.6,200	రూ.4,200
రూ.7 వేలు	రూ.4,500

అన్నం పెట్టే అన్నదాత గుండె బరువెక్కింది. కలసిరాని వాతావరణంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అకాల వర్షాలతో పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. గిట్టుబాటు ధర కూడా అమాంతం పడిపోవడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. మన్యం ప్రాంతం జీలుగుమిల్లిలో సాగు చేసిన వేరుశెనగ పంటకు కాలం కలసి రాకపోవడంతో అన్నదాత పరిస్థితి 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైంది.



వేరుశెనగ పంట



యంత్రం ద్వారా వేరుశనగ పంట నూర్పిడి

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే

వేరుశెనగ పంటను సాగు చేసిన తొలి రోజుల్లో అధిక వర్షాలు కారణంగా మొక్కలు చనిపోయాయి. కొందరు రైతులు విత్తనాలు కొనుగోలు చేసి మళ్లీ పంటను వేశారు. మొక్క దశకు వచ్చిన తర్వాత కురిసిన వర్షాలతో కాయల శాతం తగ్గింది. తెగుళ్లు కూడా అధికంగా ఉండటంతో దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది.

ఎకరాకు రూ.60 వేలు పెట్టుబడి

ఎకరం పంట సాగులో దుక్కులు, విత్తనాలు, ఎరువులు, పంట కోత, యంత్రాలతో నూర్పిడికి సుమారు రూ.60 వేల పెట్టుబడి పెట్టారు. పంట రెండు సార్లు వేయడంతో అదనంగా మరో రూ.10 వేల వరకూ ఖర్చయింది. భూములను కౌలుకు తీసుకుని వేలాది రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు చివరకు అదే స్థాయిలో నష్టాల పాలయ్యారు. గతేడాదితో పోలిస్తే ధర కూడా తగ్గింది. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ఇబ్బందులు పడుతున్న రైతులకు ధర విషయంలో కూడా ఎదురుదెబ్బ తగిలింది. కనీసం దిగుబడి బాగున్నా పెట్టుబడులైనా వచ్చేవని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వర్షాలే కొంప ముంచాయి



ఆరుతడి పంట అయిన వేరుశెనగ సాగుకు అధికవర్షాలే కొంపముంచాయి. నేను జీలుగుమిల్లిలో 6 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేశా. వర్షాల కారణంగా రెండో సారి విత్తనం వేయాల్సి వచ్చింది. ఎకరాకు కేవలం 16 బస్తాలే దిగుబడి రావడంతో కనీసం పెట్టుబడులు కూడా వచ్చేలా లేదు. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలి.

- భుక్యా లక్ష్మీ, కౌలురైతు

రూ.5.50 లక్షలు పెట్టుబడి



వేరుశెనగకు రూ.7 వేల వరకు గిట్టుబాటు ధర కల్పిస్తేనే మేము అప్పుల నుంచి బయటపడతాం. నేను వేరే మండలం నుంచి జీలుగుమిల్లికి వచ్చి పంట సాగు చేశా. కాలం కన్నెర్ర చేయడంతో తెగుళ్లు అధికంగా ఆశించి దిగుబడి తగ్గిపోయింది. ధర కూడా పతనం కావడంతో పరిస్థితి అయోమయంగా ఉంది. 7 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేయగా రూ.5.50 లక్షల పెట్టుబడి పెట్టాను.

- భుక్యా బాలాజీ, కౌలురైతు, కృష్ణాపురం, టి.నర్సాపురం మండలం



బస్తాల్లో ఉన్న శెనగ కాయలు

14 బస్తాలే దిగుబడి వచ్చింది



ఈ ఏడాది 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వేరుశెనగ సాగు చేశా. ఎకరాకు సుమారు రూ.58 వేలు పెట్టుబడి పెట్టగా 14 బస్తాల దిగుబడి వచ్చింది. ధర లేకపోవడంతో క్వింటాకు రూ.1500 నుంచి రూ.2 వేల వరకు నష్టపోతా. కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితి. ఈ నష్టంతో మా కుటుంబం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయింది.

- కొప్పుల ప్రసాద్, కౌలురైతు, జీలుగుమిల్లి

ప్రభుత్వం ఆదుకోవాలి



ఈ ఏడాది వేరుశెనగ పంట సాగు చేసిన రైతులందరినీ ప్రభుత్వమే ఆదుకుని అప్పుల నుంచి బయటపడేయాలి. 5 ఎకరాలలో పంట సాగుచేయగా కేవలం ఎకరాకు 13 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. గత సంవత్సరం ఉన్న గిట్టుబాటు ధర ఇప్పుడు కూడా కల్పిస్తే కనీసం కొంత మేరైనా ఆర్థికంగా గట్టెక్కుతాము. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ఆరుగాలం కష్టపడే మాకు న్యాయం చేయాలి.

- ముళ్లపూడి సుధాకర్, రైతు, జీలుగుమిల్లి

కోడిపందేలకు స్థలాలు ఇస్తే చర్యలు

పోలవరం, న్యూస్‌టుడే: కోడిపందేలు వేసుకోవడానికి పొలాలు, మామిడితోటలు ఇచ్చే వారిపై కేసులు నమోదు చేస్తామని తహశీల్దారు సీహెచ్.రవికుమార్ హెచ్చరించారు. కోర్టు ఉత్తర్వులు, కలెక్టరు ఆదేశాలపై ఎస్సై, ఇద్దరు ఎన్జీవోల ప్రతినిధులతో బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామసేవకుల సభ్యులుగా ఉంటారని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, పాఠశాల మైదానాల్లో కోడిపందేలు వేస్తే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలో 144వ సెక్షన్ విధిస్తున్నట్లు తహశీల్దారు పేర్కొన్నారు.

మూడు మండలాల్లో దాడులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని పరింపూడి రామాలయం వద్ద కోడిపందేల స్థావరంపై దాడి చేసి నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై సూర్యభగవాన్ సోమవారం తెలిపారు. వారి నుంచి రెండు కోడి పుంజులు, ఒక కత్తి, రూ.1150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తెల్లపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడి పందేలపై దాడి నిర్వహించి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్సై టీవీజీ.రాజు తెలిపారు. అలాగే రెండు పుంజులు, రూ.4,250 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సింగరాయిపాలెం (టి.నరసాపురం), న్యూస్‌టుడే: సింగరాయిపాలెంలో కోడి పందేలపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,130 నగదు, ఒక కోడిపుంజు, కోడికత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.రాంబాబు తెలిపారు.

ఎనిమిది మంది అరెస్టు

రాచన్నగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని రాచన్నగూడెంలో పేకాట స్థావరంపై ఆదివారం అర్ధరాత్రి జీలుగుమిల్లి పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి రూ.6,500 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పలగాని చెన్నారావు తెలిపారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని బండ్లబోరు గ్రామానికి చెందిన అగరం రామారావు వేలేరుపాడు నుంచి తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గంమధ్యలో విద్యుత్తు ఉపకేంద్రం వద్ద గేదెలు అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి అతను కింద పడిపోయాడు. రామారావు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం చేయించారు.

మరో సంఘటనలో మహిళకు...

రాజపోతేపల్లి (టి.నరసాపురం), న్యూస్‌టుడే: రాజపోతేపల్లి వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కె.జగ్గవరం గ్రామానికి చెందిన చెందిన పర్సా తెరీసా తన భర్త, కుమారుడితో కలసి ద్విచక్ర వాహనంపై కామవరపుకోట వెళ్తున్నారు. వారికి ఎదురుగా వస్తున్న రాజపోతేపల్లికి చెందిన ఎన్.గోపాలరావు ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన తెరీసాను చింతలపూడి ఆసుపత్రికి తరలించారు.

నేడు జన్మభూమి గ్రామసభలు

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ములగలంపల్లి, టి.గంగన్నగూడెం పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి గ్రామసభలు మంగళవారం జరుగుతాయని తహశీల్దార్ ఎం.రాజశేఖరరావు తెలిపారు. ములగలంపల్లిలో తహశీల్దార్ అధ్యక్షతన, టి.గంగన్నగూడెంలో ఎంపీడీవో అధ్యక్షతన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రామసభలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రామానుజపురం, నరసన్నపాలెం (కొయ్యలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని రామానుజపురం, నరసన్నపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ అయినపర్తి చందన సోమవారం తెలిపారు. రామానుజపురంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో, నరసన్నపాలెంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహిస్తారని చెప్పారు.

అందుబాటులోకి వైద్యసేవలు

రాజానగరం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: 'చంద్రన్న సంచార చికిత్స' వాహనాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మన్యం గ్రామాలకు వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చినట్లు శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు తెలిపారు. రాజానగరంలో మన్యానికి కేటాయించిన వాహనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. వారపుసంతల్లో కూడా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి గిరిజనులకు వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనులు మూఢ నమ్మకాలను విడనాడి ప్రభుత్వ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎంవీ రాథోడ్ పాల్గొన్నారు.



చంద్రన్న సంచార చికిత్స వాహనాన్ని ప్రారంభిస్తున్న శాసనసభ్యుడు శ్రీనివాసరావు

శిథిల పాఠశాలల భవనాల కూల్చివేత

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలంలోని ఏడు పాఠశాలల్లో 23 శిథిల భవనాల కూల్చివేతకు కలెక్టరు కె.భాస్కర్ అనుమతి ఇచ్చారు. సర్వశిక్షాభియాన్ అధికారుల పర్యవేక్షణలో ప్రస్తుతం కూల్చివేత పనులు జరుగుతున్నాయి. పోలవరం మండల పరిషత్ బాలుర పాఠశాలలో రెండు దశాబ్దాలు కిందట అదనపు తరగతితో పాటు ఉపాధ్యాయుల సమావేశాల కోసం మండల రిసోర్స్‌పర్సన్ కార్యాలయం నిర్మించారు. భవనాల గోడలు కూల్చివేస్తుండగా పేర్చిన ఇటుకలు పేర్చినట్లు వస్తున్నాయి. ఎక్కడా సిమెంట్ వాడిన దాఖలాలు కనిపించడం లేదు. మండల విద్యాశాఖ అధికారి పి.కృష్ణ మాట్లాడుతూ ఆల పాఠశాలలు దేవరగొంది, పోలవరానికి మంజూరైనట్లు చెప్పారు.



బాలుర పాఠశాలలో శిథిల భవనాల కూల్చివేత



గోడల నుంచి తీసిన ఇటుకలు

పోలవరం

బాధితులకు నగదు, బియ్యం అందజేత

కొమ్ముగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: కొమ్ముగూడెం ఎస్సీకాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన తాళ్లూరి శ్రీను కుటుంబానికి బుట్టాయగూడెం ఆటో డ్రైవర్లు, యజమానుల సంఘం ఆధ్వర్యంలో రూ.2 వేల నగదు, 25 కిలోల బియ్యం, దుప్పట్లను సోమవారం అందజేశారు. విద్యారోహిణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కె.రామకృష్ణ చేతుల మీదుగా అందించారు. సంఘం అధ్యక్షుడు అందుగుల మోహన్, మాజీ అధ్యక్షులు జాలపర్తి నాగు, తీగల గోపి పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. కేఆర్ పురం ఐటీడీఏ పీవో ఎంఎన్ హరేంద్రియప్రసాద్ తన నివాసంలో కేకును కోసి పంచారు. ఏపీవో శ్రీనివాసరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎంవీ రాథోడ్, ఈఈ శాంతేశ్వరరావు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మొడియం గంగరాజు, పాయం పోశియ్య పీవోకు శుభాకాంక్షలు తెలిపారు. బుట్టాయగూడెంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు కేక్ కోసి పంచారు. అభిమానులు పండ్ల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దుద్దుకూరులో మాజీ శాసనసభ్యుడు, వైకాపా ఎస్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ తెల్లం బాలరాజు కేకును కోసి పంచిపెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు గద్దే వీరకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఆరేటి సత్యనారాయణ, రేపాకుల చంద్రం, సయ్యద్ బాజీ పాల్గొన్నారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పాలడుగుల కోటేశ్వరరావును నాయీ బ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షుడు మాటూరి ముసలయ్య శుభాకాంక్షలు తెలిపారు.

రాజానగరం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యం గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధుల మంజూరుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను తన స్వగ్రామం రాజానగరంలో సోమవారం నిర్వహించారు. ఆయన కేకును కోశారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలను అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీ వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, మండల తెదేపా అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పాపోలు రత్నయ్య, చీమల వెంకటేష్, మార్ని గంగరాజు, ఉండవల్లి సోమసుందరం, పిన్నమనేని మధు పాల్గొన్నారు.



శాసనసభ్యుడికి విద్యార్థినులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు



కేకును పంచుతున్న ఐటీడీఏ పీవో హరేంద్రియప్రసాద్

బయ్యనగూడెం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు సోమవారం కోలాహలంగా జరిగాయి. బయ్యనగూడెంలో ఏఎంసీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు కేకును కోశారు. కొయ్యలగూడెం డివిజన్ ఉపవిద్యాధికారి కార్యాలయంలో డీవైఈవో జె.సురేష్‌బాబును ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేకును కోశారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు కొయ్యలగూడెంలో ఘనంగా జరిగాయి. జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందన, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, సర్పంచి గంజిమాల దేవికి నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కుక్కునూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వెంకటాపురంలో తెదేపా జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు బొక్కా బాబూరావు, శివాజీ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని దేవాలయాలు కిక్కిరిశాయి. పెదరావిగూడెంలోని కేదారేశ్వరుని ఆలయం భక్తులతో నిండిపోయింది. కొత్త సంవత్సరం , అందునా శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం కావటంతో శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. ఈ ఏడాది వాట్సాప్‌లు, ముఖపుస్తకాలు, ట్విట్టర్‌లు వంటి సామాజిక ప్రసార మాధ్యమాల్లో అభినందనలు తెలుపుకొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి చలపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తికి మండల నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

వేలేరుపాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వేలేరుపాడు, భూదేవిపేట, రుద్రంకోట, రేపాకగొమ్ము గ్రామాల్లోని క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శివకాశీపురం, భూదేవిపేట, రుద్రంకోట గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అర్హులందరికీ రేషన్ కార్డులు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరులో మండలంలోని అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. టి.నరసాపురంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 18,093 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. వాటికి అదనంగా 521 కార్డులను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.

రాయితీపై స్ప్రేయర్లు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలో సన్న, చిన్నకారు, మహిళా రైతులకు 50 శాతం రాయితీపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 70 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ బ్యాటరీ, తైవాన్ స్ప్రేయర్లను ఇవ్వనున్నట్లు ఏవో డి.ముత్యాలరావు తెలిపారు. టి.నరసాపురంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్ పూర్తి ధర రూ.4,829 కాగా ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీపై రూ.1,620, ఇతర రైతులకు రూ.2,415కు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే తైవాన్ స్ప్రేయర్ పూర్తి ధర రూ. 18,825 కాగా ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.6,100, మిగిలిన రైతులకు 9,500కు అందిస్తున్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు టి.నరసాపురంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది మరింత సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయనున్నట్లు క్లబ్ నూతన అధ్యక్షుడు గుడిమెట్ల గంగాధరరావు పేర్కొన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. క్లబ్ గవర్నర్ వీవీ. మురళి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు గంగాధరరావు మాట్లాడుతూ ఇప్పటివరకూ చేసిన కార్యక్రమాలకు భిన్నంగా మరికొన్ని చేపట్టి అందరికీ అండగా నిలుస్తామని పేర్కొన్నారు. క్లబ్ కార్యదర్శిగా చోడిశెట్టి నాగరాజు, కొమ్మూరి చైతన్య ప్రమాణం చేశారు. పలువురు క్లబ్‌లు స్థానికులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ మేఘలాదేవి పేర్కొన్నారు. ఎంపీపీ అయినపర్తి చందన ఇంటి వద్ద క్రిస్మస్ వేడుకలను ఆదివారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేఘలాదేవి మాట్లాడుతూ శాంతిమార్గంలో తోటివారిని ప్రేమిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఎంపీపీ చందనతో కలిసి ఆమె కేకును కోశారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు, మండల కాపు సంఘం అధ్యక్షులు మంచాల వెంకయ్యనాయుడు, సహకార బ్యాంకు మేనేజరు మోహనరావు, తెదేపా నాయకులు అయినపర్తి శోభన్ బాబు, బొబ్బర రాజు, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి చినబాబు అరుంధతి యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు



కేకును కోస్తున్న మేఘలాదేవి, ఎంపీపీ చందన

'దారి' కాచిన ముప్పు



వేలేరుపాడు ఆసుపత్రి సమీపంలోని ప్రమాదకర మలుపు



బండ్లబోరు గ్రామం మలుపు వద్ద పెరిగిన పొదలు

గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. వేలేరుపాడు-రుద్రంకోట, వేలేరుపాడు - కొయిదా, మేడేపల్లి - వేలేరుపాడు మధ్యలోని ప్రధాన రహదారుల్లో గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనేకమంది వాహనచోదకులు గాయాలతో ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. ప్రధానంగా సుద్దగుంపు, కట్కూరు, కొత్తూరు, రుద్రంకోట, మద్దిగట్ల, బండ్లబోరు గ్రామాల సమీపంలో గుంతలతో రహదారులకు ఇరువైపులా పొదలు పెరిగి ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో వేగంగా వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

– న్యూస్‌టుడే, వేలేరుపాడు



నిర్మాణంలో ఉన్న పశు వైద్యశాల

ఎట్టకేలకు పశు వైద్యశాల నిర్మాణం

దిప్పకాయలపాడు (కొయ్యలగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: దిప్పకాయలపాడు పశువుల ఆసుపత్రి భవన నిర్మాణంలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. స్థానిక పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరడంతో నూతన భవనానికి ఆర్ఐడీపీ కింద గతేడాది రూ.32.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. కన్నాపురం, దిప్పకాయలపాడు, మంగపతిదేవిపేట పంచాయతీలతో పాటు పొరుగున ఉన్న బుట్టాయగూడెం మండలంలోని గ్రామాల రైతులు తమ పశువులను వైద్యం కోసం ఈ ఆసుపత్రికి తీసుకొస్తుంటారు.

సినిమా

పోలవరం	
గంగాభవాని	ఎంసీఏ
కొయ్యలగూడెం	
మహాలక్ష్మి	ఎంసీఏ
శ్రీ రామదుర్గ	ఒక్కక్షణం
దుర్గామహాల్	ఒక్కక్షణం
చింతలపూడి	
శ్రీరత్న	ఎంసీఏ
శ్రీరత్నమినీ	హాలో
శ్రీ శారద	ఒక్కక్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్
జంగారెడ్డిగూడెం	
లక్ష్మీ	హాలో
సౌభాగ్య	జ్యో మంబి 3డి
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ
శ్రీపద్మ	ఒక్కడు మిగిలాడు

తాడేపల్లిగూడెం

రంగవల్లులకు..
ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906




ఆర్. దేవి, పెదతాడేపల్లి



ములగాల శ్రీరంగ నాయకమ్మ, తాడేపల్లిగూడెం

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

తణుకు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తణుకు పట్టణంలో చోటు చేసుకుంది. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు (21) కూలి పని చేస్తు జీవిస్తున్నారు. తణుకు పట్టణంలోని కేశవస్వామి ఆలయం సమీపంలో నడుస్తూ వెళ్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందారు. పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టు కొంచెం.. లాభాలు ఘనం

● అన్నదాత వినూత్న ఆలోచన ● నాటుకోళ్ల పెంపకంతో ఆదాయం

వెంకట్రామన్నగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: వ్యవసాయం వ్యయసాయంగా మారిన తరుణంలో యువతరం ఆలోచన తీరు మారుతోంది. అందరిలా కాకుండా వినూత్నంగా ఆలోచించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చేలా ప్రణాళికలు రచించుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ విజయపథంలో నడుస్తున్నారు. సాగులో ఆశించిన మేర లాభాలు రాకపోవటంతో నాటుకోళ్ల పెంపకం చేపడితే ఎలా ఉంటుందోనని ఆలోచన చేశారు. ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడంతో లాభాలు సొంతం చేసుకుంటున్నారు. సహచర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే మండలంలోని వెంకట్రామన్నగూడెం గ్రామానికి చెందిన యాదగని నారాయణరావు. ఆరేళ్ల క్రితం గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కోడి గుడ్లను సేకరించి కోడిపిల్లల ఉత్పత్తిని ప్రారంభించారు. ఇందులో దేశవాళీ ఆసిల్ జాతికి చెందిన పీళా, కాళా కోళ్లను, మధ్యప్రదేశ్‌కు చెందిన కడక్‌నాథ్ వంటి మూడు రకాల కోళ్లున్నాయి. ఏటికేడాది కోళ్ల సంఖ్య కూడా పెరుగుతుండటంతో అవి ఉండేందుకు వీలుగా రెండున్నర ఎకరాల్లో నాలుగు రేకుల షెడ్డులను ఏర్పాటుచేశారు.

కోడిపిల్ల ఖరీదు

ప్రస్తుతం ఈ షెడ్లలో మూడు నెలల పిల్లలు 700, రోజుల పిల్లలు 500, పెద్దవి కోడిపుంజులు 250 చొప్పున మూడు బ్యాచ్‌లున్నాయి. ఆసిల్ జాతికి చెందిన ఒక రోజు కోడిపిల్లను రూ. 50కి, కడక్‌నాథ్ జాతికి చెందిన కోడిపిల్లను రూ. 75 చేసి విక్రయిస్తున్నారు. వీటితోపాటు పెళ్లిళ్లు, శుభకార్యాలయాలకు జిల్లాలోని తణుకు, ఏలూరు, భీమవరం ప్రాంతాలతోపాటు విజయవాడకు చెందిన పలువురు వ్యాపారులు ఇక్కడకొచ్చి కోడి మాంసాన్ని కొనుగోలు చేస్తున్నారు. కిలో మాంసాన్ని రూ. 220 చేసి విక్రయిస్తున్నారు. వీరేకాకుండా హైదరాబాద్‌కు చెందిన హోటళ్ల నిర్వాహకులు కూడా ఇక్కడకొచ్చి కోడి మాంసం తీసుకెళ్తున్నారు. కోళ్లు ఆరు నెలల నుంచి గుడ్లు పెడుతున్నాయి. ఒక్కో కోడి 80 నుంచి 100 గుడ్లు వరకూ పెడుతున్నాయి. వీటిని మళ్లీ పొదగేసి కోడి పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. కిలోన్నర బరువు పెరగడానికి ఆరు నెలలకు ఒక్కో కోడి పిల్లకు మేత నిమిత్తం రూ. 240 చొప్పున వెచ్చిస్తున్నారు. ఇలా షెడ్డులోని కోళ్లన్నింటికి ఆరు నెలలకు రూ. 2.40 లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నారు. లాభాలను సొంతం చేసుకుంటున్నారు.



నాటు కోళ్లు

నాటుకోడి మాంసానికి గిరాకీ



ప్రస్తుతం మార్కెట్‌లో నాటుకోడి మాంసానికి గిరాకీ ఉండటంతో జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు హైదరాబాద్ నుంచి హోటళ్ల నిర్వాహకులు ఇక్కడకొచ్చి కోడి మాంసాన్ని కొనుగోలు చేస్తున్నారు. వీరితోపాటు పెళ్లిల్లు, శుభకార్యాలు నిర్వహించుకునేవారు కూడా మాంసం తీసుకెళ్తుండటంతో ఏడాదికి రూ. 5 లక్షల వరకూ లాభాలొస్తున్నాయి. రెండున్నర ఎకరాల పంట మీద కూడా ఇంత ఆదాయం రాదు. కాస్త శ్రమ, కనీస జాగ్రత్తలను తీసుకుంటే నాటుకోళ్ల పెంపకం రైతులకు ఎంతో లాభదాయికంగా మారుతోంది.

- యాదగని నారాయణరావు, వెంకట్రామన్నగూడెం

వృద్ధులకు వస్త్రదానం



వృద్ధులకు వస్త్రదానం చేస్తున్న దృశ్యం

పెంటపాడు, న్యూస్‌టుడే: స్థానిక కూనాకరపేటలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు తెన్నేటి సంజయ్‌ఖాన్ నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద వృద్ధ మహిళలు, వితంతువులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. సంజయ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాభావంతో వ్యవహరించాలన్నారు. అసూయ, ద్వేషాలతో ఆరోగ్యం పాడవుతుందని, మంచి మనసు ఉంటే సంతోషంగా ఉంటామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు తానేటి ఆనందరావు, క్రాంతి, అమిత, రమేష్, కుమార్ రాజా మనోజ్, సింధూర్ పాల్గొన్నారు.

కేసుల నమోదు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం తేతలి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన కొట్లాట సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్‌కె రమేష్ తెలిపారు. గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామానికి చెందిన పసుపులేటి సత్యనారాయణ, పుసుపులేటి ఏసు, వీరవల్లి వెంకన్న, వీరవల్లి ఈశ్వరరావులు మధ్య వివాదంతో ఘర్షణపడ్డారు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం తణుకు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీహెచ్‌కే రమేష్ వెల్లడించారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: కె. ఇల్లిందలపర్రు ప్రాంత పొలాల్లో పేకాడుతున్న 5గురు జూదరులను అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్సై జి. శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. వీరి నుంచి రూ. 2800 నగదు, 4చరవాణిలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

పుంతలో ముసలమ్మ ఆలయ వార్షికోత్సవాలకు శ్రీకారం

కొబ్బరితోట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని కొబ్బరితోటలో ఉన్న పుంతలో ముసలమ్మ ఆలయ 35వ వార్షికోత్సవాలు యువ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారి మంగళస్నానం, సుప్రభాత సేవ, ప్రత్యేక పుష్పాలంకరణ, విశేషపూజలు నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు రాజా త్రినాథ్, అధ్యక్షుడు పోతుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దర్శిపర్రులో..

దర్శిపర్రు (పెంటపాడు), న్యూస్‌టుడే: దర్శిపర్రులో వేంచేసిన పుంతలో ముసలమ్మ జాతర సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. రాత్రి అమ్మవారికి సన్నాయి మేళం, గరగలు, బ్యాండు, కర్రసాము, తీన్‌మార్ డప్పులు, బాణసంచాతో గ్రామోత్సవం చేశారు. దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వివిధరకాల వ్యాపార దుకాణాలు వెలిశాయి. అయిదురోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు.




తాడేపల్లిగూడెం, దర్శిపర్రులో కొలువైన అమ్మవార్లు

విభాజకాన్ని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

యువకుడి మృతి, మరొకరికి గాయాలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరు గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంటపాడు మండలం రాయచర్లకు చెందిన గాడి సాయికృష్ణ (23) తాపీ పనులు చేస్తుంటారు. ఆయన గతనెల 31న ఏలూరు బావిశెట్టివారిపేటలో బంధువుల ఇంట్లో దిన కార్యానికి హాజరయ్యారు. ఆ రోజు రాత్రి అక్కడి యువకులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున తన బంధువైన బావిశెట్టివారిపేటకు చెందిన చామంటి నాగేంద్రకుమార్‌తో కలిసి రాయచర్ల వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పైకి వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం రహదారి విభాజకాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు నాగేంద్రకుమార్‌కు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతున్నారు. ఏలూరు గ్రామీణ ఎస్సై నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదనపు పనిభారాన్ని తగ్గించాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు అదనపు పని భారాన్ని తగ్గించి ప్రభుత్వ విద్యాభివృద్ధికి కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఐ. వి. సత్యం ప్రభుత్వాన్ని కోరారు. నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా సోమవారం యూటీఎఫ్ మండల శాఖ సమావేశం నల్లజర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐ. వి. సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను చదువు చెప్పేందుకే కాకుండా అనేక పనులకు వాడుకుంటోందన్నారు. ఫలితంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడటం లేదని అన్నారు. అలాగే ప్రభుత్వ లక్ష్యం పూర్తికావడంలేదన్నారు. పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధి బాధ్యతలను ఉపాధ్యాయుల నుంచి తప్పించాలన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగస్వాములు అవుతారు కానీ పూర్తి బాధ్యతలు తీసుకోరన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండుచేస్తూ డివిజన్ స్థాయిలో ఈనెల 9న నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి సి. హెచ్. ఎస్. ఎస్ మనోహర్‌కుమార్, గౌరవాధ్యక్షుడు ప్రత్తిపాటి మురళీధరరావు, ఎస్. ఎం. ఆలీసాహెబ్, పి. వి. అప్పారావు, గుజ్జుల చిట్టిబాబు, ఎస్. సత్యనారాయణ, ఎన్. భవాని, అసోసియేట్ అధ్యక్షుడు కె. జె. డి. వి. ప్రసాద్, పి. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులపై కేసులు

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఆదివారం అర్ధరాత్రి పట్టణంలోని పలు ప్రధాన కూడాల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం తాగి వాహనాలపై వెళ్తున్న తొమ్మిది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.



తాడేపల్లిగూడెం

వెంకట్రామ	ఎంసీఏ
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణ స్క్రీన్స్2	జుమాంజీ

గణపవరం

మహాలక్ష్మి	ఎంసీఏ
కుమారి	హలో

శ్రీవారి ట్రస్టుకు రూ.50 వేల విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఓ దాత రూ.50 వేల విరాళం అందజేశారు. ఉంగుటూరు మండలం పెదవుటపల్లికి చెందిన కేసన శేఖర్ వాసు తన తల్లిదండ్రులు రాము, ప్రసూనాంబ పేరున విరాళాన్ని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు సోమవారం అందజేశారు. ఈఓ దాతను అభినందించి ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.

తాడేపల్లిగూడెం



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొబ్బరితోట, గణేష్‌నగర్, సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే:

నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఏడాదంతా అందరికీ మేలు జరగాలని ప్రజలు సమీప ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. క్రైస్తవ సోదరులు ప్రార్థన మందిరాల్లో ప్రార్థనలు నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు ముఖ్య ప్రజాప్రతినిధులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

★ స్వచ్ఛంద సంస్థలు పట్టణంలో చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో పేరిచర్ల ఫౌండేషన్ ఆధర్వ్యంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు మంత్రి హాజరయ్యారు. మహిళలకు దుప్పట్లు, చీరలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తొలుత ఆయన కేకు కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పేరిచర్ల మురళీ కృష్ణంరాజు, భాజపా నియోజకవర్గ కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు, కౌన్సిలర్ యెగ్గిన నాగబాబు, పోతుల అన్నవరం పాల్గొన్నారు.


కేకు కోస్తున్న మంత్రి మాణిక్యాలరావు


వేడుకల్లో పాల్గొన్న నాని, తెదేపా నాయకులు


వేడుకల్లో పాల్గొన్న పురపాలక ఛైర్మన్, సిబ్బంది

★ నూతన సంవత్సరం ప్రజలకు మంచి చేకూర్చాలని మాజీ శాసన సభ్యుడు, తెదేపా నియోజకవర్గ సమన్వయ కర్త ఈలి నాని ఆకాంక్షించారు. పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. తెదేపా నాయకులు, పలు శాఖల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు తాటికాయల వీరన్న, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామ్‌ప్రసాద్ చౌదరి దాట్ల జగన్నాథరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, ఎన్‌వీ సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

★ గణేష్‌నగర్‌లోని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పురపాలక అధికారులు, కౌన్సిలర్లు ఛైర్మన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో తెదేపా పాలనలో అన్ని వర్గాలవారికి శుభాలు జరుగుతాయని ఎంపీపీ గన్నమని దొరబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. దొరబాబు కేకు కోశారు. ముందుగా ఎంపీడీవో వి.వి.రామాంజనేయ శర్మ, ఈఓపీఆర్డీ కె.వెంకట్రావు, ఎంఈవో వి.హనుమ, ఏపీవో ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు (పెంటపాడు), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్తిపాడు జీడీఎం బేతేల్ క్రిస్టియన్ అసెంబ్లీలో వ్యవస్థాపకుడు గెడ్డం వరప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పెనుమాక రవిప్రకాష్ దైవ సందేశమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, పాటలు, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు మల్లిపూడి గద్వోను, జాలాది ప్రసాద్, కొల్లి సురేష్, తానేటి పేతురు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న దృశ్యం

గ్రామదర్శిని

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:

రామన్నగూడెం: గ్రామం నుంచి చినతాడేపల్లి వెళ్లే తారురోడ్డు రాళ్లుపైకి లేచి అధ్వానంగా మారింది. రహదారిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కుంచనపల్లి: గ్రామంలోని పలు అంతర్గత రహదారులను సీసీ రహదారులుగా తీర్చిదిద్దుతున్నారు.

మారంపల్లి: గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం షెడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

పడాల: గ్రామంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన ఫిల్టర్‌బెడ్‌ను, మంచినీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకొచ్చేలా పాలకులు, అధికారులు కృషి చేయాలని కోరుతున్నారు.

ఎల్.అగ్రహారం: గ్రామంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

'బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు'

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని గోయెంకా మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న దూరవిద్యా కేంద్రం మహిళా ఉద్యోగుల పట్ల బెదిరింపులకు దిగితే సహించేది లేదని కళాశాల డైరెక్టర్ గండికోట రాజేంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల పరిపాలన అధికారి వి.లక్ష్మిని దీనిపై వివరణ కోరినట్లు తెలిపారు. ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసే హక్కు ఎవరికైనా ఉందన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు సిద్ధాంతాలను బోధించారు. సువార్తికులు క్రీస్తు గీతాలను ఆలపించారు. పలు చర్చిల వద్ద అన్నసమారాధన చేశారు. రాత్రి పాస్టర్లు సంఘస్థులందరికీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రీస్తు గీతాలకు చిన్నారులు నిర్వహించిన నృత్యాలు, నాటికలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలు చర్చిలకు అలంకరించిన విద్యుద్దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

7న 5కె పరుగు

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉంగుటూరు మండలం నారాయణపురంలో జిల్లా స్థాయిలో 5కె రన్ నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్‌ఏ అజీజ్ తెలిపారు. నారాయణపురంలోని సమతా గేమ్ అండ్ స్పోర్ట్స్ క్లబ్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ 5కె రన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాలతో పాటు జిల్లా స్థాయిలో నారాయణపురంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతంలో కాకుండా గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ద్వారా వ్యాయామం, క్రీడలపై యువతకు ఆసక్తి పెంచడానికి దోహదపడుతుందన్నారు. దీని కోసం ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేస్తుందని, వీటిలో రూ.2.50 లక్షలు టీషర్టులు, టోపీలకు, మిగిలిన రూ.50 వేలు నిర్వహణ, బహుమతుల నిమిత్తం ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. బాలుర, బాలికల విభాగంలో బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఔత్సాహికులు క్రీడా దుస్తులు, బూట్లు ధరించి హాజరవ్వాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ మంత్రి, కలెక్టర్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని అజీజ్ చెప్పారు. ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక చింతలపాటి బాపిరాజు క్రీడామైదానంలో 5కె రన్ ప్రారంభ, ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డీఎస్‌డీవో ఖోఖో, స్విమ్మింగ్, స్కేటింగ్ కోచ్‌లు పి.నరసింహారావు, బి.గణేష్, ఎస్‌కె.కరీమ్, స్థానిక క్లబ్ సభ్యులు గణపతి రాజు, వి.సత్యనారాయణ రాజు, వి.శాంతరాజు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

అత్తిలి, న్యూస్‌టుడే: అత్తిలి శివాలయం వద్ద కొలువై ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాలధారులు ప్రత్యేక భజనలు చేశారు. గ్రామ ప్రజలకు అన్నసమారాధన నిర్వహించారు. గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యం వహించగా అర్చకుడు అయిలూరి కృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.


పుష్పాలంకరణలో అయ్యప్ప స్వామి

★ అత్తిలి గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప ఆలయంగా ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారి ప్రతిమను ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలతో స్వామి ఊరేగింపు ఘనంగా సాగింది. స్వామి గ్రామ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాన్ని శబరినాథ్ వాడపల్లి సత్యనారాయణాచార్యులు పర్యవేక్షించారు.

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

తణుకు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తణుకు పట్టణంలో చోటు చేసుకుంది. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు (21) కూలి పని చేస్తు జీవిస్తున్నారు. తణుకు పట్టణంలోని కేశవస్వామి ఆలయం సమీపంలో నడుస్తూ వెళ్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందారు.

అన్ని రంగాల్లో రాణించాలి

జట్లపాలెం (పెంటపాడు), న్యూస్‌టుడే: కాపులు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టరు యర్రా నవీన్ సూచించారు. జట్లపాలెం రామాలయం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన కాపు సంఘం సమావేశంలో ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం కాపులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు స్వయం ఉపాధి రుణాలు, విద్యార్థులకు విద్యారుణాలు, మహిళలకు కుట్టుశిక్షణతోపాటు ఉచితంగా కుట్టుయంత్రాలను పంపిణీ చేస్తోందని వివరించారు. కాపులను బీసీలుగా తీర్మానించి కేంద్రానికి పంపించిందన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు పెనుబోతుల బాలాజీ, గోళ్ల మురళీకృష్ణ, అక్షింతల శ్రీను, భాజపా నాయకుడు కుదుళ్ల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు పాశం బులి వెంకటరమణ, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు వల్లేపల్లి గోపాలకృష్ణ, ఉపాధ్యాయుడు కుదుళ్ల నారాయణ పాల్గొన్నారు.


నవీన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రోడ్డు వేశారు.. అసంపూర్తిగా వదిలేశారు

కడకట్ల (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని 31వ వార్డు రెండో పైవంతెనకు సమీపంలో నిర్మించిన సిమెంట్ రహదారిని అసంపూర్తిగా వదిలేశారు. ఈ రోడ్డు నిర్మించి సుమారు అయిదు నెలలు గడుస్తున్నా ఇంకా వినియోగంలోకి రాలేదు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత రహదారికి ఇరువైపులా, చివర గ్రావెల్ (ఎర్రమట్టి) వేయాల్సి ఉంది. పురపాలక అధికారులు అలా చేయకపోవడంతో స్థానిక ప్రజలు రాకపోకలు సాగించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు చాలా ఎత్తున ఉండటంతో ఇటుగా వెళ్లేందుకు వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు.


అధ్వానంగా మారిన రహదారి

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి గ్రామోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిరోజు ద్వారకాతిరుమల క్షేత్రంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం తొళక్కం వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం ఘనంగా జరింది. ఊరేగింపుగా గ్రామంలోకి వచ్చిన స్వామికి భక్తులు కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు.

తణుకు

నేడు 104 వైద్య సేవలు అందే ప్రాంతాలు

నరేంద్ర కూడలి (తణుకు), న్యూస్‌టుడే: తణుకు క్లస్టర్ వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మంగళవారం చందన్న సంచార వైద్య (104) వైద్య సేవలు అందించనున్నట్లు కొవ్వూరు డివిజన్ ఉప వైద్య అధికారిణి పి.శైలజ తెలిపారు. ఉదయం తణుకు మండలం మహాలక్ష్మిచెరువు, ఎర్రాయిచెరువు మధ్యాహ్నం వీరభద్రపురం గ్రామాల్లో వైద్య సేవలు అందజేస్తారని వెల్లడించారు.



పురవీధుల్లో ఊరేగుతున్న అయ్యప్ప స్వామి

పేదోడికి అండగా 'జన్మభూమి'!

✵ 400 రేషన్ కార్డులు.. 450 పింఛన్ల పంపిణీ ✵ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

అత్తిలి, న్యూస్‌టుడే

అత్తిలి మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు సభలను నిర్వహిస్తారు. గత జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో అత్యధికంగా రేషను కార్డు, పింఛనుదారులే ఎక్కువ. ప్రస్తుత జన్మభూమిలో అర్హులందరికీ వాటిని అందించనున్నారు. అత్తిలి మండలంలో గత నాలుగు జన్మభూమిలతో పోల్చితే ఈ ఏడాది పింఛన్లు అత్యధికంగా ఇవ్వనున్నారు. ప్రజల నుంచి 750 దరఖాస్తులు అందగా గ్రామ జనాభా ప్రాతిపదికన 450 వరకు నూతన పింఛన్లు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రమైన అత్తిలిలో ఈసారి 130 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఇక రేషన్ కార్డుల విషయానికొస్తే ప్రతి పేదవాడికి ఎంతో అవసరం. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషను కార్డు తప్పనిసరి. గత జన్మభూమిలో అందించిన దరఖాస్తులతో పాటు సాధారణ రోజుల్లో వచ్చిన అన్ని దరఖాస్తులు కలిపి 445 అందాయి. వీటిలో 45 దరఖాస్తులు మినహా 400 దరఖాస్తులు అంతర్జాలంలో పొందుపర్చారు. ప్రస్తుత జన్మభూమిలో 400 మందికి రేషను కార్డులు అందించనున్నామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

ప్రాథమిక వైద్య పరీక్షలు

జన్మభూమి సభల్లో అత్తిలి, మంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. సభలకు హాజరయ్యే పేదలకు ప్రాథమిక వైద్య పరీక్షలు చేస్తారు. మందులను ఉచితంగా అందిస్తారు. మెరుగైన వైద్యం అందించాల్సి ఉంటే పెద్దాసుపత్రికి పంపించే ఏర్పాట్లుచేస్తారు. వైద్య శిబిరాలతో మండలంలోని 65 వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. ప్రజలు ఆయా తేదీల్లో నిర్వహించే జన్మభూమి సభల్లో వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చు.



పేదోడికి అండగా జన్మభూమి నిలవాలనేది ప్రభుత్వ సంకల్పం. అందుకే ప్రతి ఆరు నెలలోసారి నిర్వహించే జన్మభూమి - మాఊరు కార్యక్రమం ద్వారా పేదలకు మేలు చేకూర్చుతోంది. సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ప్రతి పంచాయతీ వద్ద గ్రామ సభలు ఏర్పాటుచేసి ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ.. లబ్ధిదారులకు పథకాల ఫలాలను అందించడం సభల ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ సూచనలతో జనవరి 2 నుంచి గ్రామాల్లో నిర్వహించే సభలను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సన్నద్ధమయ్యారు.

ఉచిత పశువైద్య శిబిరాలు

జన్మభూమి సభల్లో పశు సంవర్ధక శాఖ ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది. సభలు ఏర్పాటుచేసిన చోటకు మండల పశు వైద్యాధికారులు వస్తారు. శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేస్తారు. వాటికి టీకాలు వేస్తారు. రైతులకు పాడి పశువుల పెంపకంపై సూచనలు, సలహాలు ఇస్తారు. మండలంలో మొత్తం 15 వేల పశువులు ఉన్నాయని, ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి కె.ఎస్.భావన్నారాయణ తెలిపారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు

ఐసీడీఎస్ పెనుమంట్ర ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకుల సమక్షంలో ఆయా గ్రామాల్లోని గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తారు. జన్మభూమి సభల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరవుతారు. గర్భిణులకు పసుపు, కుంకుమ, రవిక, పండ్లు అందజేసి ఆశీర్వదిస్తారు.

నేటి నుంచి 'జన్మభూమి- మా ఊరు'

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 2 నుంచి 11 వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమానికి దీటుగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రస్తుత ఐదో విడత జన్మభూమి - మా ఊరును ప్రత్యేకంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ, ప్రజా సమస్యలను తెలుసుకోవడం వంటి వాటిని నిర్వహించేవారు. దీనికి భిన్నంగా ప్రజా సమస్యలతో పాటు సంక్షేమ పథకాల అమలు, ముఖ్యమంత్రి చంద్రబాబుతో నేరుగా టెలివిజన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వినిపించనున్నారు. వీటితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజారోగ్య, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, శానిటేషన్, వంటి శాఖలపై ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

ప్రత్యేక బృందాలతో..

పురపాలక సంఘ పరిధిలో 34 వార్డులు ఉండగా సుమారు 94 వేల మంది జనాభా ఉన్నారు. వార్డుల్లో జన్మభూమిని నిర్వహించడానికి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, రెవెన్యూ, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్, విద్య వంటి శాఖల నుంచి ఏడుగురు సభ్యులను ఒక బృందంగా ఏర్పాటు చేశారు. ఇలా మొత్తం ఏడు బృందాలను వార్డుల్లో జరిగే జన్మభూమితో పాటు సాయంత్రం వరకు అదే వార్డులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించనున్నారు. వీరితో పాటు సభ్యులు చేస్తున్న పనులను పర్యవేక్షించడానికి పన్నెండు మందితో టౌన్ లేవల్ మూవింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. రోజుకు నాలుగు వార్డుల చొప్పున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు జన్మభూమి నిర్వహించి అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు సంక్షేమల పథకాలపై, రోజుకి ఒక అంశంపై అవగాహన కల్పించనున్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు (పాతచిత్రం)

గత జన్మభూమిలో వినతులు

గతంలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో 1176 మంది ఆయా సమస్యల నిమిత్తం విన్నవించుకున్నారు. వీటిలో ప్రధానంగా ఇళ్ల స్థలాలకు 589, రేషన్ కార్డులకు 306 , పింఛన్లకు 124 , ఇళ్లకు 98, ఇతర సమస్యల పరిష్కారానికి 57 మంది చొప్పున విన్నతులు అందించారు. వీటిని పరిష్కరించే దిశగా ఆన్‌లైన్ ప్రక్రియ కూడా చేపట్టారు.

కొత్తగా 500 పింఛన్ల మంజూరు



పురపాలక సంఘ పరిధిలో 659 మంది పింఛన్లకు దరఖాస్తులు చేయగా అర్హత ఉన్న 500 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని జన్మభూమి- మా ఊరులో పంపిణీ చేస్తాం. వీటితో పాటు రేషన్ కార్డులు కూడా పంపిణీ చేస్తాం, అందరికీ ఇళ్లు పథకంలో పట్టణంలో 2920 మందికి మొదటి విడత కింద ఇళ్లు నిర్మించి ఇస్తాం. మిగిలిన లబ్దిదారులకు రెండో విడతలో ఇళ్లు నిర్మిస్తాం. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలి.

- పరిమి వెంకన్నబాబు, మున్సిపల్ ఛైర్మన్, తణుకు

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

అత్తిలి, న్యూస్‌టుడే: అత్తిలి శివాలయం వద్ద కొలువై ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాలధారులు ప్రత్యేక భజనలు చేశారు. గ్రామ ప్రజలకు అన్నసమారాధన నిర్వహించారు. గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యం వహించగా అర్చకుడు అయిలూరి కృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.



పుష్పాలంకరణలో అయ్యప్ప స్వామి

ఘనంగా ఊరేగింపు

అత్తిలి గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప ఆలయంగా ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారి ప్రతిమను ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలతో స్వామి ఊరేగింపు ఘనంగా సాగింది. స్వామి గ్రామ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాన్ని శబరినాథ్ వాడపల్లి సత్యనారాయణాచార్యులు పర్యవేక్షించారు.

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

తణుకు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తణుకు పట్టణంలో చోటు చేసుకుంది. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు (21) కూలి పని చేస్తు జీవిస్తున్నారు. తణుకు పట్టణంలోని కేశవస్వామి ఆలయం సమీపంలో నడుస్తూ వెళ్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందారు. పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ సమాచారం

హౌసింగ్‌బోర్డు కాలనీ (తణుకు), న్యూస్‌టుడే



❖ దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 27, 28 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్నవారికి ఈ నెల 2న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330.

❖ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 26, 26 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈ నెల 2న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776.

❖ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 27న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈ నెల 2న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534, 227544.

❖ శ్రీ లలితాదేవి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 27న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈ నెల 2న డెలివరీ ఇస్తారు. ఫోన్: 223469, 833 301 9066.

సినిమా

తణుకు	
వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఊ
నరేంద్ర	గరుడవేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
ప్రత్యూష డిజిటల్	జవాన్
లక్ష్మి	ఒక్క క్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ
అత్తిలి	
వెంకట్రామ	ఎంసీఏ
కనకదుర్గ	హలో

పొదలాడలో క్రికెట్ పోటీలు

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం పొదలాడ గ్రామంలో నూతన సంవత్సర ం సందర్భంగా సోమవారం వైకాపా ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం వైకాపా మండల అధ్యక్షుడు కె.ప్రసాదు విజేతలకు బహుమతులు అందించారు. నిర్వాహకులు పెచ్చెట్టి పెదసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసుల నమోదు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం తేతలి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన కొట్లాట సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్‌కె రమేష్ తెలిపారు. గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామానికి చెందిన పసుపులేటి సత్యనారాయణ, పుసుపులేటి ఏసు, వీరవల్లి వెంకన్న, వీరవల్లి ఈశ్వరరావులు మధ్య వివాదంతో ఘర్షణపడ్డారు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం తణుకు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీహెచ్‌కే రమేష్ వెల్లడించారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: కె.ఇల్లిందలపర్రు ప్రాంత పొలాల్లో పేకాడుతున్న 5గురు జూదరులను అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్సై జి.శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. వీరి నుంచి రూ.2800 నగదు, 4చరవాణిలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

తణుకు

సభ్యత్వం పొందాలి

ఉండ్రాజవరం,న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులంతా సభ్యత్వం పొందాలని సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి తెలిపారు. ఉండ్రాజవరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ నిధిని వేరే కార్యక్రమాలకు మళ్లించరాదన్నారు.

ఆశయాలు, లక్ష్యాలు తరచూ మార్చుకునేవారు చివరకి ఏమీ సాధించలేరు.

పల్లె నేపథ్యం..



ప్రతిభ అనంతం..!

☛ సర్కారు వనంలో గుబాళించిన ప్రతిభ



కె.ఇల్లిందలపర్రులో క్రీడాపోటీల్లో కబడ్డీ ఆడుతున్న బాలికలు

ఇరగవరం, న్యూస్‌టుడే: వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన గ్రామీణ ప్రాంత బాలికలు. చిన్నతనం నుంచే ఆటలపై ఆసక్తి చూపుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కెవీఆర్ సుబ్బారావు ప్రోత్సాహంతో తమలో దాగి ఉన్న క్రీడాసక్తికి పదును పెట్టుకుంటున్నారు. అంకురిత దీక్ష, నిరంతర సాధనతో వివిధ క్రీడల్లో రాణిస్తూ భవిషత్తు లక్ష్యాల వైపు దూసుకెళ్తున్నారు. ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో విజయబావుట ఎగురవేశారు కె.ఇల్లిందలపర్రులోని ఉన్నత పాఠశాల క్రీడాకారిణులు.

పరుగులో రాణి

పేరు: కారెం రహేల్

చదువు: 6వ తరగతి



తల్లిదండ్రులు: నాగబాబు(పురపాలక సంఘ కార్మికుడు),దుర్గ (గృహిణి)

ప్రవేశం ఉన్న క్రీడలు: పరుగు, హైజంప్, లాంగ్ జంప్, కబడ్డీ

లక్ష్యం: పోలీసు ఆధికారిణి కావాలి

సాధించిన విజయాలు : సబ్ జూనియర్స్ బాలికల విభాగం 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెల్లో మండల స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి, హైజంప్‌లో మొదటి స్థానం. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే పరుగు పందెల్లో ప్రథమంగా నిలుస్తూ వస్తోంది.

ప్రథమ స్థానంలో నిలుస్తూ..

పేరు: ఆరిమిల్లి ప్రవల్లిక

చదువు: 8వ తరగతి



తల్లిదండ్రులు: మురళి(వ్యవసాయం) లక్ష్మి, (గృహిణి).

ప్రవేశం ఉన్న క్రీడలు: కబడ్డీ, పరుగు

లక్ష్యం: జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణిగా రాణించాలని..,

సాధించిన విజయాలు: గత ఏడాది ఖేలో ఇండియా అండర్-14 పోటీల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక. మండల స్థాయి సబ్ జూనియర్ విభాగంలో కబడ్డీలో ప్రథమ స్థానం, 400మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ

పేరు: పాతకోకిల శ్రీహర్షిత

చదువు: 9వ తరగతి



తల్లిదండ్రులు: గోపి(పెయింటర్) సలోమి, (గృహిణి)

ప్రవేశం ఉన్న క్రీడలు: కబడ్డీ, డిస్కస్ త్రో, పరుగు పందెం.

లక్ష్యం: పోలీసు అధికారిణి కావాలని

సాధించిన విజయాలు: గత ఏడాది జరిగిన జిల్లా స్థాయి ఖేలో ఇండియా కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక. సీనియర్స్ విభాగంలో మండల స్థాయి కబడ్డీ, డిస్కస్‌త్రో పోటీల్లో ద్వితీయ స్థానం.

ఇద్దరూ..ఇద్దరే..

పేర్లు : వండాని మౌనిక (8వ తరగతి), వండాని అనూష (9వ తరగతి)



తల్లిదండ్రులు: శ్రీనివాస్ (వ్యవసాయం), పుష్ప(గృహిణి)

మౌనిక ప్రవేశం ఉన్న క్రీడలు: కబడ్డీ, పరుగు, ఖోఖో

లక్ష్యం : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

సాధించిన విజయాలు: గత ఏడాది ఖేలో ఇండియా పోటీల్లో అండర్-14 కబడ్డీలో ప్రాతినిధ్యం, జోనల్ స్థాయి కబడ్డీ, ఖో.. ఖో.. పోటీల్లో ప్రతిభ చూపింది.

అనూష ప్రవేశం ఉన్న క్రీడలు : కబడ్డీ,ఖోఖో, అథ్లెటిక్స్

లక్ష్యం: ఐఏఎస్ అధికారిణి.

సాధించిన విజయాలు: జోనల్ స్థాయి ఖో..ఖోపోటీల్లో ప్రతిభ.. , కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీల్లో రాణింపు, గత సంవత్సరం జిల్లా స్థాయిలో జరిగిన ఖేలో ఇండియా అండర్-14 విభాగంలో కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం.

కబడ్డీలో మెరిక

పేరు: గండేపల్లి పూజిత

చదువు: 9వ తరగతి



తల్లిదండ్రులు: గోవిందరాజు(ఆర్ఎంపీ వైద్యుడు) సత్య (గృహిణి),

ప్రవేశం ఉన్న క్రీడలు: కబడ్డీ,హైజంప్, ఫుట్‌బాల్

లక్ష్యం: వైద్యురాలిగా రాణించాలని

సాధించిన విజయాలు: గత ఏడాది ఖేలో ఇండియా పోటీల్లో జోనల్ స్థాయిలో హైజంప్, కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం. జోనల్ స్థాయి కబడ్డీ జూనియర్స్ విభాగంలో ప్రాతినిధ్యం వహించింది.

వ్యవసాయ కుటుంబ నేపథ్యం

పేరు: బందెల యామినీ దుర్గ

చదువు: 9వ తరగతి

తల్లిదండులు: శ్రీనివాస్ (వ్యవసాయం), దేవి(గృహిణి)

ప్రవేశం ఉన్న క్రీడలు: కబడ్డీ, ఖో-ఖో

లక్ష్యం: ఐఏఎస్ కావాలని..



సాధించిన విజయాలు: జోనల్ స్థాయి ఖో-ఖో పోటీల్లో గుర్తింపు. కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో ప్రతిభ చూపింది. గత ఏడాది నిర్వహించిన ఖేలో ఇండియా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం.

రంగవల్లులకు..

ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



నెరుటూరి అన్నపూర్ణ



← జి.రుద్రమదేవి , సజ్జాపురం, తణుకు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: తణుకు మండలం వేల్పూరు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని తణుకు పట్టణం, మండలం, అత్తిలి, ఇరగవరం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తణుకు పురపాలక ఛైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు(వెంకన్నబాబు), వైస్ ఛైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, ఎంపీపీలు కట్టా అనంతలక్ష్మి, కేతా సత్యనారాయణ, గొర్తి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు ఆత్మకూరి బులిదొరరాజు, చుక్కా సాయిబాబా, మేడపాటి కృష్ణకుమారి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

దువ్వ, తణుకు పాతూరు, న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వ గ్రామంలోని దానేశ్వరి అమ్మవారి నూతన సంవత్సర కాలమానిని సోమవారం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దానేశ్వరి అమ్మవారి కాలమానిని తిథి, వార, నక్షత్రాలతో ముద్రించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ చాగంటి సురేష్‌నాయుడు, ఛైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, పురపాలక మాజీ ఛైర్మన్ దొమ్మేటి సుధాకర్, గిద్దా ధనరాజు, శీని నాగేశ్వరరావు, గిద్దా వీరరాఘవులు, ఆలయ పర్యవేక్షకులు పులపర్తి రాంబాబు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యాజ్యోతి, వాసవి జ్యోతి మానేపల్లి నారాయణమూర్తి మోమోరియల్, అమ్మనాంభ ఆశ్రమం, బేతిన సుబ్బమ్మ కుదప అప్పారావు వృద్ధాశ్రమాల్లో వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబులను అభినందించారు.

జామ్ చర్చిలో ..

కొమ్మాయి చెరువు, తణుకు పాతూరు, న్యూస్‌టుడే: స్థానిక పాతవూరులోని జామ్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ ఎం.వేణు మాట్లాడుతూ యేసుక్రీస్తు ద్వారా ఈ లోకానికి శాంతి, రక్షణ దొరుకుతుందన్నారు. పేదలకు నూతన దుస్తులు అందజేశారు. దైవ సేవకురాలు జ్ఞానప్రసన్న, యువత ఆలపించిన పలు గీతాలు అలరించాయి. కార్యక్రమంలో సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాధాకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



సంఘ విశ్వాసులనుద్దేశించి ప్రసంగిస్తున్న పాస్టర్ వేణు

వృద్ధులకు దుస్తుల అందజేత

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన సేవాదళం జిల్లా అధ్యక్షురాలు కాట్నం సుశీల అధ్యక్షతన స్థానిక జీడీఎం చర్చిలో వృద్ధులు, మహిళలకు దుస్తులు అందజేశారు. అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు తినుబండారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారుమంచి యోహన్, సుబ్బు, స్మైలీ, షేక్‌బాషా, రాంబాబు పాల్గొన్నారు.

☛ ఉందుర్తిపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొండాలమ్మపుంత ప్రాంతంలోని చెత్త నిల్వ కేంద్రం వద్దనున్న మురికివాడలో జీవిస్తున్న వారికి తినుబండారాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా న్యాయవాది కలిదిండి పద్మావతి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో ఉందుర్తి ప్రసన్నకుమార్, వంశీ, పద్మారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

ఉండి

రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలు

గణపవరం, న్యూస్‌టుడే : ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన తాళ్లపాలెం సరిహద్దులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు.. కేశవరం గ్రామానికి చెందిన వీరవల్లి శ్రీను ద్విచక్ర వాహనంపై డీజిల్‌ను తన పొలం వద్దకు తీసుకొచ్చాడు. దమ్ము చేస్తున్న మినీ ట్రాక్టర్‌లో డీజిల్ నింపేందుకు రహదారిపై ఉండగా తాళ్లపాలెం వైపు నుంచి కేశవరం వెళ్తున్న ట్రాలీ ఆటో అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనుకు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై డి.హరికృష్ణ కేసు నమోదు చేశారు.

గ్యాస్ సమాచారం

వేంద్ర, కొండేపూడి, వేంద్రఅగ్రహారం, కుముదవల్లి (పాలకోడేరు), న్యూస్‌టుడే: కుముదవల్లి, పాలకోడేరు, వేంద్ర, వేంద్రఅగ్రహారం, కొండేపూడి గ్రామాలలోని ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ ఇవ్వనున్నారు. ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి సిలిండర్లు అందిస్తారు.

ఈనాడు.. మిత్రుడు


పాలకోడేరు, న్యూస్‌టుడే:



సమస్య: కోరుకొల్లు రహదారులు భవనాల శాఖ మార్గానికి అనుకుని ఉన్న మురుగునీటి డ్రెయిన్ పలుచోట్ల పూడికకు గురవుతోంది. పూడిపోతున్న ఈ డ్రెయిన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానిక రైతు కోరుతున్నారు.

అధికారి: కోరుకొల్లులో మురుగునీటి డ్రెయిన్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. డ్రెయిన్‌ను పూడ్చివేస్తున్నవారిపై చర్యలు తీసుకుంటాం.

- కె.లీలాశివప్రసన్న, డ్రెయినేజీ శాఖ ఏఈ



సమస్య: భీమవరం-తాడేపల్లిగూడెం మార్గంలో గరగపర్రు శివారులోని నాగముని గుడిమలుపులో గొయ్యి ప్రమాదకరంగా ఉంది. ఈ గోతికి సమీపంలో ఇరువైపులా రెండు మలుపులు ఉండడంతో రాత్రి సమయంలో ఈ మలుపును గుర్తించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వెంటనే గొయ్యికి మరమ్మతులు చేయించాలని వాహనదారుడు జి.శ్రీను కోరుతున్నారు.

అధికారి: గరగపర్రు శివారులో రహదారులు భవనాలశాఖ మార్గంలో ఉన్న గోతుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరుకాగానే చర్యలు తీసుకుంటాం.

- శ్రీహరిరాజు, రహదారులు భవనాలశాఖ ఏఈఈ



సమస్య: మోగల్లులోని రేలంగి దక్షిణ కాలువపై పలుచోట్ల నిర్మించిన సిమెంట్ దిమ్మలు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా ఉన్నాయి. కాలువలోని నీటిని ఈ సిమెంట్ దిమ్మకు ఏర్పాటు చేసిన తూరల ద్వారా రైతులకు అందించాల్సి ఉంది. నిర్మాణంలోని లోపాలు, సరైన ప్రణాళిక లేకుండా నిర్మించడంతో ఇవి రైతులకు ఏవిధంగానూ ఉపయోగపడడం లేదు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఏర్పాటు చేసిన వీటిని సరిచేయాలని స్థానిక రైతు కోరుతున్నారు.

అధికారి: రేలంగి కాలువపై గతంలో ఏర్పాటు చేసిన సిమెంట్ తూరులు, దిమ్మలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- శివన్నారాయణ, జలవనరులశాఖ ఇన్‌చార్జి డీఈ

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనాడు వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబర్లకు పంపొచ్చు..

ఆకివీడు: 94401 04042

ఆకివీడు గ్రామీణ: 94412 15569

పాలకోడేరు: 98499 59923

కాళ్ళ: 80085 74524

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఉండి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సోమవారం తెల్లవారు జాము నుంచే ఆలయాలు, మందిరాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు భీమవరంలోని తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల కేక్‌ను ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధికారుల మధ్య ఆయన కోసి కోలాహలంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే శివరామరాజుకి పండ్లు, పూలదండలు వేసి అభినందించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఏఎంసీ ఛైర్మన్లు సాగిరాజు సాంబశివరాజు, మోటుపల్లి రామవరప్రసాద్, ఎంపీపీ ఆరేటి వెంకట రత్న ప్రసాద్, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల తెదేపా అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, గుండాబత్తుల నాగేశ్వరరావు, కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, జడ్పీటీసీ సభ్యులు కరిమెరక వెంకట సత్యతులసీ, బర్రే శ్రీవెంకట రమణ, మన్నె లలితాదేవీ, గేదల జాన్, ఉండి, ఆకివీడు డీసీ ఛైర్మన్లు తోట ఫణిబాబు, తోట ఏడుకొండలు, ఏఎమ్‌సీ వైస్ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు తదితరులు ఎమ్మెల్యేని అభినందించిన వారిలో ఉన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఆకివీడులో ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి మార్కెట్ సందడిగా కనిపించింది. ఆఫర్లతో పూలు, పళ్లు, కేకులు, పండ్ల దుకాణాలు కిక్కిరిశాయి. ఎన్నడూ లేని విధంగా యువత మద్యానికి దూరంగా ఉండి, కుటుంబ సభ్యులతో ఈ ఏడాది కొత్త తరహాలో వేడుక చేసుకోవడం విశేషం. స్థానిక ప్రధాన కూడలిలో నాగరాజు ఉదయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్ రెడ్డి, ఏఎస్సై సూర్యనారాయణ, సిబ్బంది కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు ప్రచారంతో రహదారులపై యువత అల్లర్లు చేయకుండా పోలీస్‌లు జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఎటువంటి ప్రమాదకరమైన సంఘటనలు జరగలేదు. పలు క్రైస్తవ ఆలయాల్లో అర్ధరాత్రి 1గంట వరకూ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.



ఆకివీడులో కేకు కోసి సంబరాల్లో పాల్గొన్న ఎస్సై సుధాకర్‌రెడ్డి, సిబ్బంది

కాళ్ల మండలంలో

కాళ్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అంతా శుభం కలగాలని ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలోని దొడ్డనపూడి గ్రామంలో ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్‌ను పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెదఅమిరంలోని వైకాపా నియోజకవర్గ కార్యాలయంలో కన్వీనరు పీవీఎల్ నరసింహరాజు అభిమానుల సమక్షంలో కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు నివాసంలో అభిమానుల మధ్య కేక్ కోశారు. దీంతోపాటు మండలంలోని పలు ఆలయాల్లో, చర్చిలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ డినామినేషన్లకు చెందిన చర్చిల్లో నూతన ఏడాదికి ఆహ్వానం పలుకుతూ ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు చేశారు. కాళ్లలో ఏసుక్రీస్తు ప్రార్థనమందిరంలో పాస్టర్ ఇస్సాకు ప్రత్యేక ప్రార్థనలు చేయగా, పెదఅమిరంలోని సెయింట్‌పాల్ లూథరన్ చర్చిలో పాస్టర్ గూడపాటి డేనియల్ కరుణాకర్ నూతనఏడాది సందర్భంగా ప్రత్యేక వర్తమానం అందించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కాళ్ల ఎస్సై ఎం.రాజ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

అయిభీమవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను అన్ని వర్గాల ప్రజలు, ప్రధానంగా యువకులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా చేసుకున్నారు. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలికారు. మహిళలు, యువతులు ఇళ్లముందు ప్రత్యేకంగా రంగులతో కూడిన ముగ్గులు వేశారు. నూతన సంవత్సరం తొలిరోజైన సోమవారం పలు దేవాలయాల్లోను, చర్చల్లోను ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. అన్ని వయస్సుల వారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందోత్సహాలతో పండ్లు, మిఠాయిలు పంచుకున్నారు. పెదకాపవరం, చినకాపవరం, గుమ్ములూరు, కోళ్లపర్రు, సిద్ధాపురం, అయిభీమవరం, చెరుకుమిల్లి తదితర గ్రామాల నుంచి డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు, మర్రివాడ వెంకట్రావు, కోపల్లి సాయిబాబా, భూపతిరాజు తిమ్మరాజు, కనుమూరి రామకృష్ణంరాజు తదితర తెదేపా నాయకుల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఎంపీ తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే వీవీ శివరామరాజు, డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరావు (రత్నం) తదితర ముఖ్యనాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాక్షలు తెలిపారు.



ఎంపీ గంగరాజుకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు

ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఉదయం రాజ్యసభ సభ్యురాలు, జిల్లా తెదేపా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఎంపీని కలిసి నూతన సంవత్సరంలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. నరసాపురం లోక్‌సభ సభ్యుడు గోకరాజు గంగరాజు, తితిదే పాలకవర్గ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజులకు కూడా ఎమ్మెల్యే శివరామరాజు శుభాకాంక్షలు తెలిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం కావడంతో మండలంలోని దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లలకోడేరు, గరగపర్రు, శృంగవృక్షం, మోగల్లు, విస్సాకోడేరు, పెన్నాడఅగ్రహారం తదితర గ్రామాల్లో భక్తులకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.

★ పాలకోడేరు మండలంలోని చర్చిలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. పాలకోడేరు గరవుప్రాంతంలోని లూథరన్ చర్చిలో సంఘస్థులు పార్థనలు చేసి అనంతరం ఘనంగా అన్నసమారాధనను నిర్వహించారు.

వృథా అయిన తొలిరోజు

చినకాపవరం, పెదకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం తొలిరోజైన సోమవారం మండలంలోని చినకాపవరం, పెదకాపవరం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా తగ్గింది. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల మధ్య సకాలంలో సరైన సమాచారం అందకపోవడమే. ప్రతి ఏడాది జనవరి 1వ తేదీన అధిక శాతం ప్రభుత్వ పాఠశాలలకు ఓహెచ్ (ఐచ్ఛిక సెలవు) ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది కూడా అలానే సెలవు ఇవ్వవచ్చు అని శనివారం సాయంత్రం సుమారు 3 గంటల సమయంలో ప్రధానోపాధ్యాయులకు చరవాణిల్లో సంక్షిప్త సమాచారం వచ్చింది. దీంతో ఉపాధ్యాయులు సోమవారం పాఠశాలలకు సెలవు అని విద్యార్థులకు తెలియజేశారు. అనంతర ఉపాధ్యాయులు ఇళ్లకు వెళ్లిన తర్వాత సాయింత్రం సుమారు 6 గంటల సమయంలో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించే గ్రామాల్లోని పాఠశాలలకు మాత్రం సెలవు ఇవ్వవద్దని మరో సమాచారం అందింది. మంగళవారం పెదకాపవరం, చినకాపవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సెలవును రద్దుచేశారు. ఈ సమాచారాన్ని ఉపాధ్యాయులకు మాత్రం చరవాణుల ద్వారా తెలియజేశారు కానీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో తెలియజేయలేక పోయారు. దీంతో చినకాపవరం ఉన్నత పాఠశాలలో 460 మంది విద్యార్థులకుగానూ సుమారు 28 మంది, అలాగే పెదకాపవరం ఉన్నత పాఠశాలలో 146 మందికి 18 మంది మాత్రమే హాజరైయ్యారు. దీంతో పాఠశాల తెరిచినా విద్యార్థులు లేక తరగతి గదులు వెలవెలబోయాయి. ముందస్తుగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్లే ఇలా ఒకరోజు ఉపాధ్యాయులకు పని దినం. . విద్యార్థులకు సెలవుగా మారి తిరిగిరాని ఏడాదిలో తొలిరోజు వృథా అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.



తరగతికి ఇద్దరు విద్యార్థులే హాజరైన దృశ్యం

సినిమా

ఆకివీడు	
విజయ	ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
విజయమినీ	హలో!
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	లండన్ బాబులు
భీమవరం	
విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఎ/సి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మాలయమినీ	హలో
కిషోర్	ఒక్క క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

ఉండి

అర్ధరాత్రి ఆకివీడులో వాహన తనిఖీ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి ఆకివీడులో వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ సీఐ నాగరాజు పర్యవేక్షణలో మండలంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా సిబ్బందితో గస్తీ నిర్వహించామని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల అధికశాతం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీనివల్ల బాధితుని కుటుంబాలు జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి వస్తుందన్న విషయాన్ని వాహనచోదకులు గమనించాలని ఎస్సై చెప్పారు.

‘జన్మభూమి-మా ఊరు’ ఏర్పాట్లు పూర్తి

పెదకాపవరం, చినకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలో ఐదోవిడత ‘జన్మభూమి-మా ఊరు’ కార్యక్రమాన్ని మంగళవారం పెదకాపవరం, చినకాపవరం పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను సోమవారం డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు, సీనియర్ తెదేపా నాయకుడు మద్రివాడ వెంకట్రావు తదితరులు పర్యవేక్షించారు. పెదకాపవరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యహ్నం 1 గంట వరకు, అలాగే చినకాపవరంలో మధ్యహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శివరామరాజు తదితర తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొవాలని ఏడుకొండలు, వెంకట్రావు కోరారు.

పెదఅమిరం, జక్కరం (కాళ్ల), న్యూస్‌టుడే: ‘జన్మభూమి-మా ఊరు’ కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. మంగళవారం



పెదకాపవరంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీసీ ఛైర్మన్ తదితరులు

ఉదయం 9 గంటలకు పెదఅమిరం, మధ్యాహ్నం 2 గంటలకు జక్కరం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో జన్మభూమి సదస్సులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, శాసనసభ్యుడు వేటుకూరి వెంకటశివరామరాజు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. వివిధ సంక్షేమ పథకాల్లోని అర్హులకు ప్రభుత్వం నుంచే అందే పథకాలను అందజేయడంతో పాటు అర్జీలు స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు.

పంచాయతీ కార్యాలయం ప్రారంభం

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పెదఅమిరం విచ్చేయుచున్న రాష్ట్రమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే శివరామరాజు చేతులమీదగా దాతలు, ప్రభుత్వం సంయుక్తంగా నిర్మించిన పెదఅమిరం పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని మంగళవారం ప్రారంభిస్తున్నట్లు సర్పంచి యిళ్ల సీతా మహాలక్ష్మి తెలిపారు.

నేడు కలిగొట్ల, ఆరేడుల్లో..

కలిగొట్ల, ఆరేడు (ఉండి), న్యూస్‌టుడే : జన్మభూమి మాఊరు అయిదో విడత కార్యక్రమం మంగళవారం ప్రారంభమవుతుందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో వీరమల్లు రెడ్డియ్య తెలిపారు. కలిగొట్లలో ఉదయం 9-1 గంటల మధ్య, ఆరేడులో మధ్యాహ్నం 2-5 గంటల మధ్య సభలు జరుగుతాయని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే ఈసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వరదరాజస్వామి ఆలయ ఛైర్మన్ సత్యనారాయణ రాజీనామా

దుంపగడప(ఆకివీడు), న్యూస్‌టుడే: గ్రామంలో ఉన్న వరదరాజస్వామి దేవస్థానం మండలి ఛైర్మన్‌గా తనకు కనీసం గౌరవంలేని కారణంగా పదవికి రాజీనామా చేస్తున్నానని ఛైర్మన్ కొట్టి సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. తనకు తెలియకుండా దేవస్థానం ఆస్తులకు సబంధించి కొందరు సొంత వ్యవహారం చేస్తున్నారని, ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నట్లు తెలిపారు. పైగా ఆలయానికి సంబంధించిన నిధులు, ఆస్తులు దుర్వినియోగమవుతున్నాయని దేవస్థానానికి సంబంధించిన దస్త్రాలు, ఆలయ వెండి సామాగ్రిని దేవాదాయశాఖకు తిరిగి అప్పగించేందుకు ఆ శాఖాధికారులకు సమాచారం ఇచ్చానని సత్యనారాయణ ప్రకటలో పేర్కొన్నారు.

ప్రతీ ఒక్కరూ మానవత్వాన్ని చూపండి

ఉండి, న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరూ ఉన్నంతలో ఎంతో కొంత దాతృత్వాన్ని చాటుకున్నప్పుడే జీవితంలో పది మందికి ఉపకారం చేయగలమనే అంశాన్ని గుర్తించాలని ఉండి ఏఎంసీ ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు అన్నారు. ఉండిలోని వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం సుమారు 150 వృద్ధులు, వితంతువులకు ఆయన దాతృత్వంతో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. నిరాదరణకు గురవుతున్న వృద్ధులు, వితంతువులు శీతాకాలంలో చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు దుప్పట్లు అందజేస్తున్నట్లు వివరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భూపతిరాజు హరనాధరాజు, కార్యదర్శి కాగిత మహంకాళిలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్మన్ సాంబశివరాజు చూపుతున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో పలు



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్

సేవా కార్యక్రమాలతో ముందుకెళుతున్నట్లు వివరించారు. ఉండి సర్పంచి ముదునూరి విజయ, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బుద్దరాజు సుబ్బరాజు, బొండాడ కేశవరావు, కన్నెగంటి రూత్‌కళ, కూనపరాజు రామ సూర్య నారాయణరాజు, ఉపాధ్యక్షుడు గాదిరాజు వెంకటేశ్వరరాజు, సభ్యులు కోరాడ వెంకట రామరావు, గాదిరాజు రంగరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు.

సైన్స్ ఫెయిర్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

మాదివాడ(ఆకివీడు), న్యూస్‌టుడే: గత నెల 30న పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో జరిగిన 45వ సైన్స్ ఫెయిర్‌లో విజ్ఞాన్ విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఈ సందర్భంగా సోమవారం ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామ వరప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. స్థిరమైన అభివృద్ధి- ఆవిష్కరణలు అనే అంశంలో విజ్ఞాన్ హైస్కూలుకు చెందిన ఎండీ అబూబాకర్ సిద్దిక్, కార్మూరి లక్ష్మీస్వరూప, పచ్చిగోళ్ల ఉదయ్ శ్రీసాయిమణికంఠ, వాకాడ సునీల్‌కుమార్‌లు జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్‌వైవీ సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు ఈ స్థాయికి వెళ్లడానికి సహకరించిన ఉపాధ్యాయులు ఎండీ సుభానీఖాన్, సిరిపరపు అప్పారావులనుకూడా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంఎన్ పాండు పాల్గొన్నారు.

సమాజసేవలో భాగస్వాములు కండి

చెరుకువాడ, ఉండి, యండగండి, ఎన్నార్పీఅగ్రహారం (ఉండి), న్యూస్‌టుడే: సమాజ సేవలో భాగస్వాములయ్యేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని మండల తహశీల్దార్ వై. దుర్గాకిశోర్ తెలిపారు. ఉండి కొండ్రోతుపేటలోని ఆదరణ అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఆయన వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్టు ఛైర్మన్ టి.బాబూరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న మండల తహశీల్దార్ దుర్గాకిశోర్

మాట్లాడుతూ ప్రేమ, దయ, జాలి గుణాలను కలిగి ఉన్నప్పుడే సమాజ సేవలో పాలుపంచుకోగలమని చెప్పారు. ఆదరణ అమ్మ చారిటబుల్ ట్రస్టు నిర్వహణ సేవా కార్యక్రమాలు బాగున్నాయని తెలిపారు. మాజీ సర్పంచి కొండ్రోతు వెంకట లక్ష్మి మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మేలు చేయాలని ఆకాంక్షించారు. ట్రస్టీలు అన్నమ్మ, మీనా తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

పెదపుల్లేరులో మూలగుండం రహదారి పనులు

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే : అక్కడ మరో దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించింది. పెదపుల్లేరులోని ప్రధాన గ్రామానికి చేర్చి ఉన్న మూలగుండం ప్రాంతంలోకి అడుగుపెట్టలేని పరిస్థితి కన్పించేది. మట్టి మార్గం కావడంతో వర్షం పడితే బురదతో కన్పించే ఆ మార్గానికి నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు ఇచ్చిన రూ. 5 లక్షల నిధులు వరమయ్యాయి. వీటికి ఉపాధి హామీ పథకంలో మరో రూ.5 లక్షల నిధులు జత పరిచి మూలగుండం ప్రాంతంలోని 210 మీటర్ల మార్గంలో కొత్తగా సిమెంట్ కాంక్రీట్ రహదారి నిర్మాణపు పనులు చేపట్టినట్లు సర్పంచి గేదెల హేమలత, పంచాయతీ కార్యదర్శి కిశోర్‌బాబులు తెలిపారు. ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మరికొన్ని మార్గాల్లో సిమెంట్ రహదారులు నిర్మించినట్లు సర్పంచి హేమలత, కార్యదర్శి కిశోర్‌బాబులు వివరించారు.

టౌన్ హాలు ద్వారా సేవా కార్యక్రమాలు

అజ్జమూరు(ఆకివీడు), న్యూస్‌టుడే: ఇకపై టౌన్ హాలు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని టౌన్ హాలు అధ్యక్షుడు పేర్ని సుబ్రమణ్యం అన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ప్రతీఒక్కరూ కొత్తఏడాది సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి బండారు అబ్బులు, కోశాధికారి ఎం బాలకృష్ణ, ఎండీ రజాక్, కే వెంకటేశ్వరరావు, కేఆర్‌కే మూర్తిరాజు, మోహన్, రామ్మూర్తి, సుబ్బారావు, వైద్యులు డాక్టర్ రాంబాబు, రంగారావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ విధులకు ఆటకం కలిగించిన వారిపై కేసు నమోదు

గొల్లలకోడేరు, (పాలకోడేరు), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ విధులకు ఆటకం కలిగించిన ఐదుగురు వ్యక్తులపై పాలకోడేరు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై వి. వెంకటేశ్వరరావు కథనం మేరకు పాలకోడేరు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సీహెచ్‌ఎస్‌కేఎస్ కుమార్ ఆదివారం అర్ధరాత్రి గొల్లలకోడేరులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో గొల్లలకోడేరు గ్రామానికి చెందిన నేతల పేతురు, పొట్టి దొరబాబు, మాగాపు రామన్న, పొట్టి నరేష్, దేవబరికిన రూబెన్‌లు అతనిపై దౌర్జన్యం చేసి బెదిరించారు. దీనిపై ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై దౌర్జన్యం చేసిన ఐదుగురు వ్యక్తులపై సోమవారం కేసు నమోదు చేశామని పాలకోడేరు ఎస్సై తెలిపారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు ‘ఈనాడు’ కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906



ఎం. కావ్య, ఆకివీడు



సోమాదుల దేవి, ఆకివీడు